

చెన్నపట్టణము ౧౯౨౭ సెప్టెంబరు

సంపుటము ౪ — ప్రభవ సంవత్సరము భాద్రపదమాసము — సంఖ్య ౧

చాటుపద్యములు

వడ్డాది సుబ్బారాయఁడు గారు

పడగయుఁ బానవట్టమును స్ఫాటికలింగము నివ్వి మూఁడునుం
గడుఁ గఠినంబు; లేగతిని గాఁగలవో సుకుమారమూర్తియా
మృదు నెఱిఁగింపఁ దగ్గవని, సృష్టియొనర్చెనొ తమ్మిచూలి, పు
ప్పొడిభసితంపుఁ గమ్మవలపుల్ గలయీపువు నాగలింగమున్.

ఉ. గుండెలపైని గొండ నిడుకొన్నటు లుండు విచారభారముం
బెండుగఁ జేయు దివ్యమగు భేషజమౌను భవత్పరిభ్రమం
బండజరాజవాహున కజాండఘటావన కార్యసిద్ధి, నీ
వండగ నుండకున్న నగునా? దురతిక్రమకాలచక్రమా!

చ. నిరతిశయద్రుతభ్రమణనేమి నలంగును బ్రాఁణులెన్నియో
యరముల నంటిపెట్టుకొని యగ్గతి నెన్నియొ క్రిందుమీఁదు నౌఁ

దిరిగెదువో సదృశ్యములు దృశ్యము లెన్నియొ తాఱుమాఱులా
సరుఁ డరుదుల్ భవద్గమమునం గనుసన్నియొ, కాలచక్రమా!

క. తృణమును మేరువు మేరువుఁ-దృణమును, గావించు లీల దేవుం; డేదే
క్షణమున నేమగునో నిరూ-పణమును జేయంగఁ గలరె ప్రజ్ఞావంతుల్?

ఉ. నీరముతోఁడి నెయ్యమున నీకు ఘటిల్లెడు చేటుఁ గానవో
కూరిమి పేరిమిన్ సయిఁచుకొందువొ, యైన నెఱుంగఁ జెప్పెదన్
నీరుచి తగ్గెఁ; బల్చనయి నిందను జెందితి; నివ్వఁ బెట్టుకోఁ
గోరిన నీదువిల్వ, నినుఁ గూడఁగ నీయకు నీరు క్షీరమా!.

ఆ. అఖిలపూర్ణహరితయాపరోరాశిలో-మొనయుబుద్బుదములొ యని తలంతుఁ
బ్రజలఁ బెనుపఁ జిన్ని ప్రాయంపులతకూన-యందుఁ దోఁచు పూపపిందియలను.

తే. ధవళరుచి దానిదంతకుంతముల మిగులఁ-బరిహాసించెడు తనయూఁచఁ బారలు గప్పి
కడుపులోఁ బెట్టుకొని దాఁచుఁ గదళి; యదియె-కరటి కరఁటికి వైరంపుఁ గారణంబు.

చ. మొగుళులచాల్ దిగంతములు మోసిననీలిగుడారమో యనం
గగనమునం బ్రదోషమునఁ గ్రమ్మి, జగమ్మును జీకుఁ జేయఁగా
బగబగమండు వేల్పగలువత్తుల నొక్కటఁ గాల్చినట్లు, విం
తగు నొక సాంధ్యరోచి, క్షణ మక్షులతోరణఁ గట్టె నింగికిన్.

తే. గూబ లదరవు, మిఱుమిట్లు గొనవు కన్ను-లాకు గదలదు, చోరను సుంతైన నందు
చూపునకు నీనిధారలు జోరుమనఁగఁ-గురిసెఁ గ్రొక్కారుకార్మొగుల్ కుంభవృష్టి.

క. తిత్తూఁదినట్లు లాఁగక-చెత్తలలోఁ జెమ్మపట్టఁ జేరి చెవులు ది
మ్మెత్తఁగ రేయిటఁ గూయును-గుత్తుక లగలంగఁ జిమట గుమ్మరపుర్వుల్.

క. కోకములను ఘూకములను-గాకోదరఫేరువృశ్చికములం దములం
జీకురువాలను రం డని-కూఁక లిడుం దాఁగి చిమట గుమ్మరపురువుల్.

క. కనులను దనుపుసువర్ణము-లను గవితాచిత్రకళ లలంకృత లైనన్
ఘనతాభాజన మాజం-టను, శ్రుతిరసనానురంజనము సుమి సమితిన్.

నేపాళ - చోలగళశబ్దములు

విజయవిలాసము

ఆంధ్రవిశారద - తాపీ ధర్మారావు గారు

హిమవత్పర్వత నికటంబప్రదేశంబుననుండి ప్రఖ్యాతి వహించిన దేశమునకు నేపాళమని పేరు కలదుగదా. ఈ వాడుకఁబట్టి యెట నేపాళశబ్దము గంటబడినను మనమీ దేశంబునే నిర్దేశించుచుండుట యచ్చెరువు [illegible] సమంజసంబును; కావున విజయవిలాస[illegible]ను నుత్తమప్రబంధమున షష్ఠ్యంతములలో,

క. సుస్థిరలక్ష్మీమహితమ
   ణిస్థగితగృహాంగణునకు, నేపాళనృపా
   ల స్థాపనచణునకు, సక
   లాస్థానప్రణుతవరగుణాభరణునకున్.

అనుపద్యమును జూచునపుడు కవియగు చేమకూర వేంకటరాజు కృతిపతియగు తంజావూరు రఘునాథనాయకుని స్తుతించుటయం దతిశయోక్తి కతిశయముఁ గల్పించుచున్నాఁడను నూహ పాఠకులకుఁ బొడమక మానదు. కాకున్న పదునేడవ శతాబ్దారంభమున (1615-1630) నున్న రఘునాథనాయకుం డెక్కడ వేయికోసులకన్న నెక్కుడు దూరంబుననున్న నేపాళదేశపురాజును సింహాసనమున సుస్థిరుఁడగు నట్లు నిల్పునవకాశంబుఁగల్గుట యెక్కడ! ఆకాలంబున నీ నేపాళ దేశంబున నట్టియాగడంబులం గానమి యటుండ, నడుమంగల దేశంబులన్నియు గోడ్డుపోయెనా? కాక, రఘునాథుఁడే యీహిందూ దేశంబునకంతకును సార్వభౌముఁడాయెనా యను సందేహము కలుగకమానదు. కాన, నియ్యది యొకతంపరి యతిశయోక్తి యనక తప్పదు. ఆవిజయవిలాసమునకువ్యాఖ్యానమును వ్రాసి యాంధ్రజనకృతజ్ఞతకుఁ బాత్రులయిన బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రి (ఇప్పుడు మహోపాధ్యాయులు) గారు నీ పద్యవ్యాఖ్యానమున "నేపాలరాజును నెలకొల్పుటయందు నేర్పరియు" ననియే వ్రాసియున్నారు. ఇంక సందేహమున కవకాశ ముండదు గదా!

కాని నేనిటీవల, నీ విజయవిలాసమును వ్యాఖ్యాతృదృష్టిని జూచునపుడు "ఈకవి చారిత్రకవిషయములను దెల్పుటయం దావంతయు నతిశయోక్తిగాని యసత్యంబుగాని వ్రాయనివాఁడు"గా నాకుఁ దోఁచెను. తంజావూరి నాయకులచరిత్రము నే మూలమున నేని యెఱింగినవారల కీ చేమకూరకవి వ్రాసిన ప్రతియక్షరమును యథార్థమని స్పష్టముకాక మానదు. అట్లు చారిత్రకసత్యమును బ్రతిపదము

నను బాటించు నీకవి "నేపాళనృపాలస్థాపణ చణునకు" అను నొక యత్యంతాతిశయోక్తికి పూనుకొనునా యను సందేహము కలిగెను. నెల్లూరులో నుపన్యసించుచు నీసందేహమునే మనవిచేసియుంటిని.

క. వాసించు గవిత సెప్పఁగ
 నీసరవా వొకట; భక్తివిశ్వాసంబుల్
 నీసొమ్ములు; సామాన్యుఁడ
 వే సూర్యవరప్రసాది విజ్జగమెఱుఁగన్.

అని మహాపండితుండును గవియునగు రఘునాథనాయకునిచే మెప్పువడసిన చేమకూరకవి విశ్వాసపాత్రుఁడు గాకుండునా యను నూహతో సత్యాన్వేషణమునకుఁ గడంగితిని. నా యదృష్టవశంబున నాకాలమునందలి కావ్యముల భాగములు గొన్ని లభించెను. అందుఁ బ్రధానములు.

1. రఘునాథనాయకుని "దళకర్తప్రధాని"యు మంత్రియు గురువును నగు గోవింద దీక్షితుల కుమారుఁడు యజ్ఞనారాయణ దీక్షితుఁడు వ్రాసిన "సాహిత్యరత్నాకరము."

2. రఘునాథనాయకుని కుమారుఁడును, నాతని యనంతరము సింహాసనము నధిష్ఠించినవాఁడు నగు విజయరాఘవనాయకుఁడు వ్రాసిన "రఘునాథాభ్యుదయము."

3. రఘునాథనాయకునికడ విద్య నేర్చికొని "సాహిత్యసామ్రాజ్యపదపీఠారూఢ" యగు రామభద్రాంబ వ్రాసిన సంస్కృత "రఘునాథాభ్యుదయము".

4. డాన్వెర్ వ్రాసిన "హిందూదేశమునందలి పోర్చుగీసులు".

అందు రఘునాథరాయ చారిత్రమును దెల్పు "సాహిత్యరత్నాకరంబు"నందు, రఘునాథనాయకుని విద్యాభ్యాసము ముగియఁగనే, తనతండ్రియగు నచ్యుతనాయకుఁడు తన విద్యాసారము నెఱుంగఁగోరి శ్రీకృష్ణునిఁ గూర్చి యొక్క కృతిని రచింపుమని రఘునాథుని నియమించెను. అంత నీరఘునాథుఁడు నిలిచియున్నపాటున నారంభించి రెండుజాముల కాలములో (6 గంటలు) "పారిజాతాపహరణము"ను నాలుగు సంస్కృతమున ననర్గళధారగా చెప్పెనఁట. పాఠము లేఖకోత్తముల కయ్యది [illegible] పరీక్షగఁ బరిణమించెను. అంత నచ్యుతనాయకుండు సంతసించి, కుమారునకు దేశజ్ఞానంబును నలవడఁ జేయవలయునని తన రాష్ట్రంబున సంచారంబు సేయ నాజ్ఞ నొసంగెను. ఆసంచారంబును ముగించి రఘునాథుండు రాజధానిని మగిడి చేరినంత, నంతిపురమునుండి యొక యార్తనాదము కోలాహలంబుగఁ దన వీనులంబడెను.

శ్లో. ......నృపతి శ్రవతోరతాసీత్
 కోలాహలం కమపిభూప కులాంగనానామ్.

శ్లో. భోరక్షరక్ష సహసా భువనైకవీర
 విద్రావితా న్నిజసదాద్వమతైస్త్వమస్మాన్
 నేపాళనేతు రవరోధ నితంబసత్యాః
 పత్యావయం పదమితా శ్శరణం తవేతి.

ఆ యాక్రందనమును విని యచ్యుతనాయకుండు కారణము నారసి

శ్లో. నేపాళ భూవిభు మసౌ నిజభర్మగేహ-
ద్వారిస్థితం ద్రుత ముపేత్య త మిత్యువాచ
ప్రాక్స్రుత శేషరుధిరా మృధి పారసీక-
ప్రాణాపహారేయు రఘునాథ త ఏవ బాణాః.

నేపాళరాజున కభయంబు నొసంగె.

ఇటుల పారసీకులచే బాధింపఁబడిన నేపాళరాజు అచ్యుతనాయకసహాయంబును గోరుట కలదు. ఆపారసీకులను దోలి నేపాళ రాజును సింహాసనంబున సుఖోపవిష్టునిగఁ జేయు భారము రఘునాథునిపైఁ బడెను.

తంజావూరు విజయరాఘవ నాయక విరచిత రఘునాథాభ్యుదయమున, రఘునాథుని నగరిలోని లక్ష్మీవిలాసమను "ఇందిరామందిరం గూడు, వర్ణించుచు నిట్లు వ్రాసెను.

ద్వి. మేలైనపటికంపు మెట్లకలుగల్గి
కదనంబులోఁ జోళగని గెల్చినట్టి
పోలికల్; నేపాళ భూపాలకునకు
దొరతనంబిచ్చిన దోర్విలాసములు;
దురిములో నలపాండ్యతుండీర పతుల
చేరిగెల్చినగెల్పు; సింహాసనమున
నారామదేవరాయల నిల్పుటయును;
మొదలైన విజయము ల్ముద్దులు గుల్కఁ
బదరకవ్రాసిన భావముల్ మెఱయ
యుందింటరాలక యుందిరా రమణి
కందళించిన వేడుకలఁ గటారింప
రమణీయమగు నిందిరా మందిరంబు.

ఇందుఁగూడ నేపాళభూపాలునకు దొరతనంబిచ్చుట సూచింపఁబడినయది.

ఇంతియకాక రామభద్రాంబ తనసంస్కృత రఘునాథాభ్యుదయంబున

శ్లో. అథవేత్రజనోఽవదన్మహీశం
నృపనేపాల నృపోతి తూర్ణం
భవనాం గణమేత్యబంధు వర్గైః
సమయంనం ప్రతిపీక్ష తేత్వదీయం.

అని, సమయము నిరీక్షించి సహాయము కోరిన నేపాళరాజున కభయమిచ్చి రఘునాథనాయకుఁడు కతిపయదినంబుల దిగ్విజయ యాత్రకు బయలువెడలి, కొందఱ విమతులనోర్చి

శ్లో. అథాఖిలాశావిజయోత్సుకాయ
మహీభుజే చోళగమాన హంత్రే
నేపాళభూపా నిజకార్యభాగం
వ్యాజిజ్ఞపన్మంత్రియతో విసీత్యా.
*　　*　　*　　*
వినాప్రగల్భం విమతాంజిగీషుః
మహీపతిస్తత్ర మహాంబురాశౌ
తరిభిరేత త్తరణాయతూర్ణం
అకల్పయత్సేతు మనన్యసాధ్యం.

శ్లో. ఉదస్తనానాయుధముత్పతాక
మభిద్రవంతీ మవనీశసేనాం
ఆలోకితుమ్స్థాతు మశక్నువంతో
భయాత్పలాయంత పరంగివంశ్యాః.

అని లవణాంబురాశిని దాఁటుచు శత్రువులతుపాకిగుండ్లకు జలింపక పరంగులనువారిని జయించి నేపాళరాజును దనసింహాసనంబున భద్రపఱచెనని పైశ్లోకముల విదితమగుచున్నయది. కావున చేమకూర వేంకటరాజు వ్రాసినయది మిన్నుమన్ను నెఱుంగని యతిశయోక్తి కాదు. సూన్ృతేతరం బంతకన్నను గాదు.

అటులయినచో నీ నేపాళ మెక్కడిది? సాహిత్యరత్నాకరంబునందలి

శ్లో. ప్రాణస్యమేహృదిగతంతిక నేన బద్ధం
విజ్ఞాపనోక్తిరచ నేన వినాలదద్య
ద్వీపంహ్యాతంజితమపి ద్విపతామనీకం
నేపాళభూమి పరిణీరితి నిశ్చికాయ

వలనను, రఘునాథాభ్యుదయమునందలి "లవ ణాంబురాశి" తరణమువలనను నీనేపాళము ద్వీపముగ నెన్నఁదగియున్నది గదా. ఇంక నీ నేపాళసంగరంబున రఘునాథుని శత్రువులు సాహిత్యరత్నాకరంబున "పారసీకులు" గను రామభద్రాంబచే "పరంగీలు"గను జెప్పఁబడిరి. ఈపారసీకులు తుపాకులతో రఘునాథనా యకు నెదిరించిరి.

ఇది యిట్టులుండ, బుడుతకీచులని మన మిప్పుడు పేర్కొనుచున్న పోర్చుగీసు లాదిన ములలో దక్షిణహిందూస్థానంబున తమయాగ డంబులు చూపుచుండిరనియు, నందునను నేడు జాఫ్నాయని తెలియుచున్న ద్వీపమునందు పోర్చుగీసునాయకులు రాజ్యాభిలాషతో మె లంగుచుండిరనియు, నట్టిసమయంబుల రాజ్య చ్యుతులగు జాఫ్నారాజులు తంజాపూరినాయ కుల సాహాయ్యసంపత్తి నాశత్రువులం బారఁ దోలి మరలఁ దమరాజ్యంబుల నందుచుండి రనియు పోర్చుగీసుల యధికారు లా దినములలో వ్రాసినవ్రాతలఁబట్టి డావ్వర్ అను నాతఁడు వ్రాసిన "హిందూదేశమునందు పోర్చు గీసు"లను పుస్తకమునఁ గలదు. కావున నీ తంజాపూరు నాయకులకు శత్రువులుగ నుండిన వారు పోర్చుగీసులు. వీరినే యజ్ఞనారాయణ దీక్షితులు పారసీకులనియు, రామభద్రాంబ పరంగివారలనియు నుగ్గడించిరి. అంతియ కాని, వారు పరిపిరయాదేశజులుకాని ప్రాన్సు దేశీ యులుగాని కారు. ఆనేపాళద్వీపము జాఫ్నా యేగాని వేఱుగాదు. ఇది సింహాళము చేరువ నున్నది.

నూతనులగు విమతుల నెట్టులు పిల్చినను చేరువనుండిన జాఫ్నాను నేపాళమనుట యసం భవముగఁ గానరాకమానదు. కాని యొక్కటి కలదు. జాఫ్నా నేటి నామధేయము దేశాం తరులును ఖండాంతరులునగు వారల జిహ్వాలం బడి రూపాంతరమునందిన పేరుగాని స్వదేశీ యులు వాడుకొనుచుండిన పేరుగాదు. జాఫ్నా కు తొలుతటి నామము "యాళ్ పాణ". ఈపద మున నించుక ధ్వని వ్యత్యాసమున నేపాళ రూపము సిద్ధింపఁగలదు. నేటికిని దక్షిణమధు రనుగూర్చి చెప్పునప్పుడు పాండ్య దేశజులు "మరద" యని వ్యవహరించుట గాంచిన నిందే మియు వింత గలుగదు. నారికేళమునకు నాళి కేరముచేసిన మనకిది యచ్చెరువు నొసంగఁ గూడదుగదా.

కావున నేపాళమనునది యాళ్పాణయను జాఫ్నా; రఘునాథనాయకుఁడు నిశ్చయముగ "నేపాళనృపాలస్థాపనచణుఁడే".

పద్యాంతమునందలి
"సుస్థిరలక్ష్మీమహితమ
ణిస్థగితగృహాంగణునకు..."

అనుటయందు కవియూహించిన మందిరము "లక్ష్మీవిలాసమ"ను పేరఁబరగు ఇందిరామంది రము. దీనివర్ణనమే పైనుదాహరించిన ద్విపద యందున నున్నది. ఈరఘునాథుని కొల్వు

కూటము "రామసౌధము". దీనియందు రాముని పటము మిగుల గొప్పదిగ చిత్రింపఁబడియుండును. ఈతని మందిరములలో "విజయవిలాసము" అను పేర నొక్క భవనరాజము గూడఁ గలదని తెలిసిన విజయవిలాసపాఠకుల కెంత యుత్సాహము గలుగును!

కావున వ్యాఖ్యాత చారిత్రకవిషయముల నారయవలయుననుట ధ్రువము. అట్లు గానిచో కవీశ్వరుని ననత్యవచస్కుఁ డనుటయే కాక, కవిత్వమునందలి పద్యములనుగూడ చక్కఁగఁ దెలిసికొనక వ్యాఖ్యాత కుండు కర్తవ్యమును నిర్వహింపఁజాలక యుండును. విజయవిలాసంబున తృతీయాశ్వాసాంతపద్యములలోని

ఉ. శ్రీవిళగద్వైకలాంఛన వి
జిత్వర శుభ్రయశోవిశాల ధా
రాళగళన్మద ద్విరద
రాజివిరాజిసభాంగణా ఘనా
వేళగరిష్ఠదానపదవీ
పరితోషితకాళగాతమీ
చోళకవి ద్విజస్తుత వ
చోలగ చోలగమానభంజనా.

అను పద్యమునఁ గడపటి సంబోధనమగు "చోలగమానభంజనా" యనుటకు బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారు "చోళదేశము నుపొందిన రాజుయొక్క అభిమానమును పోఁగొట్టినవాఁడా" యని వ్యాఖ్యానమును వ్రాసిరి. చరిత్ర నెఱింగిన వారి కీయర్థము హాస్యాస్పదముగఁ గానవచ్చును. ఏలయనిన, నాయకులే చోళదేశమును పొందిన రాజులయి మూఁడు తరములనుండియు పాలనము చేయుచుండిన వారుగా నుండ, నింక నీ మానభంగమునందిన చోలగుఁ డెవ్వఁడగును?

ఈ చోలగుని గూర్చియు సాహిత్యరత్నాకరంబునను రఘునాథాభ్యుదయములు రెంటియందును నెంతయో చరిత్ర కలదు. ఈ చోలగుఁడు కొల్లెడ (కొలరూన్) సంగమస్థానంబున నున్న యొక చిన్నద్వీపమునకుఁ రాజుగనుండి (ఇప్పటి దేవకోటకడ) ప్రజలకెంతయు వంత గూర్చుచుండెడి జనకంటకుఁడు. పరమదుర్మార్గుఁడు, గర్వి. రఘునాథనాయకుఁడు ముట్టడింపఁ బోయినను ఈతఁ డెదురరాక రఘునాథున కాయాసముఁ గల్గించెనఁట. అపుడు

సీ. పోరాడగారాని వైరులకోటలు
సంపులచే లగ్గపట్టి తివిచె
—విజయవిలాసము.

అనునట్లు పడవలతో వంతెనకట్టి వానిని బయటి కీడ్చి మానభంగ మొనర్చి జనులకు హాయి నొడఁగూర్చెను. ఆహా! ఇంక చోలగ కాలకూటబాధలు లేవు. నిరపరాధులింకఁ బెంపుడు మొసళుల కరాళవక్త్రంబులఁబడి యుసురు మనుచు నుసురులఁ గోలుపోవుట—గలుగదు. అకారణంబుగ నింక జనులకు

"అధిరోపయతేఽధి రోమకూపం
శితసూచీ రిహపాయయత్ర జస్రం"
—సాహిత్యరత్నాకరం.

రోమకూపంబుల సూదులగ్రుచ్చుట లేదు. ఎంత యుత్తమకార్యంబు! ఆ సంబోధనంబున నెంత సుఖదాయకంబగు నర్థ మిమిడియున్నది!

అభిరుదున నట్టిగౌరవ మొప్పారును! కావున నే లక్ష్మీవిలాసమందిరంబునఁ జిత్రింపఁబడినవిజయ చిత్రంబులలో

ద్వి. "కదనంబులో చోలగని గెల్చినట్టి
పోలికల్..............."

—తెలుఁగు రఘునాథాభ్యుదయము.

గూడ జీవకళలతో "బదరక" వ్రాసియున్నవి. ఇట్లు నేపాళ, చోళగ (దేవకోట) ద్వీపంబుల జయించుట తెలియకుండినయెడల వ్యాఖ్యాత గాని పాఠకుఁడు గాని

క. "కలహారంభణ కౌతూ
హలపులకితభుజపరాక్రమార్జిత నానా
జలదుర్గ వనీదుర్గ
స్థలదుర్గాహార్య దుర్గసామ్రాజ్యనిధీ."

—విజయవిలాసము.

అనుపద్యమునందలి యర్థము నెఱుంగఁగలఁడా? ఇద్దియు నేదియో యతిశయోక్తియని భావింప కుండునా?

పై నుదాహరించిన గ్రంథముల నుండి రఘునాథ నాయకుని విద్యాధిక్యమును, నాతని యాస్థానశోభయు నెంతయో కలదని స్పష్టము కాకమానదు. దాని నెఱింగినఁ గదా!

గీ. రసికమాత్రుండె యంతఃపుర ప్రవీణ
సారసారస్వతాధార శారికాసు
కవన కృతముఖశుకకలాకలన హృష్ట
బుధజనాస్థాని రఘునాథ భూమిజాని.

—విజయవిలాసము

అనుపద్యమునందలి సత్యము తేటపడఁ గలదు. ఈయంధ్రాభినవభోజరాజచరిత్రమునోకించుక శ్రమవహించి యెవ్వరేని కూర్చి వ్రాసినచో నవ్వార లాంధ్రజనుల కెంతయు మేలుచేసిన వారగుదురు. గాన సారస్వతసేవకు లద్దానికిఁ బూనుదురుగాత మని ప్రార్థించువాఁడ.

హృదయ పటము

గాడేపల్లి అనంతముగారు

కాంత! నీకయి దుఃఖోదకములలోన
తడిపియుంచితిహృదయవస్త్రమ్ము,రమ్ము!
నీట హృదయమ్ము బరువెక్కె, నీదు మృదుక
రమ్ముల హృదయమ్ము పిడిచికొమ్ము, చివికి
చినిగిపోవకమున్నె, అశేషసౌఖ్య
వీచికల నారగట్టు మో ప్రియసఖుండ!

నన్నయ యతులలోని యసందర్భములు

విద్వాన్ సూరిగుచ్చి కృష్ణమూర్తి గారు

ప్రభవసంవత్సర జ్యేష్ఠమాస సంచికలో శ్రీ చిలుకూరి నారాయణరావు, యం. ఏ. యల్. టి, గారు నన్నయ యతులను శీర్షికతో నొకవ్యాసము వ్రాసియున్నారు. అందుఁ గొన్ని యసందర్భము లుండుటచే నీవ్యాసమును వ్రాయఁ బ్రారంభించినాను.

శ్రీ నారాయణ రావుగారు ప్రాచీనలక్షణగ్రంథమైన భీమన ఛందమునఁ జెప్పఁబడిన ౧౦ యతుల స్వరూపమును దొలుతఁ జెప్ప మొదలిడినారు. ఆసందర్భమున బిందు యతి స్వరూపమును వీరిట్లు చెప్పినారు.

"బిందుయతులు—

ఙ, క, ఖ, గ, ఘ, ఞ, చ, ఛ, జ, ఝ, ణ, ట, ఠ, డ, ఢ, న, త, థ, ద, ధ, మ, ప, ఫ, బ, భ," అని యీవిధముగ వ్రాసినారు. కాని యిట వీరియభిప్రాయమేమో సరిగాస్ఫురించుటలేదు. ఈనాల్గువర్గలు పరస్పరము మైత్రిగానున్న బిందుయతులని యర్థమా?—లేక తొలియక్షరములకు నాల్గింటికి దాపలను బూర్ణబిందువులిడినఁ దమతమ పంచమాక్షరములతోఁ జెల్లుననియా?—మున్ముందు వీరీయతులకన్నిటికి నుదాహరణములను భారతములోనివి యిచ్చినారు. ఆసందర్భమును బరికింతము—

"బిందుయతులు—

శా, రగ్జవినిర్ముక్తనిశాత సాయక
శతాగ్రచ్ఛిన్నమై... అర-౧-౧౮౫

వాం, ఛితమొయ్యదిదానిఁ జెపుమ
చ్ఛేయుదు ననినన్... ఆది-౧-౧౦౯

పీఠిం, బఱచెవియుచ్చరవిమాన
పంక్తులు దూలన్ ఆది-౨-౬౭"

అని యీమూటిని పైని తాము చెప్పిన బిందుయతుల కుదాహరణములుగ నిచ్చినారు. బిందుయతుల లక్షణము సరిగా గ్రహింపమి శ్రీ నారాయణరావుగారొసంగిన యీ యుదాహరణములు సరిగావని నా యభిప్రాయము.

ఆయావర్గలలోని ప్రథమాక్షర చతుష్టయమునకుఁ బూర్వమునఁ బూర్ణానుస్వారమున్నచో నాయాయక్షరము లాయావర్గపంచమాక్షరములతో మైత్రిఁ బొందును.

ఇది బిందుయతిస్వరూపము-ఇట్లే లాక్షణికులును

"పనిఁబూని నిలుచుఁ దమతమ, యనునాసి
కములకు బిందుయతులను వెనుకకా, గను

పట్టు నాల్గులిపులును, బెనుసున్నలుడాసి
తనరుఁ బిఱుఁదఁ గదియుచోన్."

(అప్పకవీయము-3 ఆ-౫౨ ప.)

వరుస టతపవర్గవర్ణచతుష్కముల్
పిదప సున్నలూని నెరియు నంత్య
వర్ణములకుఁ గ్రతులవళులగు నవి బిందు
యతులటం౦డ్రు సుకవు లభ్రకేశ-

(సర్వలక్షణసారసంగ్రహము-౨ ఆ. 33.)

కచట తపలనఁగఁ బరగిన
ప్రచురంబగు నేనువర్గ పంక్తుల పిఱుఁదన్
రుచిరముగ బిందుపూదిన
నచలంబై వళ్లు చెల్లు నంత్యాక్షరముల్.

—కవిజనాశ్రయము, సంజ్ఞా, ౬౮."

అని యీవిధముగా బిందుయతిస్వరూపమును జెప్పియుండ దీనికి విపరీతముగ నారాయణరావుగా రీయతిస్వరూపముఁ జెప్పుటకు హేతువు గానరాదు. పంచమాక్షరములతో మైత్రియున్నను లేకున్నను బిందుమాత్ర మున్నచో బిందుయతి యగునని వీరి యభిప్రాయము. ఈలక్షణ మెచటను లేదు. కావున నారాయణరావుగారొసంగిన యీబిందు యతుల లక్ష్యములు వారు తలంచినట్లు బిందు యతులు కావు—

"ఎక్కటివడి

మ, ర, య, ల, వ, (పాఠాం. మ, ర, వ, న, ల) వీటిలో వీటికే యతి" అని నారాయణ రావుగా రేకతర యతిస్వరూపముఁ జెప్పిరి. వీరు భీమనఛందము ముద్రితప్రతులలో నెట్లున్నదో దానినే యచట నెత్తి వ్రాసిరి గాని యందున్న ముద్రణాప్రమాదముగాని యుక్తియుక్తమునుగాని గ్రహించినట్లు తోఁచదు—ముద్రిత కవిజనాశ్రయప్రతులలో—

....

మ, ర, య, ల, వ, ములను నేన
క్షరములు తమతమకె వళ్లుకమలాధీశా—

అని యున్నది. నారాయణరావుగారు చూపిన పాఠాంతరమును శ్రీజయంతి రామయ్యపంతులవారును బాఠాంతరముగఁ గవిజనాశ్రయమునందే చూపించి యున్నారు. కాని యీ రెండుపాఠములును సరిగావని నా యభిప్రాయము. భీమన సరసవడిక్రింద—

"అ, య, హ, లు......
నయసంయుత న ణ ట లేచనా......"

అని అకార యకార, హాకారములు పరస్పరము మైత్రిఁబొందునని తత్సరూపముననే చెప్పియున్నాఁడు. మఱియు న, ణ, లకుఁ బరస్పరము మైత్రి కలదనియుఁ జెప్పినాఁడు. తమకు సజాతీయాక్షరములు లేనివిగదా యెక్కటివడులనఁగా; అట్టితఱి యితర సాజాత్యాక్షరములు గల యీయకారనకారము లెట్లెక్కటి వడుల క్రిందికివచ్చును? కావున యకారపాఠము గాని నకారపాఠముగాని సరిగాదు. ఇచట పాఠము

"మ, ర, ఱ, ల, వ, ములను" అని యుండిన బాగుండుననియు నట్లే యుండవలయుననియు నాయభిప్రాయము.

తరువాత భీమన చెప్పినది పది యతులను నిరూపించి యీ పదియతులను దక్కిన యార్వాచీన లాక్షణికులు పెంచుచు వచ్చి

నారనియు, నప్పకవిమాత్రము వానికి గుడిక ట్టినాడనియు నారాయణరావుగారు వ్రాసిరి. తిర...నఱకుఁ బెరిఁగినయీయతులను ౨౧ వ...ఁబెంచి ప్రాచీన లాక్షణికు లేరును జెప్పనట్టియు, విశేషించి ప్రాచీనపుంగవివర్యుల ప్రయోగములు మృగ్యములుగనున్న విశేష వళులను గొన్నింటి నప్పకవి యుక్తియుక్తము లుగ నుండుటచే జేర్చినాఁడు. అట్టియీ యప్పకవి యతులకు గుడికట్టినాడనుటకు వీలు లేదు.

ఇఁక నప్పకవిచెప్పిన యీ ౨౧ యతు లలోఁ గొన్నియతు లితరయతుల క్రిందికివ చ్చునని కొన్నిచూపించియున్నారు. అవిగాక ...ని జాలవఱకు కితరయతుల క్రిందికే వ చ్చును. అప్రస్తుతమగుట వివరణ మనావశ్య కము.

వర్గయతులును బిందుయతుల క్రిందికే వచ్చునని నారాయణరావుగారి యాశయము. కానియిదియు యుక్తముగ లేదు.

"తమతమయందు నాసిక వ
ర్ణములు విడిచి వెనుకలివులు నాల్గును తమలో
తమకు నడ్డలేక నిలిచిన
సమరాహితదమన వర్గయతు లనఁబడుఁగున్.

అని యప్పకవీయమునకు వర్గయతిలక్షణము. బిందుయతిలక్షణము వెనుక వివరింపఁబడినది. అప్పకవిగాకతదితర లాక్షణికాభిప్రాయములును నీ యతుల కిట్లే యున్నవి: అనఁగా వర్గప్రథ మాక్షరములకు ముందు బిందువులుండి పంచమ ములతో మైత్రిగలిగిన బిందుయతులు నాఁబ డఁగును.అట్లు బిందువులతో నవసరములేకయే పంచమాక్షరములనువదలి యాయాయక్షర ములు పరస్పరము మైత్రిచెందిన వర్గయతు లనఁబడును. ఇట్టివిభేదముగల యీ రెంటిను నొకే యతివర్గము క్రింది కెట్లు వచ్చును?

"ప్రత్యేకయతులు, భిన్నయతులు అని అప్పకవి చెప్పినవి యతిభేదము లనుటకు వీలు లే"దని నారాయణరావుగారు వ్రాసినయం శముయుక్తముగనే యున్నదిగాని దీని కొకటి రెండుయుక్తులు చెప్పిన నెంతయు రుచిరముగ నుండెడిది.

ఇఁక వీరు పైనఁ జూపించిన యతులకుఁ దాము విశేషించి పరిశోధనఁగావించి కని పెట్టిన పద్యముల నుదాహరణములుగఁ జూపిం చియున్నారు. అందు ముఁవిభక్తి,ముకారయతు ల కుదాహరణములు చూపించినారు.

ముఁవిభక్తియతులు—

...వంశం, బునను భరద్వాజకలశ
*మ్మునఁ బుట్టెకరా,సన విద్యాచార్యుఁడు...
—ఆది. 3-22.

ముకారయతులు—

...భువనంబులయందు సర్వ
*మ్ములు ద్రిమ్మరుట...
—ఆది. ౨-౧౧౪

ఎట్టి విశిష్టకులంబునఁ
బుట్టిన సదసద్వివేక*మ్ములు గలిగిన..."

అని యీయతుల కుదాహరణములు చూపి యున్నారు. కాని యీలక్ష్యములు పైన వా రనుకొనిన ముఁవిభక్తి ముకారయతులకు రెం డిటికిఁ జెల్లవనియు వీరు ముఁవిభక్తి, ముకార

యతులస్వరూపమును గమనింపలేదనియు నా మనవి-ప్రథమమున నీయతిద్వయముయొక్క స్వరూపముచెప్పుట యవసరము. మఱియు దానిని నారాయణరావుగారును జూపలేదు గాన లక్షణముల నిట వ్రాయుదును.

ము విభక్తియతులు

"పున్నపుంసక తత్సమంబుల కడపలఁ,
దత్సమాంధ్ర దేశ్యశబ్దముల తుదలఁ,
గదిసిన ముకారశృంగముల్ కావ్యములను
బాఁగుమువిభక్తి యతులనఁ బ ఫ బ భులకు.
—ఆప్పకవీయము, 3, ౭౯.

ఉదాహరణము—

ఎట్టి విశిష్టకులంబున
బుట్టినసదసద్వివేక*ములు గల్గిన...
—అప్ప. 3, ౭౧.

ముకారయతులు

హెచ్చరికను బ ఫ బ భులకు
నచ్చుపు మాకొమ్ములే మహాకవులాదిన్
మెచ్చులుగ నిలిపి రచ్చట [లన్.
నచ్చటను ముకారయతు లటంచునుగృతు
—3. ౭౨.

ఉదాహరణము—

...స్ఫురదురువీతిహోత్రునిస*ముజ్జ్వలమేరు...
—3. ౭౪.

అని యీ ప్రకారముగా నప్పకవీయమున నీ యతిద్వయమునకును లక్ష్యలక్షణములు చెప్పఁ బడినవి.

పువర్ణమునకుఁ బున్నపుంసకతత్సమ శబ్దములకు "అమహాన్నపుంసకంబుల కదంతంబులకు మువర్ణకం బగు" నను బాలవ్యాకరణ సూత్రముచొప్పున వచ్చు ప్రత్యయమైన ము వర్ణముతో మైత్రి చెందిన నది ము విభక్తి యతి యనఁబడును.

ఇట్లు విభక్తి ముకారముగాక పదాదిని గాని పదమధ్యమునఁగాని యెచ్చట నున్నను ముకారముతోఁ బువర్ణమునకు యతి చెందిన నది ముకారయతియని చెప్పఁబడును. మొదటి దానికిఁ "బుట్టిన యనుపదమునందున్న "పు" వర్ణమునకును "వివేకము"లో నున్న ప్రత్యయ మువర్ణమునకును యతిచెల్లినదిగాన నదిము విభక్తియతి; రెండవదానిలో "స్ఫురదురువీతిహో త్రుని సముజ్జ్వల" యనునప్పుడు పదమధ్య... నున్న "ము"కారముతో యతిచెల్లినదిగ... కారయతియైనది-ఇట్టి యీలక్షణమును ... రాయణరావుగారు గ్రహించనట్లు తోఁచెడిని. వారిచ్చిన మువిభక్తి ముకారయతి లక్ష్యములు రెండును గేవల మువిభక్తిక్రిందికెవచ్చునుగాని ముకారయతి క్రిందికి రావు. వారిచ్చిన ముకారయతిక్రిందిలక్ష్యము భారతములోనిది యప్పకవిమువిభక్తికె లక్ష్యముగ నిచ్చినాఁడు.

ఇంకొకవిషయమును మనవిచేసి నావ్యాసమును ముగింతును. సంయుక్తయతిని నిరూపించుచు సంయుక్తాక్షరములలో దేనికైనను యతి నిలుపవచ్చునని నారాయణరావుగారు చెప్పిరి. కాని యందొకవిశేషముమాత్రము కలదు. ఒకేపాదమున రెండుమూఁడు విరతు లున్నపుడు సంయుక్తవర్ణములో దేనికి మొదట యతివేయఁబడినదో దానినే సర్వత్ర నిలుపవల యునుగాని దేనికైనను వేయనగునని యొకచో

నొకటియు నేతొకచో నేతొకటియు నిలుప రాదు.

మ, వ, లకు యతి చెల్లునా? యని యొక భారతపద్యముఁ జూపిరిగాని యది నేటికిని సంస్కర్తల బాఱినుండి రక్షింపబడినచో విశేషమే. కష్టపడి భారతముఁ బరిశీలించి యతులను జూపించిన భాషాపరిశోధకులు శ్రీ చిలుకూరి నారాయణరావుగా రెంతయు వంద్యులు.

కర్మ

కె. అన్నమరాజశర్మగారు

జలధితరంగమాలికలచాడ్పున మద్హృదయాలవాలమం
దలఘుతరాశయంబు లనయంబును నూతన గంధపూరముం
జిలుక, మనోజ్ఞమౌ ప్రకృతి చెంగట ప్రేమ తపస్విపోలె సం
జలి ఘటియించి నిల్చి, సరసత్వమునన్ శుభగీతిఁ బాడెదన్.

చ. సరసరసాలసాలముల చైత్రకుమారునిఁ గూర్చి పంచమ
స్వరమున గండుకోయిల రసప్రసరంబుగఁ బాడుగీతి నా
తరుణమనంబు నిండఁ బ్రమదంబున నాత్మవిలేఖినిన్ మనో
హరత లిఖించికొందు గహనాంతరవీథుల నేకతంబునన్.

చ. పుటపుటపారిజాతసుమముల్ పతితంబయి భూసమాధి, నం
కటపడుచుండఁ బ్రత్యుషము కన్నుల బాష్పకణాళి రాల్చుచున్
జటుల మనోవ్యథాభరిత సాగరమందు మునింగి తేలునా
పటుతర శోకఘట్టనలు ప్రాప్తములంచుఁ దలంతు నెమ్మదిన్.

చ. నిలువక రేబవళ్లు రమణీయకలాస్ఫుటగాన మాధురిం
జిలికెడు నిర్ఝరంబు విరచించెడు కమ్మని నర్మగీతికల్
పొలుపుగ నన్ను దీసికొనిపోవును తెక్కలఁ దాల్చినట్లు, ని
ష్కలుషపుఁ బ్రేమసీమకు ప్రశాంతిని సర్వము విస్మరింపఁగన్.

గీ. శర్వరీకాంత నీలవస్త్రంబుఁ దాల్చి-తారకాపుష్పమాలలఁ దనరువేళ
తరణి నెడఁబాసి వగఁగూరు తమ్మికొమ్మ-నాయెద శిలీముఖంబుల నాటుచుండు.

గీ. సాలెగూళ్ళల ముత్యాలసరము లట్ల-మరులు గొలిపెడి నవకపు మంచుబొట్లు
పిల్లతెమ్మెర తాఁకున డుల్లిపడఁగ-నార్తికాదంబినులు మది నాక్రమించు.

ప్రసన్న యాదవ విమర్శనము

నిడమర్తి సత్యనారాయణమూర్తి గారు (సారస్వతసమాజము)

బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనృసింహము పంతులుగా రాంధ్రలోకమునకు చిరపరిచయులు. సారస్వత ప్రపంచమున వారు త్రొక్కిచూడని త్రోవలు లేవు. నవలలు, నాటకములు, వ్యాసములు, ప్రహసనములు, కథలు, వినోదములు, కేతకములు మొదలగువాని నెన్నింటినో వ్రాసిరి అన్నింటిని సమర్థతతో నిర్వహించిరి. నాటకములలో నెల్ల 'చతురచంద్రహాసము' వారి యభిమాననాటక మని సంభాషణావశమున దెలిసికొంటిని. ఆశాప్రేరితుడగు మనుష్యు డెట్లు సన్మార్గమునకు దూరుడై దురంతములను జేయునో అందు బాగుగ వివరింపబడినది. పంతులుగారి స్వకల్పిత నాటకములలో నిది కడపటిది. మంచి పనివాడితనముగలది. కనుక వారి కభిమానపాత్ర మైనది. కాని పండితుల నాకర్షించిన నాటకము 'ప్రసన్న యాదవము.'

ఇది 1906-వ సంవత్సరమున రచింపబడి మనోరమా పత్రికలో ప్రకటింపబడినది. పంతులుగారి జీవితములో నాసమయము మిక్కిలి ఫలవంతమును ప్రశాంతము నై గోచరించును. వారు అక్షరాస్యులలో గణ్యతగాంచిరి. మంచి రాబడి గలిగియుండిరి. సమగ్రవికాసము లను కవితా శక్తుల నందియుండిరి. ఆకారణమున రచింపబడిన నాటకము ప్రథమగణ్యత నొందుటలో నాశ్చర్యము లేదు. ఈ నాటకమునుజూచి ప్రఖ్యాతవిద్వత్కవివర్యులను కీ. శే. నగు ఆకుండి వ్యాసమూర్తిశాస్త్రిగారు మెచ్చుకొని 'సంస్కృతంలో నాటకాలన్నీ తెలుగులో వ్రాయవలసినవే నండి. తెలుగులోంచి మాత్రం దీనినొక్కదానినే సంస్కృతంలోకి వ్రాయవలసి వుంటుంది. చాలా బాగుందండి' అనినారట. విమర్శకదృష్టితో నీనాటకమును జదివిన వారి కీవాక్కులందలి సత్యము గోచరింపకమానదు.

మూలము

ఈ నాటకముయొక్క యితివృత్తమునకు మూలగ్రంథములు రెండున్నవి. మొదటిది భాగవతము. దీనిని రచయిత ఒకటిరెండు చోటులందుకంటె నెక్కువగ ననుకరింప లేదు. రెండవది నాచనసోముని యుత్తరహరివంశము. దీనిని చాలవర కనుసరించిరి. ఈయనుకరణము ముఖ్యముగా రెండవయంకమున గోచరించును. ఆకథపట్టు సోముని చేతిలో మెరుపువలె మెరసిపోయినది.

సోముని గ్రంథమున నరకుడు నూర్వశియు చేసిన సంభాషణాక్రమమును జదువరులు గ్రహించుట యుక్తము. నరకుని పిలుపునిర్బంధమున వచ్చినయూర్వశి కొలువుసొచ్చి యొక కంబముగదిసి గంబారపు బొమ్మ వోలె నిలిచియుండెను. అపుడాతడామెనుజూచి పొత్తుల దానవగు నీ వితరాంగనలవలె ననుజూచి భయపడిపోనేల యనియు, దిగ్విజయ ధన్యుడనైన నాసభలో నీకవ రోయి వెన్నెలలు నిండక కోర్కులు నాకు నిండవనియు

......................నీ
లోగిట జేర్పనే యుభయ
లోకసుఖంబులు నన్ను బొందినః

అనియు జెప్పెను. చతురవచో విలాసగుణ భాసురయగు నామె యతనిజూచి

......నీవిటు గోరుటెల్ల నా
యతులిత భాగ్యమింత నిజ
మైనఁ గలంగకమున్న వైభవ'

న్నతి మెరయంగవచ్చి యొక
నాడయినన్ నను నానచేసితే?

ఉ. నావుడు దానవేశ్వరుడు
నవ్వుచు నూర్వశితోడ నిట్లనున్
నీవిటుదూర చేర్తునని
నేరమివెట్టితిగాక యేను మీ
దేవతలున్న వీటి కరు
దెంతునె మిండజీకంబుచేత కై
లావునగాక వేఱొక త
లంపున వచ్చిన కీడు పుట్టదే.

చ. అనుటయు పూర్ణచంద్రముఖి
యద్దనుజేంద్రునితోడ నిట్లనున్
మనమున నింతమాన మను
మానము గల్గిన నిన్ను నిందు ర
మ్మనుట పొసంగ దొక్కదిన
మైనను నీ విహరించుచోటికిన్
నను బలిపింపవైతి తగు
నా చనవింతకు నాకు జెల్లదే?

వ. అనుటయు నతండు

క. పగవాడట దేవేంద్రుడు
మగువా నీవతనికొలువు మానిసివట నీ
దగవుచెడి మెఱగి పిలుచుట
మగతనమే యిట్టి లంజమాటలు గలవే?

వ. అనుటయు నచ్చెలువ విచారించి

ఉ. లంజియనౌదు నేను విను
లావున నీ వమరేంద్రు గెల్చిన
న్నుం జెరవెట్టి తెమ్మని వి
నోదముచేసితి గాన జిత్తమె
ల్లం జెడియున్న రిత్తయెడ
లంబనిచేరునె? చిల్కపోయినం
బంజర మేమిసేయు? రస
భంగము సంగతి లోన మెత్తురే?

ఉ. నవ్వులమాటలో నిజము
నాకమునందు ననేకకన్యకల్
మవ్వపుతీగలం దెగడు
మానినులుండగ నంతనెన్నడో
జవ్వనమమ్ముకొన్న గడ
సాని ననుం గవయం దలంచితే?
పువ్వులువేడుకైన గడి
వోయినవేన్ముడువం దలంతురే?

ఈ సంభాషణాక్రమమున నరకుని పాత్రము సద్గుణశోభితమై యున్నది. పంతులుగారి పుస్తకమును జదివినవారికి వారీపూలను నెంతవరకు ననుసరించిరో మూలమునుండి కావించిన మార్పు లెంత రసవంతములుగ నున్నవో తెలియును.

పాత్రపోషణము

నాటకముగాని నవలగాని పద్యముగాని చదివినపు డందువచ్చు పాత్రయొక్క గుణములు పరస్పర విరుద్ధములు గాక పరస్పర పోషకములై పర్ఢిల్లి గ్రంథమును మూసిన యనంతరము ఆపాత్ర చదువరికి చిరపరిచితుడగు స్నేహితునివలె దోచుచు నాతని మనోగగనమున ప్రకాశింపవలెను. అట్టిపాత్రలను సృష్టింపగల శక్తిసామర్థ్యము లలంతులకు సాధ్యపడవు.

ఈ నాటకమున బురుషపాత్రములలో నలువురు కలరు: మాణిభద్రుడు, ఇంద్రుడు, కృష్ణుడు, నరకుడు.

మాణిభద్రుడు:—

ఇతడు కుబేరసేవకుడు. యుద్ధభూమి నున్న తన స్వామివద్దనుండి వార్తగొనివచ్చెను. తరువాత శ్రీ కృష్ణుని యొద్దకు మహేంద్రుని సందేశమును గొంపోయెను. ఈతనిసందేశ నిర్వహణక్రమము దిలకించినవారి కీతడు

సమర్థమైన వాక్పటుత్వ మున్నవాడని తోచును. ఇతని భాగము దీర్ఘమైనను గుణపోషణ మింతకు మించలేదు.

ఇంద్రుడు:—

ఇతడు 'తునియలుగాఁగ కొండలను ద్రుంచిన దోర్బలశాలి', 'అహల్యను వలపించినట్టి రసికాగ్రణి,' 'కనులారఁ జేయిదాటిన జగత్త్రియము గని పెట్టు నేత.' క్షణక్షణము నసురభీతిచే గుండెలు చేతబట్టుకొని తిరుగు ప్రతాపమూర్తి. ఏ పూర్వపుణ్యముచేతనో, దేవయోగ బలముచేతనో సంపాదించిన యింద్రత్వము నమరపతిపాతి యగు నబ్జనాభుని సాహాయ్యసంపదచే నిలుపుకొను దక్షుడు.

నాటకారంభమున చింతామణీ సింహాసనాధిష్ఠితుడై యుండుటచేతను, తదుపరి విజయోల్లాసి యగు నరకుని సంభాషణచేతను నితడింద్రుడని తోచు చున్నదిగాని త్రిలోకాధినాథున కుండవలసిన గుణములలో నేవియు నీతనియొద్ద లేవు. గతచరిత్రము చూచిన నితడనేకమంది రాక్షసుల కోడెనని తోచుచున్నది. ప్రకృతము చూచిన మగటిమిలేని భీరువని నిశ్చయమగును. నరకుడు

కరమందుం గులిశాయుధంబు
గొని సంగ్రామంబు గావింతువా?
సురసామ్రాజ్యపదంబు నాకు
గరము ల్జోడించి యర్పింతువా?

యని యడిగినప్పుడు చిక్కువచ్చి యూరకుండెను గాని క్షత్రియోచితమగు శాత్రవమును ప్రకటింపజాలక పోయెను. సోముని యింద్రుడు యుద్ధభూమిలో నరకుని తల పడి నిలిచెను. కాని యితడు తన సైన్యములు పోరాడు చుండ నాయకులు తోలుచుండ నిర్జనమగు కొలువు కూటమున గూర్చుండి విచారించుచుండెను. కృష్ణునకీత డంపిన సందేశముగూడ నిట్టిగుణమునే ప్రచురించు చున్నది.

ఇతరుల నాశ్రయించుటలో నీతనికి శక్తి మెండుగా గలదు. అటులే కార్యవాదిగాని ఖడ్గవాది కాడు. సమయము తప్పివచ్చినదని యెరింగి నరకుడాడు హృదయ దారుణ దారుణ వాక్ప్రరంపరలను సహించి రంగమును వదలెను. భగవదనుగ్రహబలమునకు దేవగ్రహబలమును లేక ఇంద్రత్వమునందున్న యితని నిష్క్రియత్వము పదు వరియందు జాలిగొలుపలేదు. ఇంద్రుడై యితడు చేసిన దెల్ల


పలుమరు వింటి వచ్చరల
పాటలు; చేర్చితిపీవుమేను ని
ర్మలమృదుపారిజాతకుసు
మంబుల సెజ్జలమీఁద

అన్నట్లు విలాసయోగ్యము. నరకునివంటి మేధావియును, భుజబలసంపన్నుడు నాతని దెసలవడచి నీరభోజ్యమగు స్వర్గము నాక్రమించుటలో నాశ్చర్యముగాని, యక్రమముగాని లేదు. ఇంద్రుని చరిత్ర మెరిగినవా రతడు సమర్థుడని యనుకొందురు.

శ్రీకృష్ణుడు:—

ఇతడు ప్రతినాయకుడు. ప్రథమాంకమున భగవంతుడని వాకొనబడెను. ద్వితీయాంకమున అమరావతికేనయుంచు ద్వారకానగరిలో గోచరించెను. సర్వవిదు డయ్యును మాణిభద్రుని రాకకు గతమేమి యని యడుగును. ఇంద్రునికుశల మడుగును. ఇతడు నిండుమనిషి. కార్యశూరుడుగాని వాక్శూరుడు కాడు. లోపల నేమున్నదో పైకి తెలియనీయని 'రాజకీయవేత్త'. ఎదుటి వారి కష్టసుఖములను సమదృష్టితో జూచి ధర్మమార్గాను సరుడగువాడు. సాధుపదవర్జితుడగు కుమారుని సైతము నిశ్శంకముగ వధింపజాలు మహాపురుషుడు.

కాని భాగవతాదులయందు రసమువలె పారి, మెరపువలె మెరసి సమస్త నరనారీహృదయరంజకుడైన హరి యితడు కాడు. వీతరాగులును వృత్తిసన్న్యాసులు నగు తపోధనులను, సరాగులగు సంసారులను సమానముగ మోహపెట్టిన గోపాలబాలుడు నితడు కాడు. అది యాతని జీవితోపాఖ్యానమునందలి పూర్వభాగము. ఇపు డత డుత్తరభాగమున నున్నాడు. భూభరము మాన్పినాడు. కంసాదుల వధించి నిశ్చింతముగ నున్నాడు. అనుభవము తోను, వయసుతోను ఆతనిజీవితము నందొకమార్పు



౧. మైసూరుమహారాజుగారి రజతోత్సవము

మైసూరుమహారాజుగారును, యువరాజుగారును దర్బారులో సింహాసనాసీనులై యుండ సర్ పుట్టన్న శెట్టిగారు ప్రజల సన్మానపత్రమును జదువుట



౨. మైసూరుమహారాజుగారు జూబిలీజ్ఞాపకచిహ్నమగు గోపురమును తెరచుట

గోచరించుచున్నది. ఇపు డతనికి గావలసినది కార్యసాఫల్యముగాని తత్ప్రకటనము గాదు. అందుచే నాకొంటి పనులు, దురుసుతనము సమస్తమును సడ్డగినవి. అట్టి వా... నకు నచ్చుట కష్టము. నరకునివంటి లేజోవంతునిమైాల నితనివంటిని రాడంబరుడును, మిత భాషియును, కార్యశూరుడును చూపరుల సంభ్రమాశ్చర్యములను జూరగొనలేడు.

నరకుడు:—

ఇతడు నాయకుడు. అందు దక్షిణుడు. కథాక్రమమంతయు నితనిపై నాధారపడియున్నది. ఇతడుగ్రతపములొనర్చి పరమేష్ఠిని మెప్పించెను; దానశీలుడు; బహుక్రతుడు; వేదవేదాంగవిదుడు; మహేశ్వరచరణారవింద ధ్యానైకచిత్తుడు; కదనోద్ధూతబిడౌజుడు, నిరుపమబలశాలి; పిడుగువంటి కంఠధ్వనియును మేఘగంభీర భీషణంబులగు భాషణంబులను గలవాడు.

అట్టి నరకుడు ఇంద్రుని కొలువుకూటము

...యలుగాగ కొండలను

ద్రుంచిన దోర్బలశాలి, యయ్యహ

ల్యను వలపించినట్టి రసి

కాగ్రణీ, స్వర్గపురైకనాథుడుర్,

గనులోకవేయి దాలిచి జ

గత్త్రయముం గనిపెట్టునేత; య

య్యనిమిషనాథుడేడి? యను

బాధిపు డాతని జూడగోరెదున్

అనుపద్యమును జదువుచు ప్రవేశించును. ఇందున్న నర్మము విస్పష్టము. సమరరంగమున మగటిమి జూపుటకు బదులు ఇంటగూర్చున్న మహేంద్రు డనిన నరకునివంటి శూ..డేవగించుకొనుట సహజము. అందుకుతోడు తరతరము..నుండి వచ్చుచున్న సురాసురద్వేషము అతని నర్మవాక్చతురతకు వాడినిచ్చెను. ఇంద్రునియెదుట నతడాడిన పల్కులే యిందుకు సాక్ష్యము: ఇంద్రునిజూచి

అపరాధంబులు గల్గె మావలన

చండారాతి సైన్యాటవీ

తపనోద్యద్దహనాయమానపటు

దోర్దర్పప్రతాపాఢ్యు ని

న్నిపుడీరీతిని జూడవచ్చితిని నే

నిన్నాళ్లు రాకుంటకు

న్గ్రపతోడ క్షమియింపు తమ్ముడగదా

యెంతైన దేవేశ్వరా!

అనెను. తదనంతరము మహేంద్రపీఠము నధిష్ఠింపవలసినదని కోరబడి

ఎన్నడులేని కూర్మియిది

యెన్నటినుండి జనించెనయ్య నీ

కిన్నరకుండు దేవవిభు

డెక్కడుపీఠము నెక్కువాడె? మీ

రన్నను నేనొనర్పగలనా

యది యయ్యది యెక్కువాడు తా

గన్నులు వేయిదాల్పవలె

గౌతమునింటను గోడిగావలెన్.

అని యెత్తిపొడుచును.

నరకునిపాత్రము వివిధ ముఖములుగా పోషింపబడినది. ఇతడు హృదయశూన్యుడగు రాక్షసాధముడు గాడు. లతోర్వని కాలానలమురీతి దుర్నిరీక్ష్య తేజోవిరాజితుగు నీత డూర్వశి పేరు వినినంతనే వెన్నవలె గరగిపోయెను. జీవితమంతయు కష్టించి సంపాదించిన యింద్రత్వ మాతనికి ఊర్వశీపదయుగభజనము లేమిచే రుచింపలేదు: సరిగదా సంతాపకారణ మాయెను. ఎవనియాజ్ఞ లేకపోయిన వాయువు వీవను, మేఘుండు వర్షింపను, గ్రహములు వర్తింపను వెరచెనో అట్టి నిరంకుశశాసనుని మైాల రతిపతి విచ్చలవిడి సంచరించెను. ఇది యతనికే ఆశ్చర్యహేతువై యుండును. అందుచేతనే యూర్వశిని దూరమునజూచి

ఇంతికన్నులుండ నించు విల్కానికి

దూణమేల? వేరు బాణమేల?

కలికి ప్రాపుబడసి కాబోలు మరుడిట్లు

లోడలు మరచి తిరుగు చున్నవాడు?

అనెను. అంత హెచ్చుగా కామించిన కాంత వచ్చినంతనే పశుప్రాయముగ నామెపైబడి రసభంగము సేయలేదు. తనయుత్తమ మేధా ప్రకటనము చేసి యామె మనసు రంజింపవలెనని ప్రయత్నించెను. ఆమె తనకు మ్రొక్కి నిలిచినంతనే

త్రిజగన్మోహనమై, దివాభరణమై,
దేవేంద్ర నిక్షేపమై
యజనిర్మాణముకన్న ప్రౌఢతరమై,
యా మన్మథోద్యజ్జయ
ధ్వజమై, కన్నులపండువై, లలితమై,
ద్రష్టవ్యమై, చాలన
క్కజమా నీనెఱజవ్వనం బలరుత
న్గల్యాణీ యెల్లప్పుడున్.

అని దీవించి యామెకు తనమనస్థితభావము సూచింపం జెను. అప్పటికి నామె యెరుగనట్లు పిల్చినకారణమేమన

ఇన్నెలరాలతిన్నియల
నీనవపాన్పుల మేనుజేర్చి యీ
వెన్నెలరేల నేనిటుల
వేగుచు వన్నెదొరంగియుండుటల్
గన్నులజూచియుం బిలువ
గా గతమేమని నంగనాచివై
నన్నడుగం దలంచుటది
న్యాయమె కారణ మీవెరుంగవే?

అనెను. అప్పటికిని తెలియదే పోయని

ఇంచువిలుకాడు నన్నది యేమొకాని
యేచుచున్నాడు నెన రొకయింత లేక
మరునితో జెప్పి యాపీడ మాన్పగదవె
మరుడు వినకున్న నీవైన మాన్పదగవె?

అని తనభావమునకు అశ్లీలకోవను వాటిల్లకుండ జేసెను. ఆమె యింకను అనుమానించు చెలింగి

అనుమానించెదవేల సుందరి!
యహల్యాజారుడ న్నేనుగా
ననియో, కన్నులు వేయిలేవనియొ
కయ్యింద్రునందున్న మే
ల్గోనము ల్నాకడ కానరావనియొ,
నీలోచింత, నేనెట్టు లు
న్నను మీయింద్రునిపాటి నేయనటె?
కాంతా! భ్రాంతి నీకేటికే?

అనియు

వనితాప్రాపకులాటకు న్సరసు లె
వ్వారైనరా, వారి గ
న్గొని లాలించుట యొప్పుగాని,
విరసోక్తుల్ పల్కి తచ్చిత్తరం
జనము న్జేయక చెంగనాడుదురె?
వేశ్యల్గారె? మీరింక చా
లును మీసానిజకంబు లింతటివ టే
లోకుల్ వినుచు న్నవ్వరే?

అనియు చెప్పిచూచెను. ఆమె యేమన్నను దానికి పై యుక్తిజూపి నోరుమూసెను. చివర కామె యొప్పుకొనదని గ్రహించినపుడు గాని తన తుది నిశ్చయము వెలుక పరుపలేదు.

దనుజులము మేము మాకేల ధర్మమేల
వావివరుసల నెన్నెడువారు వేరు
వేల్పులెవరైన నిను గోరి పిలుతురేని
వారికడ జెప్పు నీనీతివర్తనములు.

అయిన నాతడు భావుకుడగు రసికుడగుట తన

........................చిత్తమె
ల్లం జెడియున్న రిత్తయెడ
లంబని చేతునె చిల్కవోయినం

బంజరమేమిచేయు రస
భంగము సంగతి లోనమెత్తురే.

సునిరోయించి యామెకు తనయందు ప్రేమ యుదయించు నటులు చేయనెంచి హావిర్భాగములను గొన నమపతించి యామె నప్పటికి విడిచెను. చేజిక్కిన కాంతను విడిచిన రాక్షసరాజింకొకడు కానరాడు. నరకునియందు దోషి తకము ఈప్రాశస్త్యమే యాతడనిన మన కొకయభి మానము కలుగుటకు గారణ మగుచున్నది. మనపదోక్త మున నతడనేకమంది రాజకన్యలను చెరయందుంచెనట. కాని యిది మనకు దెలియదు. మనయెదుట నాతడు చేసిన యకార్య మొకటియును లేదు.

తరువాత నతడు రణకాంక్షియై వచ్చును. శ్రీకృష్ణు నంత వానిని మూర్ఛపుచ్చెను. వాదోపవాదములం దితనికి యుక్తి దోపకుండజేసెను. అంతటి భౌతికబలసంపన్నున కింతటి బుద్ధిసూక్ష్మత యుండుట అరిదిగుణము. సర్వవిధ ములనితడు శ్రీకృష్ణుని కన్న మిన్న.

ఇచట నితని గుణప్రదర్శనమున నొక సూక్ష్మవిష యము గోచరించును: అవతరిగినమాటయు నవరగనిమాట యు నెరుగని రాక్షసుడుగాడు. సత్యభామ తనతో సంభాషించి నంతకాలమును మర్యాదాతిక్రమణము చేయ లేదు. ఆమె యతనిని యుద్ధములో మూర్ఛ పుచ్చెనన్న సంగతి జ్ఞప్తియం దుంచుకొనిన అతని యౌదార్యమును-చితానుచితజ్ఞానము తెలియంగలగును. అతడు శూరుడు. బుద్ధిశాలి. విమర్శపటి. అట్టివారి నాతడాదరించును. బలహీనుడగు వజ్రపాణి యింద్రత్వమున కన ర్హుడని యాతని నమ్మకము. కృష్ణుడు జగద్వంచకు డనియు, మాయోపాయధురీణు డనియు, హీనకుల సంజాతుడనియు నతని విశ్వాసము. అందుచే నాతని గౌర [illegible]దు.

[illegible] నరకునియందు సమస్తశక్తులును సంపూర్ణవికాస మును బొందినవి. అతని కష్టసుఖములను మన మాలించి యతనియం దభిమానము గలిగినవార మైనాము. దూరము నందు నలుసువలె గోచరించు ధూమశకటము మహావేగ ముతో నడచి యనతికాలమున మనయెదుట తనరూపము నెల్లను ప్రకటించి మరల ననతికాలమున నదృశ్యమగు చందమున నీతడు మనకు గన్పట్టును. ఈతనిజీవితసమాప్తి మధ్యందిన మార్తాండాస్తమయమువలె ఆశాభంగకరము ను, దుఃఖకరమునై చూపట్టును.

ఇతర విషయములు

లోపములు:—చివరియంక మనవసర మేకాక రస భంగమని తోచుచున్నది. దానివలన శ్రీకృష్ణగుణాపోహక మగుచున్నది. ఆమాత్రమే పని దానినొకచిన్నరంగముగా మార్చినను జరుగును.

పాత్రల విషయము మన కామూలాగ్రముగ దెలియవలెనన్న వారు మనయెదుటకు పదేపదే వచ్చి, వివిధము లగు పరిస్థితులలో తమ మనోభావముల నెరుక పరచవలెను; అనగా అంక సంఖ్యయు నొకేరంగము గాక అం దనేకరంగము లుండి అవి వేర్వేరు పరిస్థితులను జూపవలెను. నవీన పాశ్చాత్యనాటకములుగూడ నా యీ యభిప్రాయమునకు కొంతవరకు విముఖములై యున్నవనిగూడ వివరించుచున్నాను.

ఇంద్రునివంటి ముఖ్యపాత్రమును ప్రథమాంక ముతో సమాప్తి గావించుట రసవంతము గాదు. అట్లే చివరియంకమున శ్రోత్రవారిని దెచ్చుటగూడ అనవసర ము. ఇంద్రుడే వచ్చిన బాగుండియుండును. లేదా మాణి భద్రు నంపవలసినది. నాటకము యొక్క యుత్కృష్టత పాత్రలసంఖ్యపై నాధారపడదు. వారిని స్పష్టముగను, సున్నితముగను, మనోరంజకముగను చిత్రించుటలో మాత్ర మే యది యున్నది. ఎట్టి తీవ్రవిమర్శనకు జొల్పరచినను నరకునిపాత్రము తనస్థానమును నిలుపుకొనగలదు. దానిని తరచిన కొలదిని నూతనభావములును సౌందర్యమును వెడలును.

హాస్యము:—ఇందలి హాస్య మతీవల లితము. వజ్ర కంఠుడును, మందపాలుడును గ్రంథకర్త స్వయముగ గల్పించినవారు. మొదటి యంకమునందలి యింద్రుని విలాపమున కనంతరమును తృతీయ చతుర్థాంకములందలి తీవ్రవాదముల యనంతరమును సమయోచితముగ నీ గూర్పబడిన హాస్యము రుచికరమై యున్నది. 'పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా' యన్నట్లు మందపాలుని వంటి రాక్షసాధముడు నత్తలును పీతలును రొయ్యలును

తోటిపండ్లను చివరకు తూటికూరయును లేక కనకకమల విభాగునుతయుగ స్వర్గమును గాంచి సేవగించుకొనుట కడుంగడు సమంజసము. తలకుమీరిన యతని కోరికలం గూడ నట్టివే. వజ్రకంఠుని బోలినవారిని ధనమదాంధుల కొలువులలో తరచు గాంచుచుందుము.

ఉపమా మాధుర్యము:—ఒకవిషయమును చెప్పి తదనుగుణ్యముగ నుపమానము గూర్చుటలో నీకవికిగల ప్రజ్ఞ మెండు.

నిఖిలజనులకు జల్లని నీడనిచ్చు
వృక్షశాఖలు రాపాడు వేళలందు
పొడము నగ్నికణము కాల్చు నడవులెల్ల
జన్మభూమితో నేమి యసాధువులకు?
ప్రాతపడియును బంగారు వన్నె చెడునె?
ప్రాతచెట్టులు తియ్యని పండ్ల నిడవె?
ప్రాతదయ్యును జాబిల్లి వస చెడియెనె
ప్రాతక్రొత్తలేమిటికి సువస్తువులకు?
న్యూనతయు గౌరవంబు మహోన్నతులకె
కాక నీచుల కెబ్బంగి గలుగవచ్చు
నలఘు తేజులౌ సూర్యచంద్రులకెగాక
గ్రహణముండునె మింటచుక్కలకునెల్ల?
కాననంబున రేగిన కారుచిచ్చు
వేములనె కాల్చి మామిళ్ల విడిచి చనునె?
మృగయునకు పెద్దపులియెంతో మేకము [నంతె;
దుష్టులకు సాధువులు నసాధువులు నొకటె.

ఇట్టి యుదాహరణము లింకుండి యెన్నేని యీయ వచ్చును. స్థలవ్యవధిచే మరొక్కదానిని మాత్రమే యిచ్చెదను. ఇంద్రాణి నరణ్యములకు బంపుచు ఇంద్రుడన్న మాటలు రాలను గరగించునట్టివి.

మనమున దొంటిసంపదల
మాటతలంపకు శోకమెచ్చు నో
క్కనెలవునంత కష్టములు
కాపురముండునె యెల్లయప్డు; మే
ల్దినములువచ్చు, వెండియును
దివ్వ్యులకోసఖి! యామురాలు వే
ళను జిగిదూలు చెట్లు వరలక్క
మధుమాసమునక్క జిగుర్పవే.

ఇయ్యది యెంతటి దుఃఖసమయములోనుండి జది వినను ఉపశాంతి నీయగలదని నా యనుభవము.

సంభాషణాక్రమము:—రంగము మీదకి వచ్చిన పాత్రల సంభాషణాక్రమమును నడుపుటలో పంతులు గారికి మంచిశక్తిగలదు. ఊర్వశీపరకులయొక్కయూ, నంద పాల వజ్రకంఠులయొక్కయూ, శ్రీకృష్ణ నరకులయొక్కయూ సంభాషణముచే యిందుప సౌఖ్యము ఒకమాట నంటి మఱియొకమాట, ప్రశ్న ననుసరించి జవాబు, జవాబును తగినప్రశ్న అతిసహజముగ నుండును.

శైలి:—దీనివిషయమై వేరుగ చెప్పనక్క[illegible]ను. నరకుని పిడుగువంటి కంఠధ్వనికి సరిపోయిన [illegible]గల భాషను గూర్చెను. కృష్ణుని మితభాషిత్వమున కనువగు మెత్తనిపల్కులను కూర్చెను. ఏదియెట్లు మార్చినను సర్వత్ర సమానముగ మాధుర్యము మండితమగుచున్నది. వీరిశైలి చదువరులను మోహింపజేయు శక్తికలది.

ముగింపు

వ్యాసమూర్తి శాస్త్రిగారనిపటుల ఈనాటకము చాల ఉత్తమనాటకము. ఇందు లోపములు లేకపోలేదు. కాని గుణములసంఖ్య అత్యధికము. మిట్టను సైతాను పాత్రములవలె నిండలి నరకునిపాత్రము మహోత్సాహవంతమును, గుణవంతమును, శక్తివంతమును, రసవంతమునై ఆంధ్రనాటకపాత్రములం దగ్రస్థానము నలంకరించుచున్నది. యంత్రశాలలో తయారగు ఇటుకలవలె [illegible] లక్షలుగ నాటకములు తయారగుచున్న యీ[illegible] మనరచయిత లిట్టినాటకములను జదివి యందలి గుణగ్రహణము చేసినగాని భాషాభ్యుదయము గలుగజాలదు.

పంతులుగారు తమ అనుభవఫలితములను దేశముయొక్క నలుముఖములకును విరజల్లుచు తమవృద్ధాప్యమును సుఖముగ గడుప భగవంతు డనుగ్రహించును గాక!

నీకొరకె

ముద్దుకృష్ణమ్మగారు, బి. ఏ.

ఏనాటి చూపులో
ఈహృదయ పేటిలో
దాచితిని దాచితిని.

కడకంటి చూపులో
కదలు కన్నీటితో
తృప్తినెరుగని హృదయ
తృష్ణ నార్పగనెంచి

కతలలో ఎన్నితిని
కవితలో అల్లితిని
కనలు కన్నీటిలో
కాల్చితిని తుదకన్ని

లోకాన సుఖమనక
చీకటుల చిక్కితిని.

కాలమే కదలనీ
ప్రాయమే సడలనీ
నిశ్చలుడనై నిలతు
నీకొరకె నీకొరకె.

చుక్కలే విరుగబడి
చూపుక్కలే వెనుకబడి
శూన్యమైనను బ్రతుకు
నీకొరకె నీకొరకె
నిశ్చలుడనై నిలతు.

జీవితపు తుదఘడియ
జీమూత చయమలమి
చీకటులు క్రమ్మినను
నీకొరకె నీకొరకె
నిశ్చలుడనై నిలచి.....

ఈదీను హృదయమ్ము
ఎటులో నీ
సిగనీడ సుమమయి
వాడి రాలిన చాలు
ప్రేయసీ, నను నేనె ప్రేమించి బ్రతుకుదును.

నీ భ్రూలతా మధ్యమున
నిర్మలత
తిలకమై తళుకుమని
నాఆత్మ నిలచినను
ప్రేయసీ, నను నేనె ప్రేమించి బ్రతుకుదును.

మేఘసందేశము

బులుసు వేంకటరమణయ్య గారు

నేనీపదుమూఁడు గార్యాంతరాసక్తుఁడనై యుండుటచే బ్ర. శ్రీ. దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు ప్రభవసంవత్సరాంధ్రపత్రికా సంవత్సరాదిసంచికలోఁ బ్రచురపఱచిన మేఘసందేశవిమర్శనమును ఇంతవఱకు చదువుభాగ్యము లభింపలేదు. శ్రీశాస్త్రిగారు పలుసార్లు పఠించినవారగుటచే నీసందేశమును బాగుగ విమర్శించిరి. శాస్త్రిగారు తెలుపుచున్న దోషములకుఁ జిన్నచిన్న సమాధానములు తోఁచుటచే నాసమాధానములను బ్రకటింప నిచ్చవొడమ నీమాసపత్రికయందుఁ బ్రకటించుచున్నాను.

శ్రీశాస్త్రిగారు చేసిన యాక్షేపణలను, వానిసమాధానములను గ్రింద నిరూపించుచున్నాను.

1-వ యాక్షేపణము- రాజహంసలు.

"కర్తుం యచ్చ ప్రభవతి మహీముచ్ఛిలీంధ్రామవంధ్యాం
తచ్ఛ్రుత్వా తే శ్రవణసుభగం గర్జితం మానసోత్కాః,
ఆకైలాసాద్బిసకిసలయచ్ఛేదపాథేయవన్తః
సంపత్స్యన్తే నభసి భవతో రాజహంసాః సహాయాః.
[పూర్వమేఘః. 11 శ్లోకః]

అనుశ్లోకమున— 'చెవికింపయిన నీయుఱుములను వినఁగానే నీకు రాజహంసలు తోడిబాటసారులు కాఁగలవు' అని మహాకవి మేఘహంసలకు మైత్రిని గల్పించినాఁడు. మేఘహంసములకుఁ బరస్పరవిరోధము జగత్ప్రసిద్ధము. ఇందులకుఁ గవులనేకులు సాక్ష్యమిచ్చుచున్నారు .... మేఘహంసములకుఁ గల విరోధము నిరూఢమగుచుండఁగా 'రాజహంసాః సహాయాః సంపత్స్యన్తే' అనుట యెట్లు పొసఁగును?' అని.

సమాధానము:—

మేఘములకును హంసలకును బారంపర్యముగ విరోధము గలదనుట నిక్కువము. మహాకవిగూడ దానినొప్పుకొనియున్నాఁడు. వర్షకాలమున హంసరాజములు మానససరోవరమున విహరించుటకే యిష్టపడుచున్నవి. మేఘము వర్షకారణమగుటచే యెఱుంగు నాహంసలాషాఢము నుండి మానసమున కేఁగుచుండును. మానససరోవరము హిమాలయముల నుండుటచే హంసలు మేఘాలోకము కాఁగా నుత్తరమునకే ప్రయాణమగుచుండునుగదా? ఉత్తరదిక్కునకే పోవు మేఘుఁడు హంసలను వెన్నంటి పోయెనని దోసమేమున్నది! విరోధియొకఁడు ముందుఁ బోవుచుండ— దారితెలియనివాఁడు– విరోధికాఁడేఁ దాఁ బోవుస్థలమునకే పోవునని యెఱుఁగువాఁ[illegible]నకుఁ బోరాదా? ఆమార్గమునఁ దనకుఁ దనవిరోధి [illegible]ర్గదర్శకుఁడు కాఁడా? మార్గదర్శనమున దనశత్రువు సహాయుఁడైన హాని యేమున్నది?

హంసరాజములుత్తరమున కేఁగుచున్నవి. మేఘుఁడును (దారితెలియనివాఁడు) దానామార్గమున కేఁగుచున్నాఁడు. ఒకరియవసరము మఱియొకరికక్కఱలేదు. కాని యుత్తరమునకే పోవుహంసలు బాటసారులగుటచేఁ దామార్గము తప్పిపోలేదని మేఘుఁడనుకొనవచ్చును గదా! అపుడు హంసలాతనికి సహాయభూతములు కాఁజాలవా?

మఱియు సాహాయ్యమన నొకరికొకరు మైత్రియుం దుపకారము చేయుటయే కాదు. [illegible]ము చేయువాఁడు సమానుఁడగు బాటసారియు[illegible]ము కలదు. తచ్ఛ్లోకవ్యాఖ్యానమున సూరిగారు "సహాయాః సమాత్రాః", "సహాయస్తు సమాత్రః స్యాత్" ఇతిశబ్దార్ణవే. "సంపత్స్యన్తే భవిష్యన్తి" అని వ్రాసిరి. యక్షుఁడు మేఘునితోఁ కానవాలుగా "హంసలుకూడ నీతోడిబాట సారులు కాఁగలవు, అవి మానససరోవరమునకుఁ బ్రయాణ

మై పోవుచుండును" అని చెప్పియుండును. కాన "రాజహంసాస్సహాయాః సంపత్స్యన్తే" అను దానివలన మేఘహంసములకు మైత్రి చెప్పఁబడెనని తలంప వీలు లేదు. కాళిదాసుని యభిప్రాయముకూడ సహాయాః అనుదానికి సయాత్రాః అను అర్థమేయనియే తోఁచుచున్నది. అట్లు కానియెడ మేఘహంసములకుఁ బరస్పరవిరోధము దెలుపు

> పాణ్డుచ్ఛాయోపవనవృతయః కేతకైః సూచిభిన్నైః
> నీడారమ్భైర్గృహబలిభుజామాకులగ్రామచైత్యాః
> త్వయ్యాసన్నే పరిణతఫలశ్యామజమ్బూవనాన్తాః
> సంపత్స్యన్తే కతిపయదినస్థాయి హంసా దశార్ణాః.
>
> [పూర్వమేఘః 24 శ్లోకః].

అనుశ్లోకమును వ్రాసియేయుండఁడు. కాళిదాసువంటి మహాకవి పరస్పరవిరుద్ధములగు శ్లోకముల నించుమించుగ నొక్కయెడనే కూర్చియుండఁడుగదా! ఈ మీఁదిశ్లోకమున మేఘహంసములకుఁ బరస్పరవిరోధము ప్రతిపాదింపఁబడెనని శాస్త్రిగారుకూడ నంగీకరించియే యున్నారు [illegible]దా?

[illegible] శ్రీయుత వేంకటరాయశాస్త్రులుగారు వ్రాసినట్లు "శ్రవణసుభగ"మ్మనుదానికి లోకుల శ్రవణసుభగమ్మనియే యర్థముచెప్పిన బాగుగ నుండును. లేదా స్వశ్రవణసుభగమైన నీగర్జితమును విని రాజహంసలు...... అని వానిపక్షమునఁ జెప్పినను చెప్పవచ్చును.

హంసములకును వర్షర్తువునకును ద్వేషము. వర్షహేతువులగుటచేఁ బరంపరాసంబంధమున మేఘములు శత్రువులైనవి. కాన హంసలకు వర్షముపైనున్నంతటి యెక్కుడగుకోపము మేఘములవిషయమై యుండనక్కఱలేదు. శత్రుకంఠస్వనిమాత్రము శ్రావ్యమగుట తప్పు కాదుగదా! హంసరాజములు మానససరోవరముఁ జేరుటకై తహతహపడు మానసోత్కములు. మానసగమనము న[illegible]ము వర్షకాలమగుటచే నవి యెంతవేగము వర్ష[illegible]వచ్చునా? ఎంతవేగముగ మానసమును జేరు[illegible]ని తొందరచే వర్షాగమమునకై యెదురు[illegible]చున్నవి. అట్టియెడ వర్షహేతువగు మేఘగర్జనము [illegible]సుభగమైనను గావచ్చునేమో యని యనుకొను[illegible]. ఇదియంతటి ప్రబలమగు యుక్తియని నామ[illegible]. కాని పక్షాంతరమున నిది యొక సమర్థనమార్గమని నిరూపించితిని. దీనిచర్చ మనకంతటి ముఖ్యము కాకున్నను మేఘహంసములకు మైత్రి మహాకవి కూర్చలేదనియే మనము తెలిసికొనవలసిన యంశము.

2-వ యాక్షేపణము. ఇంద్రధనుస్సు.

> రత్నచ్ఛాయావ్యతికర ఇవ ప్రేక్ష్యమేతత్పురస్తాత్
> వల్మీకాగ్రాత్ప్రభవతి ధనుఃఖణ్డమాఖణ్డలస్య
> యేన శ్యామం వపురతితరాం కాన్తిమాపత్స్యతే తే
> బర్హేణేవ స్ఫురితరుచినా గోపవేషస్య విష్ణోః.
>
> [పూర్వమేఘః. 15 శ్లోకః].

అనుశ్లోకమున "ఓయి మేఘుఁడా! పద్మరాగమణిప్రభలకూడికవలె దర్శనీయముగాఁ బ్రకాశించుచున్న ఇంద్రధనుఃఖండము, ఇదిగో! నీయెదుటఁ బుట్టలోనుండి పుట్టుచున్నది" అని చెప్పఁబడియున్నది..............ఉత్తరదిక్కున ఇంద్రధనుస్సు కలుగుట సహజముగునా! లేక కవి తానుచెప్పఁబోవు సామ్యము నిర్వహించుకొనుటకుఁ గాను ఉత్తరదిక్కున నున్నట్లు చెప్పెనా?" అని.

సమాధానము:—

ఇంద్రధనుస్సు ఉత్పత్తియగుటకు సూర్యకిరణములు కారణము. అభ్రమునుండి కురియు జలబిందువులపై సూర్యకిరణములు ప్రసరింపఁగా నిదియేర్పడును. సూర్యుఁడు తూర్పుననున్నపుడు పడమటదిక్కునను, సూర్యాస్తమయసమయమునఁ దూర్పునను, నింద్రధనస్సులు తోఁచును. ఇయ్యవి ధనురాకారముగ నొకకొన దక్షిణభాగమునను మఱియొకకొన యుత్తరభాగమునను లీనములై యుండును. ఇయ్యవి ఆకాశమధ్యస్థానమునకును (Zenith) భూనభస్సంగమముగల్గు ప్రదేశమునకును (Horizon) నడుమ దోఁచుచుండును. కాన నింద్రధనుస్సులు తూర్పు పడమరలందే యుద్భవించుననియు నుత్తరదక్షిణములందుద్భవింప నవకాశము లేదనియు నూహింపవచ్చును. ఆ యభిప్రాయముతోడనే శాస్త్రిగారుత్తరమున నింద్రధనుస్సు ఉద్భవించదని తలంచియుందురు. కాని యొకచివర యుత్తరమునను మఱియొకకొన దక్షిణమునను లీనముగనుండుటచేతను, మేఘుఁడుత్తరమునకుఁ బ్రయాణము చేయుటచేతను వానిశరీరము పంచవర్ణచిత్రితమై యుండుట కభ్యంతరము లేదు. ఇంద్రధనుఃఖండాగ్రమొకటి యుత్తరమున నుద్భవించుచుండుటచేతనే మహాకవి చెప్ప

"వల్మీకాగ్రాత్ ప్రభవతి ధనుఃఖండమాఖండలస్య" అను శ్లోకపాదము పరిపడుచున్నది. కాన నుత్తరదిక్కున ధనుస్సు దోఁపకపోయినను వల్మీకాగ్రమునుండి తోఁచుట కథ్యంతరము లేదు. తత్స్పర్శచే మేఘునిశరీరము వర్ణచిత్రిత మకుటకంఠకంబై నభ్యంతరము లేదు. కావునఁగవి తాను చెప్పఁబోవు సామ్యము నిర్వహించుకొనుటకుఁగాను ఉత్తరదిక్కున నున్నట్లు చెప్పలేదనియు, అట్లు ధను రగ్రము త్తరదిక్కునఁ గనుపించుట సహజమనియు సారుతేను.

3-వ యాక్షేపణము. ప్రక్షిప్తములు.

తత్సందేశం జలధరవరో దివ్యవాచా చచక్షే
ప్రాణాంస్తస్యా జనహితరతో రక్షితుం యక్షవధ్వాః,
ప్రాప్యోదన్తం ప్రముదితమనాః సాపి తస్థౌస్వభర్తుః
కేషాం నస్యాదభిమతఫలా ప్రార్థనా హ్యుత్తమేషు.
శ్రుత్వావార్తాం జలదకథితాం తాంధనేశోఽపిసద్యః
శాపస్యాంతం సదయహృదయః సన్నిధాయాస్తకోపః
సంయోజ్యైతౌ విగళితశుచౌ దంపతీహృష్టచిత్తౌ
భోగానిష్టానభిమతసుఖాన్ ప్రాపయామాసభూయః.
ఉత్తరమేఘః, 66, 67 శ్లోకా]

మేఘసందేశాంతమునఁ గనుపట్టుచున్న పై రెండు శ్లోకములును గథాశరీరమునఁ గ్రొత్తగా మొలిచిన యవ యవము(అంటు(వేలి)వలె నిష్ప్రయోజకము లగుటయే గాక సౌందర్యభంజకము లగుచున్నవి.........కావున నివి ప్రక్షిప్తము లవఁదగును" అని.

సమాధానము:—

తొలుతనుండియు మనవాఙ్మయములలోని కథలు గాని, కావ్యములుగాని సుఖాంతములుగనే రచియింపఁ బడుచున్నవి. మహాకవియు నట్లే తనకథను సుఖాంతముగ ముగించెననినచో నివి ప్రక్షిప్తము లన నక్కఱలేదు.


మహాకవులు తమకావ్యములందలి పద్యములను, కథలను సామాన్యముగ రీతినే రచియించుచుందురు. ఇత రులు వివరించుచు ననేకరీతుల సమర్థింతురు. వ్యాఖ్యాత వివరించునర్థములనన్నింటిని మనమున నిడికొనియే మూల కారుఁడు మూలమును రచించుననుట యసంగతము. కావునఁ గథను మంగళాంతముగఁ బూర్తిచేయుటకు సంక ల్పించి మేఘుఁడు కామరూపి కావున దివ్యవాక్కునఁ బలి కెనని మహాకవి యెంచి సూక్ష్మముగఁ గథను ముగించి యుండవచ్చును. భావములనన్నిటిని యక్షునిమాట లకు బదులీయక యూరకుండువాఁడునగు మేఘుఁడెట్లు వివరనిట్లు చెప్పఁగలిగెనని యాక్షేపణ యుత్పన్నము గాకుండుగాక!

మఱియు నా రెండుశ్లోకములును జెప్పక యూ రకయుండినఁ గథ త్రెంచినట్లగును. చూడుఁడు, 'ఒక యక్షుఁడు శాపదష్టుఁడై ప్రియావియోగమునఁ గ్రుంగుచు రామగిర్యాశ్రమముల నివసించుచుండెను. మేఘునితోఁ బ్రియాసందేశమును జెప్పదలపెట్టెను' అని కొంతవఱ కాసందేశమునే చెప్పి యూరకుండుట భావ్యము కాదు కదా! ఆవార్తను బ్రియురాలు వినెననియైనఁ జెప్పింప వలదా? మంగళాంతమునఁ బ్రియులసంయోగము వెంటనే చెప్పవలదా?


పోనిండు. ఆధునికఖండకావ్యములవలె నెవ్వరో యెవ్వరితోడనో చెప్పుచున్నట్లుండినఁ గథ త్రెంచిన ట్లుండదందురా? అప్పుడు యక్షుఁడు మేఘునితోఁ జెప్పుసందేశ మేశ్లోకమునఁ బ్రారంభింపఁబడినదో య చ్చటినుండియే కావ్య మారంభింపవలసియు[illegible]ని సంగతి కొంత చెప్పి పాఠకునిఁ గలఁచి సందే[illegible]త్ర ము చెప్పిన సమంజసము కాదుగదా?

"కామరూపం మఘోనః" అనుచోఁ గామరూప శబ్దమునకుఁ గోరినరూపమును ధరించువాఁడనియే చెప్ప వలెను. లేనియెడ "దివ్యవాచా చచక్షే" అనునది కుదు రదు. శాస్త్రిగారనినట్లు వాయువశమున నాకాశమున ననేకరూపములు తాల్పఁగలవాఁడని కామరూపునకర్థ మని చెప్పుకొందమన్న నట్లును వీలుకాదు. వాయువునలన మేఘున కనేకరూపములు కలుగుటచే నయ్యది మేఘుని యొక్క యిచ్ఛారూపములను దెలియఁ జేయఁజాలదు. కామరూపి స్వేచ్ఛాప్రవృత్తిగలవాఁడు. మేఘుఁ డట్టివాఁ డు కావుననే దేవరూపముదాల్చి దివ్యవాక్కున సందేశ ము చెప్పెను.

కాన మీఁది రెండుశ్లోకములును [illegible] యుననక్కఱలేకుండఁగనే నుడురుచుండఁ బ్రక్షిప్త[illegible] మేల యనుకొనవలెను? కొన్నిప్రతులలో లేన[illegible] మునఁ బ్రక్షిప్తములని త్రోసివేయుట—అం[illegible] గావ్యమునకు లోపము గల్గించుట న్యాయ్యము[illegible] తోఁచుచున్నది.



తరిమివేయఁబడిన దక్షిణాఫ్రికావాసులు నౌకపైనుండి మదరాసుతీరమును జూచుచున్నారు



తరిమివేయబడిన దక్షిణాఫ్రికా భారతీయులు

ఉ. శ్రావణకార్తికంబులకు సాటి వ్రతోద్యమ భవ్యమాసముల్
లేవు; సువాసినుల్ సురభిలేపన మాల్యవిభూషణాంగశో
భావసనాథ్యలై కనులపండు వొనర్చెద రాదివీథి; గో
దావరి, దివ్వెలన్ దివి, వితంతు లొనర్తురు దీప్రముల్ తుదిన్.

చ. తెలతెలవారఁ దమ్మపరదిక్కునఁ జూచుచుఁ దానమాడఁ, బు
వ్వులుఁ బసు పక్షతల్ మొదలు పూజకు ముఖ్యములైన విఘ్నస
జ్జలుగొని, వత్తు రేటి కను సఖ్యమునన్, నిసిఁ గృత్తికల్ భుజి
ష్య లొలయు వారి డాయ దిగిరా యన నొప్పునభఃప్రదీపికల్.

చ. ఉసిరికకొమ్మ, మావికొమయుం, జలకత్తియలైన బృందకుం
బసుపునఁ గుంకుమాక్షతలఁ బత్తిని బత్తిని బత్త్రిఁ బూల ను
ల్లసిలుచుఁ బూజసేయుదు రలంకరణం బొనరించి ముగ్గులన్
దొనఁగఱఁ గార్తికంబు తొలిదొదసి కే వెలుఁగన్ దివెల్ సతుల్.

ఉ. శారదవేళ వ్యోమము మసారవినీలతఁ గానవచ్చెడున్
నీరము నత్తెఱంగుననె నిర్మలమై కనుపట్టు గౌతమిన్
దారలు లోనఁ గాని, నదిఁ దద్విధిఁ దోఁపమి, వేగుజామునం
బౌరులు, సాటి కక్కుఱతఁ బాతురు పత్త్రపుటాల జోతులన్.

చ. గగన సరోవరాంతరవికస్వరభాస్వర కైరవంబు లీ
యగణిత తారకంబులు, తదంతర వర్తిమరాళరాజ మీ
జగదభిరామ సాంద్రరుచి చంద్రుఁడు, చాలితతద్వయోగరు
ద్వ్యగ పరితః ప్రకీర్ణపృషదుత్కర మీహిమవాస్తుషారముల్.

చ. తొలఁగెను ప్రావృషేణ్యములు దుర్దినముల్, చనుదెంచె శారదం
బులు సుదినంబు లంచుఁ దలపోయుచు నుండఁగ, లోకభీకర
ప్రలయకరంబు లెక్కుడఁదుపానులు దాఁపుర మయ్యె నీ కమో,
కలువలఱేఁడ! యిష్టములుఁ గష్టము లందును నిందు రెంటనో.

ఉ. కార్తికశుద్ధనష్టమిని గ్రమ్ముకొనం బెనుజీకువాలు, దు
ర్వార్తలు గాలివాన మెటుఁ బట్టెనటంచును వచ్చునొక్కొ, యం
చార్తిపడం జనంబు, ప్రభవాబ్దమునన్ గురిసెన్ నిశీథినిన్
గార్తెను స్వాతి, శుక్తితతి గర్భము పండను వానఁ గార్మొగుల్.

చ. ప్రభవను గార్తికంబునను బట్టెఁ దుపా నతిభీకరంబుగా
నిభరిపుపట్టణాదుల ననేకులకుం బహుదారుణంపుఁ బ్రా
ణభయ మపారమైన ధననష్ట మటం చది విన్న గుండియల్
గుభులనఁ జాటుఁ బత్రికలు; ఘోరతమంబులు భూతకృత్యముల్.

ఉ. భారతయుద్ధరంగమును బల్కులఁ జూపిన తిక్కయజ్వ నె
ల్లూరను నేడు నున్నెడ మహోగ్రపు ఝంఝను బీన్గుఁబెంటలై
ఘోరపురూపు దాల్చి ననుఁగుంబురి దుఃస్థితి విన్న వారి క
న్నీ రొలుకం గవిత్వమున నిస్తులశిల్పత నెట్లు దెల్పునో?

చ. ధర భరియించు నన్న మిడి; దప్పిక దీర్చు నీరు; వంటలం
జరుపును వహ్ని; యూర్పుఁబని సల్పును గాడ్పు; మహోపకారముల్
మరియు నొనర్చు నీ కడలి మా; కవి యాపుమొగాలబెబ్బులుల్;
దొరకిన సందు మ్రింగుఁ బ్రజఁ; దూల్పరు శంకర, వాని సంకెలల్!

చ. ప్రళయపు గాలివాన నగు బంధుగృహద్రవిణాదినష్టి నెం
తలమరుచుండిరో పురుషు లంగన లంగద సింగపుంబురిన్;
దొలఁచునుగాతఁ దత్ప్రజలదుఃఖము నార్తశరణ్యుఁడౌ కృపా
జలనిధి సర్వలోకపిత సాయము దానయి యెల్ల వెంటకున్.



జాతీయకళా పరిణామము—కులవిద్యలు

దిగవల్లి వేంకటశివరావుగారు, బి.ఏ., బి.యల్.

"పరవిద్య లెన్నియైనను, కులవిద్యకు సాటిరావు గువ్వల చెన్నా!"

ఆంధ్ర దేశపు గృహపరిశ్రమలను, ఆర్థిక కళాచాతురిని దెలుపువస్తువులు దూరప్రదేశములలో పాశ్చాత్యప్రభువుల యిండ్ల నలంకరించిన కాలము గడచినది. నేటికిని జీర్ణ చారిత్రముల కిరవులగు చిత్రవస్తు ప్రదర్శనశాలలందు కొన్ని వస్తువులు కనబడుచున్నవి. వింత చిత్తరువులు, బొమ్మలు, ప్రాచీనార్యసంఘస్వరూపమును ప్రదర్శించునట్టివి, చరిత్ర పరిశోధక ఛాందసులకు గనబడుచుండును.

ఆర్థికసంపద మన దేశమున బాగుండిన నాడు గృహపరిశ్రమలవలన చేయబడిన సుందరములగు వస్తుజాల మమ్ముటకును, కొనుటకును వీలగు సంతలు పుణ్యనదీ తీరముననో, పుణ్యస్థలమ్మననో, వారమున కొకమారు జరుగుచుండెను. రాజుగారియింట నేదైన శుభకార్యముగాని, దేవుని పెండ్లి కాని జరిగిన నొక సంత జరిగితీరును. మన ముచ్చి, శిల్పి, చిత్రకారుడు తన చాతుర్యము చూపి తన సరుకు నమ్ముకొనుటయె కాక బహుమానమునుగూడ పొందును. వీరిని పోషించుటకు మాన్యముల నిచ్చిన యాంధ్రభోజులు నుండిరి. ఇప్పటివలెగాక, ఆనాటి యార్థికజీవనమున గళాచాతురియు, సంసారమున ఆనందమును గ్రామములందు కానవచ్చుచుండెను. వివిధవర్ణములవారు వివిధములగు కులవిద్యల నేర్చి తమ జీవితములను గడపుచుండిరి. వేదము నేర్చిన బ్రాహ్మణునకును, మాంసవిక్రేతయగు ధర్మవ్యాధునకును హిందూధర్మము మోక్షము నిచ్చుచుండెను. దేవాలయవిగ్రహములను జెక్కిన శిల్పికిని, సన్నవలువలు నేసిన సాలెవానికిని, పాదరక్షల జేసిన మాదిగ వానికి నాయావృత్తులందు సమానమగు కళాచాతుర్యములుచూపి సమ్మానమును పొందుటకు తగిన యవకాశము లుండెను.

గ్రామజీవనమున సంసారములలో వివిధములగు గృహపరిశ్రమలు నిత్యకృత్యములతో పాటు నడచుచుండెను. గ్రామజీవనమున మనోహరమగు సౌందర్య ముండెను. కులవృత్తులందు గొప్ప వేదాంతబోధ కానవచ్చుచుండెను. ప్రతిసాలెవానియింట నొకకబీరును, వడ్రంగి యింటనొక క్రీస్తును, ఇతర వృత్తిమంతులయిండ్ల వేదాంతులు నుండిరనిన నతిశయోక్తి కానేరదు.

కాలము మారినది; పరిస్థితులును మారినవి. పాశ్చాత్య దేశపరిశ్రమలు రాలేదు; కాని వాని పరిస్థితులు మాత్రము వచ్చినవి. మనగృహోపకరణములు, కళలు, విద్యలుపోయి, నవనాగరికత, క్రొత్తవిద్యయు, రుచులును వచ్చినవి. పాశ్చాత్యవేషభాషలు, కిరసనాయిలు డబ్బాలు, కృత్రిమపు రంగులు, కాగితపు బువ్వలు, యంత్రసంగీతమును దాపురించినవి. మనవారు పాశ్చాత్యరీతుల ననుకరింపబోయి చేతులుకాల్చుకొనినారు; మనపరిశ్రమలువదలి క్రొత్తపరిశ్రమలందు దిగి పాశ్చాత్యులయంత్రపరిశ్రమతో పోటీగా నిలువబోయి పడిపోయినారు. ఇది యుభయత్ర భ్రష్టులగుటకు గారణమైనది.

ఎన్నడు జాతీయాదర్శములు, విద్యయు, కళయు, నశించినవో నాడే జాతీయనిర్మాణకౌశలము, బుద్ధికుశలతయు పోయినవి. అనుకరణమేకాని సహజసుందరమగు సృష్టిశక్తి నశించినది. ఢక్కా-మజిలినుపేరిట గ్లాస్గోమల్లులను, కాశ్మీరశాలువలను జర్మను శాలువలను, నీలిరంగను పేరిట కృత్రిమవర్ణమును నుపయోగించుచున్నాము. మనకళావినాశమునకు పాశ్చాత్యదేశములవారి కృత్రిమవజ్రములును దాపురించినవి!

చక్కని యజ్ఞోపవీతములు, వడుకుకొను శక్తియు స్పష్టముగ వేదఋక్కులు పఠించి శాస్త్రకళల నభివృద్ధిచేయుశక్తియు బ్రాహ్మణుడుద్యోగమున జేరి పాడుచేసికొనినాడు. అద్భుతమగు సంగీతకళను గ్రామోఫోను హార్మోనియములు చెఱుపుచున్నవి. మన నేతపరిశ్రమకు మాంచెస్టరు వేరుపురుగైనది. మనబొమ్మలను జర్మనీ చంపినది.

మన శిల్పులు, పట్టుసాలెలు, రత్నశోధకులు, అశ్వశిక్షకులు ప్రభుత్వ కళాశాలలలో, కార్యస్థానములలో, మోటారుబండ్లలో, తమ కులవృత్తులను మఱచి తిరుగుచున్నారు. ఇంచుక పరిశ్రమలపై నభిమానమున్నవారు కళావిహీనములైన యంత్రాలయములందు పాండురోగమున జాతీయరక్తము గోల్పోవుచున్నారు. స్వేచ్ఛాస్వాతంత్ర్య జీవనములం దుండలేక గ్రామములను విడచి, పట్టణవాసపు నాగరికవ్యసనముల మఱిగి, యొడళ్లు గుల్లచేసికొని, భారతీయ జాతీయారోగ్యమును పాడుచేయువారి సంఖ్యకును లెక్కలేదు. "మనస్త్రీలును రాట్నములను విడిచి దానితోడనె తమను సత్యశౌచధర్మములను గూడ గోల్పోవుచున్నారు" అని ఆనంద కుమారస్వామిగారు వగచుచున్నారు. మన జాతీయ జీవనమున చేతితో చేయుపనులందు యంత్రమవతరించుటవలన మన పరిశ్రమలు కళావిహీనములై పోయినవి.

అయినను మనగృహాపరిశ్రమలు కొన్ని మారుమూల ప్రదేశములందు కొనయూపిరితో నిలిచియున్నవి. భారతీయులకళలు పాడుగోడలమధ్యను జీవచ్ఛవములై యున్నవి. మానవస్వభావము, జీవకళ, అందమును, ఆధ్యాత్మిక భావమును కొన్ని బొమ్మలందును, చిత్రవస్తువులందును జీవావశిష్టములై ప్రాచీన భారతీయ లలితకళా పరిణామ

శేషములై కనబడుచున్నవి. ఈ బొమ్మలును, చిత్రవస్తువులును దశహారోత్సవమునను, సంక్రాంతిపండుగలయందును వత్సరమునకు రెండు మాఱులైనను బయటకుదీసి మనయిండ్ల నలంకరించుచున్నాము. అంతవరకు నేమూలనో పడవైచియుంచినవాని నీవలకుదీసి బూజులు దులుపుదుము. మఱల ప్రాణము ప్రతిష్ఠింపబడి పునర్జన్మమునొందిన సంస్థలను గౌరవింపవలసిన యాదరముతో మనబాలికలు వానిని భరతవర్షపు దైవములు, దేవతలు, మహారాజులును, మహారాణులును, ఆర్యనాగరకతయు మఱల పునరుత్థానము జెందును. కొలువులు నిండును. రాజనగరులు శోభిల్లును. పట్టణములు ప్రజలతో నిండును. నానాజాతుల, వర్ణముల మానవులు, స్త్రీలు, పురుషులు, పంచముడు నాతనిభార్యయు, పశుపక్ష్యాదులు నచ్చట కనబడును. నానావర్ణములవారితో, వృత్తులతో, వర్తకులు, సౌధములు, మహలులు, గోపురములు, గృహపరిశ్రమలును గూడ నీ చిన్న చిత్రవస్తుజాలమున గనబడును. ఈ బొమ్మవస్తువులెల్ల నొకకాలమున నిజమగు నాగరకతయై యుండెడిదను తలంపు కలుగ గంట గడిపెట్టనివా డెవడు? ప్రాచీననాగరికత వాణిజ్యమునబడి పాశ్చాత్యుల బజారుల నలంకరించి ప్రసిద్ధిచెంది నేడు నశించిన హైందవ గృహపరిశ్రమల—లలితకళాచాతురియొక్క అవశిష్టములివి !!

మన ఆంధ్రదేశమందే లలితకళాపరిశ్రమల కాటపట్టులగు స్థలములు కొన్ని కలవు. అత్యంత మనోహరములును, ఉపయుక్తములునగు గృహపరిశ్రమలు కొన్ని కలవు. యంత్రసాహాయ్యమున చేయబడుచున్న వస్తువుల పోటీకివి యెట్లు తాళి నిలిచినవో ఆశ్చర్యముగనున్నది. లలితకళలయొక్క ముఖ్యలక్షణములగు మనోహరస్వభావమె వానిని కాపాడినది. నేడు వానిధరలు పూర్వముకన్నను పెరిగినందున నవి గొప్పవారికి నజరానాలిచ్చుటకుమాత్రమె యుపయోగింపబడుచున్నవి. విశాఖపట్నపుదంతపుబనులు, పనితనమునను, నైపుణ్యమునను చాల ఖ్యాతి నొందుచున్నవి. దంతపుపనినే కులవృత్తిగగల శిల్పి దంతముతో చేయలేని వస్తువే లేదన్న నతిశయోక్తి కాదు. గంజాముజిల్లాలోని పట్టుపరిశ్రమయు నాప్రాంతములందలి పట్టుసాలెనూలుపరిశ్రమయు ప్రశంసార్హములు. ఏలూరు, బళ్లారి, నైజాము దేశములలోని తివాచిపనులును కంబళి నేతలును నిలిచియున్నవి. ఒకప్పుడు మంచి రంగులుకల రత్నకంబళములకు చాల ప్రసిద్ధి జెందిన మీర్జాపురమున పరదేశపు చౌక రంగులు వచ్చి యాపరిశ్రమనె పాడుచేసినవి. మచిలీపట్టనమున జాల ప్రఖ్యాతి నొందిన కలంకారి యద్దకముల పరిశ్రమ కొనయూపిరితో నిలిచియున్నది. కలంకారియద్దకములదుప్పట్లు దశావతారములతో, బొబ్బిలికథలతో, చతురంగబలములతో, వింతబొమ్మలతో, మంచి రంగులతో నిప్పటికిని గానవచ్చుచున్నవి. కాని పూర్వము స్వదేశపు గుడ్డలపై నలదబడున విప్పుడు విదేశపు వానిపై నలదబడుచున్నవి. చంద్రగిరిప్రాంతములందు చందనపుకఱ్ఱలపైన చేయబడు చెక్కడపు బనులును, కొండపల్లి

లో తెల్లకొయ్యలపైన చెక్కబడు బొమ్మ సామానులును నేటికిని శిల్పకళానైపుణ్యమును ప్రదర్శించు చున్నవి. సింహాచల ప్రాంతము లందుండిన రాతిచెక్కడపు శిల్పము నశించి నదికాని దత్తమండలమందలి హంపీ నగర ప్రాంతపు చెక్కడముల మనోహర చిత్రశిల్ప ముమాత్ర మాశిల్పులసంతతిలోని కళాచాతు రిని కాపాడినది. చాళుక్య, చోళ, శిల్పముల విద్యాలాభము దేశమున నింకను కొంతనిలిచి యున్నది. లోహపరిశ్రమలు, శిల్పములు, అందుముఖ్యముగ కంచుపనులు మనదేశమున నిప్పటికిని బాగున్నవి. నెల్లూరనున్న అభ్రక పరిశ్రమయు, పలనాటి నేతపరిశ్రమయు, నితర గృహపరిశ్రమలును కొంతవఱకు మనకు దక్కినవి.

మనగృహపరిశ్రమల దీనచారిత్రమున కొక యుదాహరణమును చూడవచ్చును. కళ యనునది అనుకరణమని మరువకూడదు. అది సృష్టికి ప్రతిసృష్టి చేయును. కళలలో శిల్పకళ ముఖ్యముగ సృష్టిని స్ఫుటముగ కన్నులకు గట్టినట్లు ప్రదర్శించును. గృహపరిశ్రమలలో బొమ్మలపనులు శిల్పకళా ప్రధానములు. మన ఆంధ్రదేశమునను భరతఖండమున నెల్లెడలను ఖండాంతరములనుగూడ చిరకాలము నుండి కొండపల్లిబొమ్మలు చాల ప్రసిద్ధి జెందినవి ఈశిల్పకళాపరిణామమును చూచినచో జాతీయ కళలో కలుగుచున్న జాలిగొలుపు మార్పు తెలిసికొనగలము.

కొండపల్లి బెజవాడకు పదునొకండు మైళ్లదూరములో నొకకొండ దిగువనున్నది. చక్కని ప్రకృతి పరిస్థితులలో అడవికి చెంత కొండపల్లి జిల్లాకుపోవుదారి సుందరమైయాహ్లా దజనకముగ నుండును. పాడుపడిన రాతికోట గుమ్మమిప్పటికి నిలిచియున్నది. క్రొత్తగవచ్చిన వానికెయింత మనోహరమైన భావోద్రేకమును కలిగింపనచ్చటచిరకాలమునుండి నివసించుచు, శిల్పకళను కులవిద్యగ నభ్యసించినవారి మాన సములం దీపరిస్థితులు ప్రతిఫలించి వారి శిల్ప కళాచాతురికి వన్నెపెట్టిన వనుటలో వింత లేదు. అచ్చటి శిల్పకారులు, స్త్రీపురుషు లంద మైనవారు; సరళస్వభావులు; మంచిమర్యాద, అతిథిసత్కారము, మున్నగు ఉత్తమములగు ఆర్యగుణములను కలిగియున్నారు. వీరు మాన వుని చిటికెనవ్రేలికన్న చిన్నబొమ్మలను, చిన్న పిల్లవానియంత బొమ్మలనుగూడ చక్కగ చెక్కెదరు. వానికి తగినట్లు రంగును వేయు దురు. ఈ శిల్పులెంతో తెలివికలవారయ్యు, చొరవకల వర్తకులుకారు. అందువలన మన పట్టణముల నుండు వర్తకులు వీరిసరకులను జేరముచేసి మారుబేరమున కమ్ముచుందురు. వీరు ప్రాచీనపద్ధతులనేకాక అధునిక పద్ధతులను గూర్చిన శిల్పములను సైతముకోరిన చేయు చుందురు.

కొండపల్లి బొమ్మలలో రాజపుత్రమహా రాజు చక్కని పట్టపుటేనుగపై నంబారిలో కూర్చుండి యూరేగుచుండును. మావటీడు ఠీవిగ నంకుశము పుచ్చుకొని కూర్చుండును. పెద్దపట్టెవర్ధనములు, జరీనగిషీయు, నవరత్న ములు తాపిన యంబారియు, మనకుం గనబ డును. చతుర్విధవర్ణములవారును వారివారి

వేషములతో, కులవృత్తులతో "జాతీయము"లను చక్కని చిన్నబొమ్మలుగ మనకు గనబడుదురు. అందు స్త్రీ పురుషులును, ఆబాలగోపాలమును, గ్రామజీవనము మనకు ప్రదర్శింపబడును. ఇంతియుకాక ప్రాచీనార్యప్రభువుల కొలువుకూటములు, రచ్చలు, గోపురములు, ఊరేగింపులు, మేళములు, నగరులు మనశిల్పి చూపించును. భారతీయ నాగరకతయెల్ల కనబడును. పురాణపాత్రములు, దశావతారములు, కట్టడములు పశుపక్ష్యాదులును కన్నులకు గట్టినట్లుండును.

హిందూమహాయుగపు చారిత్రమేకాక మహమ్మదీయులకాలమునాటి హిందూదేశమును మనశిల్పి చిత్రించినాడు. క్షత్రియులెక్కిన మత్తేభములపైన హౌదాలలో సుల్తానులుహుక్కాపీల్చుచుకూర్చుండమావంతుడు తోలుచున్నాడు. వేశ్యాంగనలనృత్యములలో గడ్డములవారు తలలూపుచున్నారు. కొలువుకూటములందు తురకప్రభువులు కూర్చున్నారు. పాలకులు, హౌదాలు, పర్దాలు, చాందినీలు, మొగలాయినాగరికత జాతీయజీవనమున వ్యాపించినది.

కొన్నివత్సరముల తరువాత జహంగీరు కొలువుకూటమున మన పాశ్చాత్యప్రభువుల ప్రతినిధివచ్చి, నిలిచి, నజరానాలిచ్చి, సలాముచేయు టాదిగాగల దేశచరిత్ర, పరాసువారి కవాతులు, బ్రిటీషుపరిపాలన మున్నగు చరిత్రాంశములును బొమ్మలలో కనబడును. మన నాగరికత, ఆదర్శములు మారి, కళావిహీనములగు పరిస్థితులు దాపురించుటయు, నందు కనబడును. ఏనుగులపైనను, గుఱ్ఱములపైనను కొలువులలోను దేశీయపాలకులు కానరారు. వారికి బదులుగ పాశ్చాత్య స్త్రీ పురుషవిగ్రహములు కనబడును. బంగళాలు, కుర్చీలు, మున్నగుసామానులు, రైలుబండ్లు, విద్యుచ్ఛక్తియు వచ్చినవి. ఎల్లయెడలను దొరగారును, దొరసానియు గౌరవస్థానములలో కనబడుదురు. మిలిటరీ దండు, బ్యాండు, తాలూకాకచ్చేరీలు పోలీసువారు జైళ్లుకూడ ప్రదర్శింపబడుచున్నవి.

ఒక వింతదృశ్యముచూడుడు: ఒక కలాలీ తాడిచెట్టు నెక్కినాడు. వాని వెనుక నొక కుండ వ్రేలాడుచున్నది. క్రింద నొక స్త్రీయింకొక పురుషునికి తాటియాకు పాయిలో కల్లుపోయుచుండ నాపురుషుడు త్రాగుచున్నాడు. ఈసందర్భమును చూచుటకు నియమింపబడిన యుద్యోగికాబోలు కాకీరంగు దుస్తులతో నిలిచియున్నాడు. ఇంతియెకాదు; మన సంఘమునవచ్చిన మార్పులెల్ల కొండపల్లి శిల్పులు బొమ్మలలో చూపుచున్నను మనము గమనించుటలేదు!

కొనయూపిరితోనున్న భారతీయకళలను, పరిశ్రమలను కొంచెము ప్రోత్సహించి అభిమానించి పనిచేసినచో మఱల పునరుద్ధరింపబడి మన జాతీయార్థిక కళాసంపదలు వృద్ధిజెంది జాతీయజీవనమునకు తోడ్పడుననుటకు సందియము లేదు. సువర్ణభూమి యని పేరువడసి, అంగళ్లలో రత్నరాసు లమ్మబడి పాశ్చాత్యుల నాకర్షించిన భరతవర్షము నేడు పాడువడినది. పాడువడుటయేకాక జీర్ణించి మన

ప్రాచీన నగరములందలి యిండ్లగోడలు చౌడు రాలునట్లు చౌడు రాల్చుచున్నది. జాతీయ జీవమునకు తోడ్పడినకళలు, పరిశ్రమలు నశించినవి; నశించుచున్నవి. కులవిద్యలను కుల వృత్తులను నమ్ముకొనినవారిలో తినకూడును గట్టబట్టయు లేక మలమల మాడిపోయి తమ గృహములను, గ్రామములనువీడి విద్యాశూన్యములును కళావిహీనములు నునగుపనులయందు ను,కూలిపనులందును యంత్రశాలలందును పట్టణములలో పనిచేయుటకుపోయినారు; పోవుచున్నారు. ఇంకొకతరములో మనకులవిద్యలు, గృహపరిశ్రమలు, కళలును, సంపూర్ణముగ వ్యాపము లేకుండగ నాశనమగును. నేటిని భాగ్యుడు, "మాతాతగారు అగర్భశ్రీమంతుడట!" యని చెప్పుకొనినట్లే భారతీయుడు తానుకట్టినబట్టను, తినుతిండిని, వసించుగృహమును, చూచి "మాపూర్వులిట్టివానిని చక్కగచేయగలిగెడు వారట" యని చెప్పుకొనుచున్నాడు! ఇక గొన్నినాళ్లకు భారతీయుడు నిర్భాగ్యుడేకాక నిరాధారుడును, నిస్సారుడును కళావిహీనుడునై జాతీయత నేకోల్పోవునేమో యనికూడ తోచుచున్నది. ఎన్నడు స్వయంకృషి, ఆత్మవిశ్వాసము, ఆత్మగౌరవము నశించునో, నాడే, జాతీయవినాశమును కలుగుననుటకు సందియము లేదు. కళావిహీనమైన పరిశ్రమ, జాతీయజీవనమునే కళావిహీనముగచేయును. పాశ్చాత్యదేశములందువలెనే జాతీయ జీవనమునందలి కళ, కార్యాలయసౌధాంతరాళములందలి నిశ్శబ్దమునో, యంత్రశాలలయందలికలకలమునో అంతరించును.

కర్మార్థము

జంధ్యాల పాపయ్యశాస్త్రి గారు

ఏంచు మోహనమురళి వాయించి నాదు
మనసు మోహింపఁ జేసి నీమనసువచ్చు
పల నెల్లను జేయించుకొనుచు నుంటి
ఉ సేయుచునుంటినో యేను చేయు
ల కేమర్థమో గ్రహింపంగఁ జాల
పనులకు భిన్నభిన్నముగ జనులు
వ్యాఖ్య సేయుచుఁ గొందఱు పరమసూక్ష్మ
యు సౌందర్యమును నందుఁ గాంచుచుండి
ఁ గొందఱు నైరర్థ్య ఘృణిత భావ
ను దిలకించుచుండిరి, మోహవశత
నేన నాపనులకు నర్థ మెఱుఁగకున్న
జనులభిన్నార్థములకు నాశ్చర్యమేమి?
నీవ కర్మనియంతవు నీవ వాని
యర్థ మెఱుఁగుదు వద్దానియవసరమును
నాకు నిసుమంత లేదు నీనవమనోజ్ఞ
గాన మాలించుటకె మది కలవరించు
ననిశ మయ్యదె వినుచుచు మనసువచ్చు
పనులనెల్లను జేయించుకొనుము నాథ.

"పూఁదేన" నుండి.

చిన్న చిన్న విద్యుదుత్పన్న తేజఃపరికరములు

సి. వి. నరసింహం గారు, యల్. యమ్. యి.

మనయిళ్లలో ఎలెక్ట్రిక్ లైట్లు వుంచుకోవాలని మనకు వుద్దేశము కలిగింది. మనకు ఎలెక్ట్రికల్ జ్ఞానము శూన్యము; లేక యే మెట్రిక్యులేషన్ క్లాసువరకు ఫిజిక్సులో చెప్పినదియు తాలూకు ముక్కలు రెండో తెలుసును. ఇది మనకు చాలదు. మనమందరము పట్టణములలో లేము. మనము వున్నవి చిన్నచిన్న వూళ్లు. విద్యుచ్ఛక్తి యే చెన్నపట్టణం, బొంబాయి, కలకత్తా మున్నగు పెద్దస్థలములలోనో తయారుచేసి అమ్ముతురు. అప్పుడు మనయిండ్లు ఆస్థలములలో వున్నట్లయితే ఎలెక్ట్రిక్ దీపములు, పంకాలు వుంచుకోవచ్చును. చిన్న వూళ్లలో వున్నవాళ్లకు కావాలంటే, కొద్దిగా యే వెయ్యి, యెనిమిదివందలరూపాయీలో ఖర్చుపెట్టితే, వాళ్లు తమయిండ్లలో ఎలెక్ట్రిక్కు దీపాలు వుంచుకోడానికి పనికివచ్చు ఎలెక్ట్రిక్కు ప్లాంట్లు దొరుకును. ఇవి యిప్పుడు మన దేశములో పెద్దపెద్ద పట్టణములలోవున్న వర్తకులు తెప్పించి అమ్ముకున్నారు. వీటిని పనిచేయించుటకు, జాగ్రత్తపెట్టుటకు తగినంతజ్ఞానము అలవర్చుకోవడము అంత కష్టముగాదు.

మనము దేనినైనను కొనుక్కోవాలంటే దాని యొక్క పూర్తియైన సమాచారము తెలుసుకోవాలి. మన కవసరము లగు సామానులు తెలుపు కేటలాగులు కంపెనీలనుంచి తెప్పించుకోవచ్చును. అలాగే Electric యంత్రములు, వాటిపనిముట్లులు దొరుకు స్థలములనుంచి మనము కేటలాగులు తెప్పించుకొని, అవి చూస్తే వాటిలో కనబర్చేబొమ్మలు, పెద్దపెద్దవర్ణనలు చూచి, "ఇది యేమిటి నాయనా, మనమేమిటి యివి తెప్పించి పని చేయించుకోవడ మేమిటి" అని కొకమూల పారవేస్తాము. "మనకు నాలుగురూపాయిల కిరసనాయిలు నెలకు సరిపోతూవుంటే యేవెయ్యో, యెనిమిదివందలో ఖర్చుచేయుట మెందుకండీ" అని తోడివారు అంటురు. కాని మనము నిరుత్సాహపడ నవసరము లేదు.

మనము ముందుగా మనయింట్లో యెన్నిదీపాలు రోజూ వాడుక చేస్తామో లెక్క వేసుకోవాలి. అప్పుడు దానికి సరిపోయే plant తెప్పించుకొని జాగ్రత్తగా పనిచేయడానికి తగినంతమట్టుకు జ్ఞానము సమకుర్చుకొన్నట్లయితే మనకో రిక్క తీరుకుంది.

మనము యేదయిన కొనుక్కుంటున్నప్పుడు, యిన్ని సేరులు, గజాలు అని యేలాగ లెక్కలు పెట్టుకుంటున్నామో ఆలాగే Electric వస్తువులు కొనుక్కొనేటప్పుడూ లెక్కలువేసుకోవాలి. ఏసయిజు Electric lamp కావలెనంటే యింత Candle Power ది అని దానిపరిమాణము చెప్పవలెను. Candle Power (C. P.) విద్యుత్తే జస్సుయొక్క పరిమాణమయివున్నది. Candle Power శాస్త్రజ్ఞులచే నిర్ణయముచేయబడిన specific composition and dimensions గల కొవ్వొత్తి సాధారణముగా ఇచ్చు కాంతియొక్క పరిమాణము. మనము వాడుకచేయు గదులలో తగినంతవెలుతురు నిచ్చుటకు $\frac{1}{4}$ లేదా $\frac{1}{2}$ C. P. ప్రతిచదరపుటడుగుస్థలమునకును కావాలి. 16 అడుగులు పొడుగు 12 అడుగులు వెడల్పుగల గదియందు 16 × 12=192 చదరపుటడుగులు ఉన్నవిగనుక 192 × $\frac{1}{2}$=96

. P. ల నిచ్చు శక్తిగల lamps వుంచాలి. కాని ...మాను లుందుకొనే చిన్నగదులలో యింతకాంతి నిచ్చే ...పాలు అవసరము లేదు. కాబట్టి ప్రతినవరపుటదునువ ¼ C. P. కాంతినిచ్చే lamps వుంటే చాలును. ...నము lamps పెట్టుకోవలసిన స్థలాలు వైశాల్యమును, ...ది యేట్టిపనికి వాడుక చేయుచున్నది బాగా చూడ ...వాలి. ఆలాగ చెయ్యకపోతే మనకు సరిగా సరిపోయే ...lant ను నిర్ణయించడము చాలాకష్టం.

మన వంటయింట్లోను, భోజనాలగదిలోను, సామా ...లకొట్లులోను యెల్లప్పుడూ దీపాలు పెట్టుకోము. పని ...న్నప్పుడేతప్ప శక్కినసమయములలో మనము అక్క ...కి పోము. పంతుళ్లవారి ఆఫీసుగదులలో యెల్లప్పుడు ... మవసరము లేదుగాని, పడకగదిలోను, మేడమీదకు ...పు మెట్లపయినను దీపాలు రాత్రంతా కావాలి. ...ట్టివి బాగా ఆలోచించవలసిన అంశములు.

చిన్న వుదాహరణముగా వొక పెద్దవారియింటిని ...కొని చూదాము.

...ందువసారా	160 చ.అ.		32 C. P.	ఒకటి
...జనాలగది	192	,,	,,	మూడు
...స్వీరిచావడి	180	,,	32 C. P. 16 C. P.	ఒకటి రెండు
...రవాళ్లు ...వుకొనే	140	,,	,,	,,
...టగది	160	,,	,,	,,
...మానగది	160	,,	16 C. P.	మూడు
...లకొట్లు	100	,,	,,	ఒకటి
...కగది నం. 1	192	,,	52 C. P.	మూడు
,, 2	180	,,	32 C. P. 16 C. P.	రెండు ఒకటి
,, 3	160	,,	16 C P.	మూడు
,, 4	160	,,	,,	,,
...నాలగది	80	,,	32 C. P.	ఒకటి
...డ మెట్లు, ...మీద ...ందు ...సారా	130	,,	16 C. P.	రెండు

మొత్తం 720 C. P.

ఇంతమొత్తము C. P. ల (lamps) కావలసినప్పటికి అన్ని దీపాలు యెల్లప్పుడును వెలిగించి వుంచము గనుక, సాధారణముగా యింటులో ⅔ దీపములే మనకు కావలసినవిగా తీసుకోవాలి. అప్పుడు మనకు కావలసినది $\frac{720\times2}{3}$=480 C. P ల కన్న యెక్కువ గాదు.

ఇక మనం యేరకపు lamps వాడుక చేయవాలో ఆలోచించాలి. ఇప్పుడు సాధారణముగా వాడుకలో వున్నవి రెండురకములు lamps. ఒకటి half watt lamp రెండవది Matalic Filament lamp.

Lamp కు కావలసిన శక్తిని చెప్పవలసినప్పుడు C. P. కి యిన్ని watts అని చెప్పుట అలవాటు. Watt, lamp వెలుగుటకు కావలసిన శక్తి Matalic Filament lamp కు 1¼ watts ఒక C. P. కి కావాలి. మనం యీరకపు lamps ను వాడాలంటే 1¼ × 480=600watts. నిచ్చు plant కావలసి వుంటుంది.

కాని, మనకు యింతకన్న కొంచెము యెక్కువ బాగా పనిచేసేవీ, చాలాకాలము మనేవీ కావాలంటే కొంచెముఖర్చు అధికమవుతుంది అప్పుడు half-watt lamp వాడుక చెయ్యాలి. ఆలాగయితే ½ × 480=240 watts నిచ్చు plant కావలసి వుంటుంది.

ఈవ్రాస్తూన్నది అంతా Electrical శాస్త్ర జ్ఞానము లేనివాళ్లకి గనుక కొన్నిసంగతులు చెప్పాలి. అవి యేమిటంటే, Electrical శాస్త్రములో వాడుకచేసే కొన్నిమాటల అర్థాలు, వాటికి గల సంబంధం.


Watt. ఇది Electrical శక్తి (Energy) యొక్క పరిమాణము.

Ampere. ఇది Electrical శక్తియొక్క ప్రవాహము (Current) యొక్క పరిమాణము.

Volt. ఇది Electrical ప్రవాహముయొక్క ఒత్తిడి (Pressure) పరిమాణము.

Ohm. ఇది Electrical ప్రవాహపు పారుదలకు గలుగు అడ్డుదల (Resistence) యొక్క పరిమాణము.

భారతవీరుల స్మారకచిహ్నము




ఐరోపా మహాసంగ్రామమున కీర్తిశేషులైన ౪౮౪౩ భారత సైనికుల స్మారకచిహ్నమగు నీ నిర్మాణమును బర్కెన్‌హెడు ప్రభువుగారు బహిర్గతము చేసిరి. ఫ్రాంసు దేశమునందలి నోవాచేపల్లియం దిది యున్నది. ఈ నోవాచేపల్లి ఇంకను మరల బ్రిటిషువారికి మనుటకు కేవలము భారతీయ సైనికులే పోరాడిరి. వా రందఱి పేరులును గోడపై చెక్కబడి యున్నవి. విమానముపైనుండి తీసిన ఛాయాచిత్ర మిది.




బూటకపు గోవు

... చేయుటకై యీ గోవులను తయారుచేసి ప్రదర్శించుచుండుర



౯. బర్మా ఆయిలు కంపెనీ కిరసనాయిలు తొట్లు




గమన యంత్రము


విప్లవములో జరి... ను నూతన వ... వేదిక...

485

నెల్లూరు తుపాను




౫. పురమందిరము




౬. నెల్లూరు సినిమాహాలు

నెల్లూరు తుపాను



౫. పురమందిరము



౬. నెల్లూరు సినిమాహాలు

సాధారణముగా వాడుకలోనున్న Electric lampను చూస్తే యిందులో వెలుతురిచ్చేది యేదంటే ఒకవిధమైన తీగ. ఎప్పుడు దానిగుండా Electrical శక్తి పంపుదురో అప్పుడు దాని వేడిమిచేత తీగ white heatకు మారి వెలుతురిస్తుంది.



LAMP

ఈ filament (తీగ) ద్వారా Electric శక్తి పోవడానికి కొంత అడ్డుసల గలుగుచుండి. ఈ అడ్డుసల (Resistence) యొక్క పరిమితిని ohms చే నిర్ణయించుదురు. ఎప్పుడయితే మనము యొక్కన ఒత్తిడిని (Pressure-volts) తీగకు కలుగజేయుదుమో అప్పుడు మనము యొక్కన amperes ప్రవాహమును తీగయందు గలుగుచున్న అడ్డును త్రోసికొనిపోవుటకు పంపగలము. ఈమూడు పరిమాణములను "Ohm's Law" అను శాస్త్రనిబంధన ననుసరించియే యుండును. ఇయ్యది యేకముఖప్రవాహములకు (Direct Current) బాగుగా వర్తించును.

ఒత్తిడి(volts)=అడ్డుసల(ohms) × ప్రవాహము (amperes.)

పైన మనము చూచిన lamp యొక్క తీగయందు Electric ప్రవాహము పారుటకు కలుగుచున్న అడ్డుసల 1000 ohms ను, తీగ మనకు కావలసినంత వెలుతురు నిచ్చుటకు సరిపోవు ప్రవాహము $\frac{1}{5}$ampere ను అయినప్పుడు, ప్రవాహపు రుసల బాగా వుండాలంటే మనకు తీగలో ప్రవహించు ప్రవాహమునకు గల ఒత్తిడి—

ఒత్తిడి (volts) = 1000 ohms (అడ్డుసల) × $\frac{1}{5}$ampere (ప్రవాహము)

=200 అయివున్నది.

మాటకు మనము 100 volts (ఒత్తిడి) ప్రవాహము lamp కు వాడినప్పుడు—

ఒత్తిడి 100 =1000 అడ్డుసల × ? ప్రవాహము = $\frac{1}{10}$ ampere ప్రవాహము.

ఇది ఆతీగను యెఱ్ఱగా మార్చుట తప్ప వెలుతురును యేమాత్రమును యివ్వజాలదు. 100 volts కు బదులుగా 500 volts ని కలుగజేసినచో అప్పుడు తీగ ద్వారా ప్రవహించు ప్రవాహము—

500 volts=1000 ohms× ? amps.= $\frac{1}{2}$ ampere.

ఇంతశక్తిగల Electric ప్రవాహమును మనము పంపినప్పుడు తీగను కరగించివేసి పాడుచేయును, అనగా తీగలబెట్టివేయును. కనుక మనము ప్రతిlighting circuit యందును సర్వకాలములందు Electric Currentయొక్క pressure యేకరీతిగా (constant) వుంచుట ముఖ్యమయినపని. ఇటుల చేయుట కష్టమైనపని గాదు. ఇది యేలాగు చేయుదమో "Switch Boardes and Regulating Devices"ను గూర్చి వ్రాసినప్పుడు తెలుపబడును.

Electrical Energy పరిమాణము Watts.

Watts = volts × amperes.

కాన మనము పైన వుదాహరణముగా తీసుకున్న lamp యొక్క Consumption = 200 × $\frac{1}{5}$=40 watts.

40 watts Electrical Enengy యీ lamp కు కావలెనుగాన దీనిని 40 watts lamp అని వాడుదురు.

మనము ఒక్కటి జ్ఞాపకముకోవాలి. అది యేమిటంటే 40 watts = 10 volts × 4 Amperes అయిన కావచ్చును, లేదా 20 volts × 2 amperes కావచ్చును. మనము అన్నిటికన్న యెక్కువ జాగ్రత్తగా చూడవలసినది యేమంటే, lampలు చాలాకాలము పనిచేయాలంటే lampలు తయారుచేసేవారు ! యే resistenceన్ను, voltageన్ని గల current ను వాడుకచేయుమనిరో అలాగే వుండేటటుల చూడాలి.

ఈవ్యాసకర్త యీచిన్నవ్యాసమున పెద్దపెద్ద శాస్త్రచర్చలు చేయుటకు తలుచుకోలేదు. కాని ఒక మాట మాత్రము చెప్ప తలచుకొనెను. మామూలు యిళ్లలో వాడుకచేయు lighting plants కు యీక్రింద కనపరచిన voltages వాడుకచేయుడము ఆచారము.

600 watts వరకు 25 volts ను, 600 watts గాని అంతకు పైబడినట్టిగాని వాటికి 50 volts ను అయివున్నది.

పైన వ్రాసినదాని నంతను బోధపరుచుకున్న వారు తమయింటిలో electric lights పెట్టుకోవలచి నప్పుడు యేపరిమాణము యంత్రము, దానిసామగ్రి కావలెనో కనుక్కొనడానికి వీలవుతుంది. తమకు ప్రస్తుతము సరిపోవు పరిమాణము యంత్రమునే తీసుకొనక, ముందు రొక్కన lamps మున్నగునవి వుపయోగించుకొన వీలవుటకుకూడా చూడాలి.

ఈక్రింద యేయే (Electrical) సామాను యెంతయెంతశక్తిని తీసుకొనునో వ్రాయబడెను.

దూలములకు తగిలించే పంకాలు	60 watts
బల్లపై వుంచుకొను పంకాలు	40 watts
½ H. P. మోటారుచేసనడుపబడుపంపులు	600 watts
1 H. P. మోటారులు	1200 watts

ఇట్టివి యేవయినను ముందుముందు వాడు టకు వీలుగా నుండుటకుగాను మనము మన plant కొంచెము మనకు ప్రస్తుతము కావలసినదానికి వీటినిగొన్నిటి కలుపుకోవలెను. సాధారణముగా వనము యెక్కడో చీకటికొట్లలోను, గొడాములలోను తప్ప యెప్పుడూ పగటిపూట lamps వాడుక చేయముగాన మన plant పగటిపూట వ్యవసాయము చేయువారలకు వారి యీ నూతనాందోళనదినముల వ్యవసాయపు పనిముట్లకుకూడ వుపయోగించవచ్చును

సత్కవి స్మరణ

యస్. వి. రాఘవయ్యంగారు, బి.ఏ., బి.ఇ.డి.

కవుల నెల్లర ప్రశ్నింప గడగుచుండు
వారు నామాటలకు మారు పల్కుచుండ
నా వెడగు ప్రశ్నలకు చిరునవ్వు నవ్వి
పెదవి గదపక మౌనివై పొదలుదీవు.
డుగుచుంటిని పలుమారు లడుగుచున్న
వనిధానంపుశాబ్దికజ్ఞానమేరు
రతటంబుల కించిదర్థంబు నేని
ప్పి కరగతస్వంబు గావింప వకట!
క్ప్రతీచిపాథోనిధుల్ పరిఘవోలె
రుగిరి చుట్టుముట్టి నిర్మింపబడియె
రికాపు లహర్ని శాపతులు గాగ
ర్వతాగ్రము దివిని రాపాడుచుండ

పాతుగా నుండు గాదె రసాతలంబు
కాలపాశంబులన్ బిగ్గ గట్టువడుట
మర్త్యులకు గానరాదు; పెన్మాయలీల.
ఆత్మపరమాత్మభేదంబు లవనిజనుల
భేదమోదవిభేదసంకీర్ణ జన్య
భావపరికీర్ణగతుల సంబంధసమితి
వ్రాసె నీవిశాలోన్నతఫాలతలము.

కాళి కాపరరూప! సత్కవికలాప!
స్వీయభక్తి, స్వకీయసహాయయుక్తి,
సహజపాండితి, స్వవిమర్శశక్తి గల్గి
వివిధదేశజనంబుల వినుతి గొంటి.

481

మనోనాశనము

భాగవతుల దక్షిణామూర్తి శాస్త్రి గారు

[వెనుకటిసంచిక తరువాయి]

"బ్రహ్మచర్య మహింసాం చాపరిగ్రహం చ సత్యం చ యత్నేన హే రక్షతో హే రక్షతో హే రక్షత" యను శ్రుతి యమములనే విధించుచున్నది. కొన్నియెడల (౧) అహింస, (౨) సత్యము, (౩) అస్తేయము, (౪) బ్రహ్మచర్యము, (౫) దయ, (౬) ఆర్జవము, (౭) క్షమ, (౮) ధృతి, (౯) మితాహారము, (౧౦) శౌచము-అను నీదశకము యమములనియు, (౧) తపస్సు, (౨) సంతోషము, (౩) ఆస్తిక్యము, (౪) దానము, (౫) ఈశ్వరపూజనము, (౬) సిద్ధాంతశ్రవణము, (౭) హ్రీ, (౮) మతి, (౯) జపము, (౧౦) వ్రతము-అను నీదశకము నియమములనియు వ్యవహరింపఁబడెను. దయ యనఁగా మనోవాక్కాయకర్మలచే సర్వభూతములయెడఁ దనవలెఁ జూచు ననుగ్రహము గలిగియుండుట. ఆర్జవమనఁగా నిష్టులయెడ, ననిష్టులయెడఁ గల్గు ప్రవృత్తియందుఁగాని, నివృత్తియందుఁగాని మనోవాక్కాయకర్మముల కేకరూపము. ధృతియనఁగా నర్థహానియందును, నిష్టజనవియోగ, అనిష్టజనప్రాప్తియందును హార్షోద్వేగములఁ జెందకుండుట. ఆస్తిక్యమనఁగా వేదోక్త ధర్మాధర్మములయందలి విశ్వాసము. దానము న్యాయార్జితధనాదుల శ్రద్ధాభక్తులతో యోగ్యతగల పాత్రయందుంచుట యని తెలియునది.— వేదాన్తార్థవిచారము సిద్ధాంతశ్రవణము.

మితాహారము యోగయుక్తున కత్యంతశ్రేయోదాయకము. భగవద్గీతలందు,

శ్లో. "యుక్తాహార విహారస్య యుక్తచేష్టస్య కర్మసు,
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా."
—అ. ౬, శ్లో. ౧౭.

అని చెప్పఁబడియె.

ఆసనము లనేకములు. అందు పద్మాసన సిద్ధాసనములు సుప్రసిద్ధములు. వీనిలోఁ బద్మాసనము గృహస్థుల కనురూపము; సిద్ధాసనము తదితరస్వీకార్యము.

(౧) పద్మాసనము: ఎడమతొడపైఁ గుడిపాదమును, కుడితొడపై నెడమపాదమును వేసికొని, హస్తముల రెండుపాదములపై వెల్లికల నుంచవలయును.

(మతాంతరము) ఎడమతొడపై కుడిపాదమును, కుడితొడపై నెడమపాదమును నుంచి, వెనుకనుండి కుడిచేత నెడమతొడపైనున్న కుడికాలి బొటనవ్రేలిని, ఎడమచేత కుడితొడపయినున్న యెడమకాలి బొటనవ్రేలినిఁ బట్టుకొనవలెను. శరీరము స్థిరముగా నుంచి నాసాగ్రమున దృష్టిని నిల్పుట యవసరము. ఈద్వితీయము పద్మాసనమున విశేషములు. పద్మాసనము సర్వరోగహరము.

(౨) సిద్ధాసనము: ఎడమకాలి మడిమ మూలాధారమునను, కుడికాలి మడిమను లింగస్థానమునను నుంచి, శిరమును, మెడను, భుజములనుఁ జక్కఁగా నిక్కించవలెను. ఇందు భ్రూమధ్యమున దృష్టి నిలుపుట పెద్దల సంప్రదాయము. ఇంద్రియ నిగ్రహము, శరీరపటుత్వము, చిత్తనైర్మల్యము దీనివలన సంఘటిల్లును. (మతాంతరము) లింగముపై నెడమ మడిమ నుంచి దానిపైఁ గుడిమడిమ నుంచవలెను. ఇందు నాసాగ్రముననే దృష్టి నిలుపుట పెద్దలకు సమ్మతము. దీనినే వజ్రాసనమనియు, ముక్తాసనమనియు, గుప్తాసనమనియు వ్యవహరింతురు. సకలాసనములలో నిది యుత్కృష్టతమమైనదిగా యోగులు పరిగణింతురు. ఆసనసిద్ధి కలుగఁగనే శీతోష్ణములు, మానావమానములు, సుఖదుఃఖములు యోగి నెదుర్కొనఁజాలవు. ఇట్లు ప్రాణస్పందనిరోధమునకై ప్రప్రథమమున యమనియమముల దృఢముగ నభ్యసించి, తగిన

యున్న ప్రదేశమున, సముద్రమునకన్న నెత్తైనపర్వతాగ్రములందు, లోహాదిపదార్థముల సంపర్కము లేని గుహాలయందును, అగ్నిజలాదులు లేని మనోనుకూలమైన వివిక్తప్రదేశములందును కుశాజినచేలంబుల నుత్తరోత్తరముగఁ బఱచి, పద్మాసనమునఁ గాని, సిద్ధాసనమునఁ గాని, మఱియొక యనుకూలాసనమునఁ గాని యుపవేశించి ప్రణవాదులను గురూపదిష్టమార్గమున జపించుచు భ్రూమధ్యమున దృష్టిని నిలిపి యాత్మానుసంధానముఁ జేయవలెను. ఈయభిప్రాయమే భగవద్గీతలందుఁ జెప్పంబడెను:

శ్లో. "ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః,
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరం.
తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః,
ఉపవిశ్యాసనే యుంజ్యా ద్యోగ మాత్మవిశుద్ధయే.
సమం కాయశిరోగ్రీవం ధారయ న్నచలం స్థిరః,
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్.
ప్రశాన్తాత్మా విగతభీ ర్బ్రహ్మచారివ్రతే స్థితః,
మనః సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః.
—భగ. అ. ౬, శ్లో. ౧౦-౧౪.

మఱియు,

"వివిక్తదేశే చ సుఖాసనస్థ
శ్శుచి స్సమగ్రీవశిరశ్శరీరః,
సమే శుచౌ శర్కరవహ్నివాలుకా
వివర్జితే శబ్దజలాశ్రయాదిభిః."

అను శ్రుతియు నీయభిప్రాయమునే సువ్యక్తీకరించుచున్నది. తమోర్థి యగుటఁ బట్టి యోగయుక్తుఁ డుత్తరాభిముఖుండైయుండుట మేలు. వశ్యకర్మయందుఁ బూర్వాభిముఖంబుగను, మారణకర్మయందు దక్షిణాభిముఖంబుగను, అర్థార్థిపశ్చిమాభిముఖంబుగను కూర్చుండవలసియుండును. శ్వేతకంబళచేలాదులు శాంతికరంబులు గావున మేలు. నీలాసనమున నాభిచారికమును, రక్తాసనమున వశ్యాదికమును జరిపెదరు. చిత్రాసనము సర్వార్థసాధకము. కావున నదియైనను మేలే. యోగసంప్రదాయానుసారముగ యమాదులయర్థము పైనిఁ దెలుపఁబడెను. ఇచ్చట జ్ఞానసంప్రదాయానుసారముగ నర్థ మవసరమైనను యమాదులలక్షణములు సమగ్రముగాఁ దెలియుట నిరుపయోగము కాదని ప్రస్తావనవశమున నిందు వానియర్థములు వివరింపఁబడును.

యమములు

(౧) ఆత్మ సర్వగతము, అచ్ఛేద్యము, అశోష్యము, అక్లేద్యము, అదాహ్యము. కావున సకలభూతభౌతిక పదార్థములను గ్రాహ్యము కాదను నిరంతరజ్ఞానము "అహింస".

(౨) పరబ్రహ్మము సత్యము, తదితరములగు అనాత్మపదార్థములెల్ల ననృతము లను దృఢజ్ఞానము "సత్యము". పరబ్రహ్మము సత్య మనఁగా దేశకాలవస్తు పరిచ్ఛిన్నము గాక యబాధ్యమగు రూపము కలది.

(౩) ఆత్మయం దనాత్మలగు నహంకారాదులు దేహాంతము లనెడి బుద్ధితో వ్యవహరింపమి "యస్తేయము."

(౪) బ్రహ్మాత్మైక్యానుసంధానమున మనసు చరించుట "బ్రహ్మచర్యము".

(౫) మనోవాక్కాయములచేత సకలభూతములను నాత్మ రక్షింపఁ గోరుట "దయ."

(౬) పుత్రమిత్రకళత్రశత్రుమధ్యస్థాదులయెడను, సాధువులయెడను, దుష్టులయెడను, నాత్మయందును నెపుడు నేకరూపముగ సమబుద్ధితో నుండుట "ఆర్జవము."

(౭) మనోవాక్కాయములచేతం బీడ గలిగినపుడు చిత్తవిక్షేపము లేమి "క్షమ."

(౮) దేహాదివ్యతిరిక్తము నాత్మ నే నేయను దృఢబుద్ధి "ధృతి".

(౯) మితాహారలక్షణములో విలక్షణత్వము లేదు.

(౧౦) దేహ మత్యంత మలినము; ఆవశ్యము శీర్ణ్యము.

"స్థానా ద్బీజా దుపష్టంభా న్నిష్యందా న్నిధనాదపి;
కాయమాధేయశౌచత్వా త్పండితా హ్యశుచిం విదుః."

అను ప్రాచీనసన్మతోక్తిఁబట్టి దేహ మశుచి. జననీజనకులశుక్లశోణితములవలన నుత్పన్నమై, మలమూత్రాసృఙ్మాంస మేదోమజ్జాదిసకలమలనిధానమగు తల్లి కుక్షినుండి, వాని సారమునఁ బెరిగి, సకలమలములు సర్వదా స్రవించుచుండ

శిక్షణమున శుద్ధిచేయకున్న నాక్షణమునసే సకలమల దుర్గంధ బీభత్సంబై, ప్రాణవియోగానంతరమునఁ గాల్చినను, నేలం బాఁతినను, నెట్లు చేసినను సర్వదుర్గంధము నుద్గారించు కాయము శుచి గాక శుచి యెట్లగును? దేహోపాధికమగు చైతన్య మత్యంత నిర్మలము. దేహాత్మల వివేకజ్ఞానము లేకపోవుటయే యశౌచము, మైల. దేహాత్మల వివేకజ్ఞానము "శౌచము". జ్ఞానశౌచమును నిరసించి కేవలబాహ్యశౌచమునఁ బోవువాఁడు బంగారమును విడిచిపెట్టి బొంతిం జేకొను మూఢునియట్లు మిక్కిలి శోచ్యుఁడు.

నియమములు

(౧) తపస్సు: నే నెవ్వండను? ఏల ఈసంసారము నాకు సంభవించెను? మోక్ష మెట్లు కల్గును? అనువిషయములను గురించి చిత్త మేకాగ్రముఁ జేసి యాలోచించుటయే తపస్సు. కావుననే,

"మనసశ్చేంద్రియాణాం చ
హ్యైకాగ్ర్యం పరమం తపః,
తజ్జ్యాయ సర్వధర్మేభ్యః
స ధర్మః పరమో మతః."

అను సన్నుతోక్తి యింద్రియమనంబుల యేకాగ్రతయె సర్వధర్మములలో నుత్తమమగు తపస్సని తెలుపుచున్నది.

(౨) సంతోషము: బ్రహ్మాదిసకలలోకగతభోగములయెడవిరక్తుండగువానికిఁ బరమాత్మయందుఁగల్గు ప్రేమ.

(౩) ఆస్తిక్యము: (విశేషము లేదు).

(౪) దానము: మాయామయములై, నిస్సారములై, పరిణామవిరసములైన సకలభోగములఁ ద్యజించి నిత్యముగు స్వాత్మానందముఁ బొందుట.

(౫) ఈశ్వరపూజనము: రాగద్వేషాది దోషదూషితము కాని హృదయమును, సనృతాదులచే దుష్టము కాని వాక్కును, హింసాదులు లేని మేనును కలిగియుండుట.

తక్కిన నియమముల లక్షణముల విశేషము లేదు.

ఆహార నియమము: కల్లు మందు మొదలగు మదకరద్రవ్యముల ననుభవించుటచే శ్వాసప్రశ్వాసములు దీర్ఘముగను, మెల్లఁగను నచ్చుటయేకాక మనస్సు అన్యథా వర్తించుట కల్గును. కావున నాహారవిధానము నన సరించి ప్రాణస్పందనమును, చిత్తస్పందనమును నిగుడుచుండుట స్పష్టము. అత్యాహారము సకలరోగ మూలనిదానము. ఒడలిబరువు, నొప్పులు, ఏపని చేయలేకుండుట, మొదలగులక్షణములు కల్గును. ప్రాణస్పంద మెక్కువగును దానిచే విరేచన మెక్కుడగును. దానిచే సర్వానర్థము లే కాక మరణముగూడ సంఘటిల్లును. అధికముగ జలము ద్రోలుట యట్టి యనర్థమునకు కారణము. కావున నత్యశనము మానవలెను. ఆహారమును సంపూర్ణముగ త్యజించుటవలన బాధ లనేకము లున్నవి. మేని బడలిక అరుచి, ఆయాసము, తంద్ర, నేత్రదౌర్బల్యము, బలక్షయము ఇత్యాదులు ముప్పులు వాటిల్లును. అట్లే సంపూర్ణ జలవిసర్జనచే బధిరత్వము, రక్తక్షయము సంభవించును కావుననే కృష్ణభగవానుఁ డిట్లు చెప్పియున్నాఁడు:

"నాత్యశ్నతస్తు యోగోఽస్తి
న చైకాంత మనశ్నతః." అని.

కావున మితాహారము యోగయుక్తునకు ముఖ్యము. ఆహారము తగ్గించుటచే విరేచనము తగ్గును. దానివలన నాఁకలియుం దాహముతగ్గుటయేకాక ప్రాణస్పందనము శీర్ణించును. కావున దీర్ఘాయువునకుఁ బాత్రుఁడగును విశేషముగనుపవాసములఁ జేయుము, నొకపూఁటమాత్రము భుజించుము, బ్రహ్మచర్యవ్రతముఁ బూనియున్న వితంతు ర్వకలగు స్త్రీలు చిరకాల జీవినులై యుండుట ఈక్షే ములో సుప్రసిద్ధమేకదా! కొందఱు పురుషు లేకవార వ్రతదీక్షఁబూని ప్రతిదినమొకమారుమాత్రము భుజించుచు వారు దీర్ఘాయుష్మంతులై యారోగ్యభాగ్యముఁ గలి విలసిల్లుచుండుట నిత్యము మనము చూచుచున్నాము రాత్రులకంటెఁ బగలే విరేచన మెక్కుడగును. కావు నే కొందఱు దివాన్నమును బరిత్యజించి రాత్రుల సేవి తురు. అట్టినిత్యనక్తంభోజులును దీర్ఘాయుష్మంతులగు సుప్రసిద్ధమే! శీతకాలమునఁ బగళ్లయందు విరేచనమ ముఖ్యముగా నుండును. కావున కార్తికమాసమునంద నక్తంభోజనము మనవారు వ్రతముగా స్వీకరింతురు. ఆహారముఁ దగ్గించుటచే దేహము సన్నగిల్లును. దానిచే విరేచనము తగ్గును. అంతట నింద్రియములు వశ్యము లగు. దాన జేసి జ్ఞానశక్తి విస్తరిల్లును. బుద్ధదేవుఁడు నలుప

నము లుపవసించి బుద్ధోత్పన్నుం బడసెనని చెప్పుదురు. స్తు నలువదిదినంబులు జలములనైనం గ్రోలక నిరాహార తముఁ బూనెనని చెప్పుదురు. ప్రాచీనులు మాసోప సములు, పక్షోపవాసములు, త్రిరాత్రోపవాసములు, న్ద్రిచాంద్రాయణాదులు జరిపి జ్ఞాననిష్ఠం జేరినట్లు కు గ్రంథములు ఘోషించుచున్నవి. కావునఁ దిండి తులకంటె నిరాహారులే బాధ మెక్కుడు పొందునట్లు యును.ఆహారము బొత్తిగ లేకున్నయెడ దుర్బలులగు ట్టివారికి దేహస్థితియే సంశయాస్పదం బగును.కావున తాహారము వలసియుండును.

మనకుక్షిని నాల్గుభాగములుగ విభాగించి, అందు డుపాళ్లాహారముచేతను,ఒకపాలుద్రవముచేతను నింపి, లినపాలు వాయుసంచారార్థముపదలుటమితాహారమ గును. ఈనియమము గృహస్థులకు చెల్లును. తదితరు కపాళ్లాహారము, ఒకపాలు ద్రవము, మిగిలినపాళ్లు యుసంచారార్థమును వదలఁదగినదియని పెద్దలు చెప్పు న్నారు. విమరేచనము తగ్గినకొలఁది తృప్తిపొందలు సించును. అవి నాశనము నొందినకొలఁది విమరేచనము సించును. కావున యోగయుక్త క్రమాభ్యాసము నన్నమును విడిచి జీవింప యత్నింపవలయు.

అంగారక్షారమందు (Carbonic Acid) అం వాయువు (Carbon) ౧-కి ప్రాణాధారవాయువు ygen) ౨.౬౬ చొప్పున నుండును. భుజింపఁబడు ర్థములలోని యంగారవాయువు నిశ్వాసవాయువుగ కిఁ జనునట్టి ప్రాణాధారవాయువుతోఁ గలిసి కోశముల (Lungs) నుండియు, రోమకూపముల యు వెలుపలికి వచ్చునట్టి యంగారక్షారముగ నేర్ప భోజనపదార్థముల లోనం బ్రాణాధారవాయువు గ మున్నయెడ నందలి యంగారవాయువును నం రముగ మార్చుటకై బాహ్యవాయువునుండి నిశ్వా ముగ నెక్కువగ ప్రాణాధారవాయువును గొన ండును. దానంజేసి ప్రాణస్పంద మెక్కువగును. కుండుటకై యెక్కుడుగఁ బ్రాణాధారవాయు దార్థములనే భుజింపవలెను.

వరిబియ్యమున నంగారవాయువు ౧-కి		౧.౦౦౧ చా.
యవలు (Barley)	,,	.౯౧ ,,
గోధుమలందు	,,	.౯౮ ,,
క్షీరములందు	,,	.౫౨౨ ,,
మాంసమందు	,,	.౪౦౯ ,,

ప్రాణాధారవాయు వున్నట్లు ఆధునికపదార్థ తత్త్వశో ధకులు గనిపెట్టియున్నారు. ప్రాణాధారవాయువు మిక్కిలి తక్కువగ నుండుటఁబట్టి మాంసము యోగయు క్తునకు యుక్తాహారము కాదని స్పష్టము. కేవలము మాం సము భుజించి జీవించు శార్దూలము బోనులోనున్నను బాహ్యవాయువునుండి ప్రాణాధారవాయువు నెక్కు డుగఁ గీల్చుకొనుటకై సంచారముచే శ్వాసప్రశ్వాసలసం దశి కలుగ నటునిటు తిరుగుచుండును. ఇట్లే కేవలమాంస భుక్కులగు నితరజంతువులు నైతము తలుచుగ బాహ్య వాయువులోఁ దిరుగుచుండును. దీనివలన శాల్యాద్యన్న ములు దినువానికంటె నెక్కుడుగ మాంసాశనుండు శ్వాసప్రశ్వాసలు తలుచుగునటుల బాహ్యవాయువులోఁ బాటుపడవలయునని తేలుచున్నది. అట్టిమాంసాశను నకుం బ్రాణస్పంద మెక్కుడగునుగదా! దానంజేసి చిత్త స్పందనము విస్తరించును. విమరేచన మతిశయించును. సత్త్వహానియు, శీఘ్రమరణము నైతము రావచ్చును. కావున యోగయుక్తునకు మాంసము నిషిద్ధము. మఱియు శరీర మందలి రక్తప్రవాహవేగోద్దీపకములగు నాహారములచే నాసనస్థైర్యాదులకు విఘ్నమెుదవును. ఆహారపదార్థము లలో లవణపదార్థము (Nitrogen) హెచ్చుగ నున్న కొలఁది దేహగతరక్తప్రవాహము వడిఁగెందును. లవణవా యువు తక్కువైనకొలఁది చిత్తవిశ్రాంతియుఁ, దన్మూల మునఁ బ్రాణస్పంద నిరోధనమును, సమాధ్యుచితావస్థ యు నెక్కువగును.

౧౦౦౦ వంతుల మాంసమందు		౩౭.౬౨	చా.
,,	గోధుమలందు	౨౧.౪౯	,,
,,	వరిబియ్యమందు	౧౮.౦౦	,,
,,	ఆవుపాలయందు	౫.౨౦	,,
,,	గాడిదపాలయందు	౨.౬౩	,,
,,	మనుబాలయందు	౧.౭౫	,,

లవణవాయు వుండునని యాధునికులు కనిపెట్టియున్నా రు. లవణవాయు వెక్కుడుండుటఁబట్టియు మాంసము

చిత్తనిరోధము వలనను వానికి భక్షణార్హముకాదని స్పష్టముగ దీనివలన నైనను తెలియనగును. లవణవాయువు మిక్కిలి తక్కువగుటం బట్టియే కేవలక్షీరాశనులగు పిల్లలు పెద్దలవలె సుఖనిద్రం జెందరు. అట్లనే యోగి సమాధిం గూడను. లవణవాయువు మిక్కిలి తక్కువగ నుండుటం బట్టి చనుబాలును, గాడిదపాలును యోగికి ముఖ్యాహారములుగం దోఁచునుగాని మాంసమువలెనే యీ రెండు తెగలపాలును ననేక యోగశక్తులను బోఁగొట్టుటయేకాక భోగాసక్తిం జెందించి యోగవిఘ్నముం గూర్చును. చిత్తవిశ్రాంతిసాధకములై సమాధ్యుచితావస్థను గలిగింపం జాలినవి యావుపాలు. గోక్షీరములు ధర్మశాస్త్రకర్తలచేతను నాయుర్వేద ప్రవర్తకులచేతను, భోగులచేతను, బండితులచేతనుం బామరులచేతను గొనియాడంబడినవి. కాముకులకును నిష్కాముకులకును సరిగా నుపకరించునవి గోక్షీరములు. ప్రాణాధారవాయువు తక్కువగ నున్నను లవణవాయువు సూక్ష్మముగ నుండుటంబట్టి గోక్షీరము చిత్తవిశ్రాంతి కారకము. యోగయుక్తున కుపభోజ్యపదార్థములు: ఆవుపాలు, వరిబియ్యము, యవలు, గోధుమలు, చక్కెర, వెన్న, తియ్యని పెరుఁగు, దుంపలు, తియ్యనిపండ్లు, సత్తుపిండి, గలిజేరాకు, చక్రవర్తికూర, పొట్లకాయలు, పెసలు, తేనె, చిలుకకూర.

ఇందు పెసలు, తేనె, దుంపలు, ఫలములు యోగకరాహారములు గావని కొందఱి పెద్దలమతము. మీఁగడలేని పెరుఁగును, పాలును యోగకరాహారములు. కావున యోగయుక్తు మీఁగడ మానందగును. యోగకరాహారములెల్ల బ్రాణస్పందమును దగ్గించును గావున నాయుర్వృద్ధికరములును, బలారోగ్యప్రదములు నునై యుండును. అట్టివెల్ల సాత్వికాహారములు.

"ఆయుస్సత్త్వబలారోగ్య
సుఖప్రీతి వివర్ధనాః,
రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా
ఆహారా స్సాత్త్వికప్రియాః."

అని శ్రీకృష్ణభగవానులు సాత్వికాహార లక్షణమును దెల్పిరి. రసభరితములై, చమురుగలిగి, స్థిరములైనవై, యింపైనవై, యాయుర్వృద్ధికరములైనవి సాత్వికాహారములు.

మఱియు యోగయుక్తు విమర్శన మెక్కువ చేసి సత్త్వహాని నొందించు పదార్థములను విసర్జింపవలయు. అట్టి పదార్థములలో మాంసము ప్రధానము. ఉద్భిజ్జ పదార్థములను మాత్రము భుజించువాఁడు ౧౦౦౦ గ్రేనుల యెత్తు బలమును బోనాడు కాలములో మాంసాశనుఁడు ౨౩౬౪ గ్రేనుల యెత్తుగల బలమును బోనాడుననియు, నుభయపదార్థములను సేవించువాఁడు ౧౮౮౫ గ్రేనులయెత్తుబలమును బోనాడుననియుం గొంఱుకనిపెట్టియున్నారు. మనోనిరోధము కావలసియుండు గణితశాస్త్రజ్ఞులు, గ్రంథకర్తలు, చిత్రకారులు మొదలగు వారికే మాంసాశన మావశ్యకమని చెప్పఁబడియుండ యోగయుక్తు విషయ మింత చర్చయేల? మాంసమువంటివే మత్స్యములు. మదకరద్రవ్యములగు మద్యము మొదలగువాని సేవవలన విమర్శనము తగ్గునుగాని తెలివి మందగించును. ఆరోగ్యము చెడును. చిత్తస్థైర్యమునకు హాని గల్గును. కావున నెల్ల వారికి నింద్యములు. ఇట్లే యోగయుక్తు రాజస తామసాహారవిసర్జన మొనరింపవలెను.

"కట్వమ్లలవణాత్యుష్ణతీక్ష్ణరూక్షవిదాహినః,
ఆహారా రాజస స్యేష్టా దుఃఖశోకామయప్రదాః."

అని భగవద్గీతలలో రాజసాహారలక్షణము తెలుపఁబడెను. మిక్కిలి చేఁదుగలవియు, మిక్కిలి పుల్లనివియు, అతి లవణములును, మిక్కిలి వేఁడిగలవియు, మిక్కిలి వికారము గలవియు, చమురులేనివియు, విశేషదాహము గలిగించునవియునగు నాహారములు రాజసములు. కాని షడ్రసములలో నొకదానిమాత్రము సేవించుట రోగనిదానము గనుక షడ్రసములు కొంచెముకొంచెముగా సేవింపఁదగు. మఱియు,

"యాతయామం గతరసం
పూతి పర్యుషితంచ యత్,
ఉచ్ఛిష్ట మపి చామేధ్యం
భోజనం తామసప్రియమ్."

—భగ. ౧౭-వ అధ్యా. శ్లో. ౧౦.

కొంచెము పక్వమైనవి, రసవిహీనములైనవి, దుర్వాసనాయుతములు, పూర్వదినమున వండఁబడినవి, యెంగిలివి, నపరిశుద్ధములును తామసాహారములు.

A I

లు { ౧ నేరేడుపండుతోఁగాని
౨ బెల్లపుసారాయితోఁగాని
౩ ఇప్పపువ్వుతోఁగాని
౪ అన్నపుసారాయితోఁగాని } చేరి, పాము కాటువలెఁ జంపును:

A II

లు { ౫ ముల్లంగి
౬ తెలికపిండి
౭ నూనె
౮ ఆవ
౯ దుంపలు
౧౦ వెలఁగపండు
౧౧ నిమ్మపండు
౧౨ పనస
౧౩ దబ్బపండు
౧౪ రేగు
౧౫ చెరుకుముక్క
౧౬ దానిమ్మపండు
౧౭ మారేడుపండు } తోఁ కలిపి సేవించిన చెవుడు, గ్రుడ్డితనము, మూఁగతనము, వివర్ణత్వము మొదలగు ననర్థములు కల్గును.

A III

లు { ౧. బెల్లము
౨. పెసలు
౩. మత్స్యము
౪. మాంసము } వీనితోఁ జేర్చి సేవించిన కుష్ఠరోగ ముద్భవించును.

A IV

౧. ఆకుకూర
౨. అరఁటిపండు
౩. పులగము
౪. చింతకాయ
౫. తరవాణి
౬. కుమ్మ్రశాకము
౭. పెరుఁగు
౮. ఉలవలు
౯. లవణము
౧౦. మామిడిపండు
౧౧. కొబ్బరి
౧౨. ఇండుపకాయ
౧౩. పులిచెంచెలాకు
౧౪. సోమెంతకూర
౧౫. వల్లీఫలము (అనఁగా: తీవలవలనఁ బుట్టిన దోసకాయ, గుమ్మడికాయ మొదలగునవి.)

వీనితోఁ బాలుచేరి యారోగ్యమును చెరుపును.

అట్లే

B.

౧. నిమ్మపండు
౨. వేఁడినీళ్లు
౩. ముల్లంగి
౪. సోమెంతకూర
౫. పులిచెంచెలాకు } వీనితోఁ దేనె కలిపి యనుభవించుట రోగకారణము.

C.

౧. తాటిపండు
౨. పెరుఁగు
౩. మజ్జిగ
౪. క్షీరములు } వీనిని అరఁటిపండుతోఁ జేర్చి సేవించిన, వ్యాధి పుట్టును.

D.

౧. క్షీరములు
౨. పెరుఁగు
౩. మినుములు
౪. తేనె
౫. నెయ్యి } వీనితోఁ నిమ్మపండు సేవించిన రోగ ముత్పత్తిల్లును.

ఇట్లు పదార్థములను తద్విరుద్ధములగువానితోఁగాని, వానికంటె పూర్వోత్తర సన్నిహితకాలములనుగాని భుజింపరాదు. మఱియు కొన్నిపదార్థములు వస్తుమేళనమున విషతుల్యములు గాకున్నను కర్మవిరుద్ధంబులై యట్టివగును నెయ్యిగాని, తేనెగాని కంచుపాత్రలో పదిదినములుంపఁబడినను, వెచ్చపెట్టఁబడినను, వేఁడివస్తువులతోఁ గలిసినను విషతుల్యం బగును. అట్లే యల్లముపైచి వండినకామంచికూరయు, నువ్వులుపైచి వండినబచ్చలికూరయు విషసమంబగును. ఇట్లే కొన్ని యారోగ్యవిరుద్ధంబులై వికటించును. కావుననే నేతిని, తేనెను, సమముగాఁ బుచ్చుకొనరాదు. అట్లే నీరును, తేనెను సమముగాఁగల్పిన విషసదృశంబగు. రెండు చమురు దినుసులుగాని, తేనెయు చమురుఁగాని, చమురును జలమునుగాని

(ముఖ్యముగా సంతరిక్షోదకము) సమభాగములుగఁ జేర్చిన విషప్రాయములు. అట్టినిరుద్ధాహారములను యోగయుక్తుఁ డవశ్యము విసర్జింపవలెను. ఆహారనియమము వసననిద్రాచేష్టల కుపలక్షణము. కావున వానిఁగూర్చి కూడఁ జర్చింప నవసరము.

వస్త్రము

ఉష్ణవాహిములు గాని వెల్ల (Non-Conductors of Heat) యోగయుక్తునకు గ్రహింపయోగ్యములు. కావున నార, పట్టు, నూలు, అజినము, కుశలు మొదలగు వానిని సేవింపవలెను. ఉష్ణవాహినులు విషరేచనము నెక్కువచేయును. కాలినదియు, చెదలు కొట్టినదియు, మాసినదియు, ఎలుకలు కొట్టినదియు గోవు, మహిషము మొదలగు జంతువులచే నములఁబడినదియు నగు చేలము గ్రహింపరాదు. మఱియు తడిబట్టఁగట్టఁ జనదు. దానిచే నారోగ్యము భ్రంశమగుటయేకాక విషరేచన మతిశయిల్లును. సంధితవస్త్రములు (అనఁగాఁ గుట్టఁబడిన యంగీలు మొదలగునవి) ధారణయోగ్యములు కానేరవు. శ్వేతవస్త్ర ముచితమైనది. కాషాయాంబరము సన్న్యాసులకు విధివిహితము. ఎల్లవారికి నీలవసన మతినింద్యము. కాముకులు విరహశాంతికై యుపయోగింతురు. రక్తవస్త్రము యుద్ధకర్మప్రయాణములకు క్షత్రియులకు, నాభిచారికాదులఁ జేయువారికి నుచితము. రక్తవస్త్రము వేడిచేయునని చరకులు పల్కిరి. కావునఁ బిపాసాదుల వృద్ధినొందించును గనుక యోగయుక్తునకు విసర్జనీయము. గృహస్థున కనిమిడిమూరల దోవతి యుండుట శ్రేయమని నియమము గలదు కాని యది యథాయోగ్యమను దానికి నుపలక్షణమని పెద్దలు పఠింతురు.

బ్రహ్మచారులకును, యతులకును కౌపీనము విధివిహితము.

నిద్ర

సకలప్రాణులకును నిద్ర ధాతువైషమ్యమును మాన్పి పరిశ్రమఖేదమును వారించి శరీరదార్ఢ్యమునకు హేతువగు. పరిశ్రమఖిన్నంబగు బుద్ధికి విశ్రాంతిమూలమున వికాసముఁ జేకూర్చును. వేయేల? యోగికి సమాధివలెం బామరునకు నిద్ర సకలవిషముల సుఖావహమై యుండును. నిద్రయుఁ జిత్తస్పందలయంబునందు సమాధివంటిదే. నిద్రను కలుఁగఁ జేయు కారణములే సమాధికి ననుకూలములై యుండును. క్షీరాహారము శిశువులకు నిద్రాధిక్యముఁ జేయు. యోగులకు సమాధి కలుగఁజేయును. నిద్ర ప్రాయికముగా రాత్రులయందే యావహిల్లును. సాయంసమయము మొదలు దేహమున రక్తప్రవాహవేగము మందగించును. లవణవాయువు (Nitrogen) తక్కువగనున్న వస్తువులను దినుటచే యోగులకు సమాధి, అస్మదాదులకు నిద్ర సంభవించును. యోగికి నాసనస్థైర్యము దేహమున రక్తప్రవాహపు వసిని, నాడీవేగమును మట్టుపఱచును.

శబ్దాదివిషయసంపర్కము లేని తావులు, సమయములు యోగి కనువులు. చిత్తసంయమమునకు రాత్రియే యనుకూలకాలము.

పగలెల్ల దేహేంద్రియాదులు వ్యవహరించి, కడుబడలి, రాత్రి నిద్ర నపేక్షించును. అట్లే యోగికి ప్రాణధారణాదులచే నవయవములు శ్రమఁజెంది నిద్రకంటె విలక్షణంబైన సమాధి చేకూరును. బాహ్యవాయుస్థితమగు నుష్ణత్వముతోఁ దుల్యముగ శరీరమందలి కాఁక యున్నయెడల నాడీవేగము తగ్గుటవలన నిద్ర పెద్దయుఁ బ్రోద్దుండును. నిద్రకు వేరొక కారణము గలదని శరీరతత్త్వశోధకులు చెప్పుదురు. ఆహారము జీర్ణమై సంపూర్ణముగా రక్తరూపము నొందకయున్న పదార్థవికారములు మెదడు మూలముగా దేహగతరక్తప్రవాహములోఁ జొప్పుటఁబట్టి నిద్ర సంభవించును. కావుననే యోగయుక్తు నిరాహారుండై యుండఁదగునను నియమము కలిగెను. నిద్రకుం గారణములగు దేహగతరక్తప్రవాహవేగశాంతియు, తన్మూలకమగు నాడీవేగలయమును, శబ్దాదివిషయసంపర్కాభావమును, దేహేంద్రియాదులశ్రమమును సమాధిసంప్రాప్తికిని కారణమని దీనివలన స్పష్టము. అయినను నిద్రయు, సమాధియు నొక్కటిమాత్రము కావు. వానికిఁ బ్రబలభేదములు పెక్కులు గలవు. నిద్రావస్థలోఁ బ్రబలమగు నజ్ఞాన ముండును. సమాధి విజ్ఞానదీప్తము. గాఢనిద్రం గూడినవాని మేను నిలువక వ్రాలును. సమాధియుక్తుం డేకాసనమున నొక్కతీరున భాసిల్లు. నిద్రితునకు శ్వాసప్రశ్వాసలు నిడుపులై నిగుడును. సమాహితునకు శ్వాస

ప్రశ్వాసలు లయమగును. నిద్రలోనం గన్నులు మూఁతపడును. సమాధిలో నేత్రములు ప్రాయికముగ నర్ధోన్మీలితములై యుండును. కొన్నియెడలం బూర్ణవికసితములై యుండును. అట్టియెడ జాగ్రదవస్థలోవలె రెప్పపాటు కలుగదు. మఱికొన్నియెడలఁ బూర్ణనిమీలితములై యుండును. సుప్తోత్థితునికన్నులు తెఱుచుగ నెఱ్ఱబారియుండును. సమాధినుండి యుత్థితుఁడైనవాని నేత్రములు పుండరీకంబులట్లు ప్రకాశించును. ఇట్టిభేదములు పెక్కులు గలవు. మఱియు నిద్ర శుద్ధతమోరూపము; సమాధిశుద్ధసత్త్వస్వరూపము. కావున సమాధిసుఖాబ్ధి నోలలాడ నిచ్ఛగించుయోగికి నిద్ర విసర్జనీయమే యగు. కాని నిద్రను సంపూర్ణముగ మానరాదు. అందువలన నారోగ్యభంగము గలిగి యారోగ్యము భ్రంశమగును. మఱియు నిద్ర నొక్కమారుగ మానుట యశక్యముగదా! సత్త్వసేవ వలసిన నది క్రమముగా నశించును. ఆహారనియమాదులు సత్త్వసేవయొక్క స్వరూపములు. పురుషులకైదారు గంటలకాలము, స్త్రీలకు నాఱేడుగంటలకాలము నిద్ర యవసరమని యాయుర్వేదశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు.

కావున యోగయుక్తు రాత్రి మొదటి పదిగడియలకాలము యోగాభ్యాసమును సలుపుచు, తర్వాత పదిగడియలకాలము శయనించి, మిగిలిన పదిగడియల కాలము ధ్యానాదులచే గడపవలయును.

స్నానము

దేహగత రక్తప్రవాహమును శీఘ్రము చేయును గావున నుష్ణోదకస్నానము యోగయుక్తునకు రోగార్తుండైయుండునప్పుడు తక్కఁ బనికిరాదు. అతిశీతలజలస్నానము రోగకారణం బగుటచేతఁ బనికిరాదు. రాత్రి వల్లఁ జలువ నదుల శీతగుణం బెక్కుడగుటంబట్టి ప్రాతఃకాలమున నదీస్నానము యోగయుక్తునకు సరిపడదు. తెల్లవారువేళ శీతలవాయు సంచార మెసంగుచుండును కావున నట్టిసమయము స్నానయోగ్యము కాదు. కాబట్టి సూర్యోదయకాలమున కూపోదకమున స్నానమాచరింపఁదగును. ఇట్టినియమము మంచుపడుతావులందును, శీతకాలమందును ముఖ్యము. తదితరకాలములందుఁ బ్రొద్దుటివేళ నదీస్నానమున నష్టములేదు. ఉష్ణదేశములందును, వేసవికాలమందును సూర్యోదయకాలమునకుం బూర్వము సైతము స్నానము చేయవచ్చును.

లఘువులై, నిర్మలములై, యతిశీతలములును, నుష్ణములును గాని జలములు స్నానయోగ్యములు. నిరంతరము యోగాభ్యాసమున మునుగువారికిం బ్రాతఃకాలమున మాత్రమే స్నానము వలయుననియు, తదితరకాలములందుఁ గూడదనియుఁ జెప్పెదరు. ప్రాతర్మధ్యాహ్నసాయంకాలములందు మూఁడువేళల స్నానమాచరింపఁదగునని కొందరు చెప్పెదరు. యోగయుక్తు గృహస్థుండగుట సంభవించెనేని ప్రాతఃకాలమునను, మధ్యాహ్నమునను స్నానమాచరింపఁదగు. తదితరులు మూఁడువేళలను సూర్యుఁ డుండుకాలమున స్నానమాచరింపఁదగు. మృజ్జలాదులచే దేహమాలిన్యము పోఁదగినంతకాలముకంటె నెక్కువసేపు యోగయుక్తు నానఁగాదు.

విహారాదులు

యోజనము అనఁగా నాలుగుక్రోసులదూరముకంటె నెక్కువగా తీర్థయాత్రాదులనిమిత్తము యోగయుక్తునకు సంచారము కూడదు. అట్టిసంచారమైనను మిక్కిలిశీతలముగాఁ గాని, మిక్కిలియుష్ణముగాఁగాని యుండనియెడలనే జరుపవలెను. ప్రారబ్ధబలంబున నత్యుష్ణాతిశీతలదేశములందు యోగి సంచరించుట సంభవించెనేని యాచ్ఛాదనాదుల స్వీకరింపవలెను. మిక్కిలి బరువు మోయుట, శవవహనము, శవస్పర్శనము, మలనిరోధము, మూత్రనిరోధము, పగటినిద్ర, రాత్రి మితితప్పి మేల్కొనియుండుట మొదలగువానిని మానవలెను.

పైనిఁ జెప్పిన చొప్పున యుక్తాహారవిహారాదులు గలిగి యాసనజయంబుఁ బొందినవాఁడు ప్రాణాయామము నభ్యసింప నర్హుఁ డగును. మిక్కిలి యాఁకలిఁగొని భుజించిన పిదప నేతి సన్నిహితకాలమందు ప్రాణాయామము భయహేతువు. పురుషసంయోగముగల స్త్రీలకు గర్భధారణాది రూపములగు నంతరాయములు బహుళముగా నుండును గావున ప్రాణాయామాభ్యాసము చేయఁజనదు.

పన్నా

(చరిత్రాత్మకము)

కొత్త జగ్గయ్య చౌదరిగారు

(వైమకటిపంచిక తరువాయి)

సీ. చలువపన్నీటను స్నానంబు గావించి కస్తూరిగంధమ్ము కలయఁ బూసి
భవ్యహరిద్రార్ద్ర వస్త్రమ్ములను దాల్చి నుదుట కుంకుమబొట్టుఁ బదిలపఱచి
అరిమూరనికురు లజ్జాలుముడి వైచి గళసీమ సుమమాలికను ధరించి
పరిమళద్రవ్యసంభరితసౌవర్ణపాత్రము నొకమృదులకరమునఁ బట్టి
పడుకటింట నలరుసెజ్జఁ బవ్వళించు-పతిని సేవింపఁ జను నూత్నవధువువోలె
సంతసముతోడ నచ్చి యాసాధ్వి భర్తృ-చితికి మున్మారు సంప్రదక్షిణ మొనర్చి.

సీ. కప్రకస్తూరికా గంధాక్షతలతోడ నాత్మేశ్వరునిచితి నర్చఁ జేసి
భూసురాళి జపించు పూజ్యమంత్రాళిపైఁ జిత్తంబు లగ్నంబుఁ జేసి నిలిచి
తనరాకకై నిరీక్షణఁ జేయునని పతి త్వరితమ్ముగాఁ జనఁ దమకపడుచు
కొమరు నేనియు భ్రాంతిఁ గొని వెనుచూడక చిఱునవ్వు మోమునఁ జెంగలింప
విచలితసముజ్జ్వలోద్భటాభీలనిశిత-శిఖిశిఖావళి సంభృతాశేషభీష
ణాలవాలచితిం దోల నధివసించి-భర్తతో నామె ప్రకృతిగర్భమునఁ గలసె.

చ. పదపడి కొన్నినాళ్లకల పార్థివచంద్రకుమారు మారుగా
ముదమున రాజ్యమున్ సలుపు ముష్కరుఁడౌ 'వనవీర' సింహుఁ డే
యదనున నైన బాలకుని హత్యనొనర్చి ధరాధిపాలనా
పదవిని సంగ్రహించుటకు భావమునన్ దలపోయు నెప్పుడున్.

క. 'పన్నా' యీసంగతిఁ దా-విన్నమొదల్ రాజపుత్త్రి విడువక సతమున్
వెన్నానుకొనుచుఁ గాలము-కన్నైన మూయకుండఁ గడపుచునుండెన్.

క. "అనోటానోటం"బడి-నానాఁటికి గప్పమనియె నయవంచకుఁడౌ
వాని దురాలోచనములు-కానన్ దహాతహానుజెందుఁ గడు 'పన్న' మదిన్.

ఉ. "కంచెయె చేనుమ్రింగుటకుఁగా దలపోయ నిఁ కెవ్వ రేమి గా
వించఁగఁజాలువారు? వనవీరుఁడు బాలునిపై దయారసం
బించుకయైన లేక వధియించఁగ నెంచె, బ్రపంచవృత్తముల్
గాంచఁగ లేరుగా, యెవరుఁగాని విచిత్రతరంబు లౌటచేన్!

ఉ. బాలున కెంతమాత్రము నపాయము గల్గఁగనీయ బొందిలోఁ
గాలి గలంతె కాల మనఁగానె విశంకితయై మహానల
జ్వాలలఁ జిక్కి ప్రాణములఁ బాసెను దేవి; కుమారు నిప్పు డే
లీలను బ్రోతు! నీకులమలీమసచిత్తుని బారినుండి, హా!"

క. అనియిటు పలుపలువిధములఁ బెనువనటన్ దూలితూలి ప్రేమాస్పదుఁడౌ
తనతనయుని ప్రాణములని-వనితామణి యొసఁగ నెంచె 'వనవీరు'నకున్.

మ. మన మారీతిని రాయిఁ జేసికొని భామారత్న మెట్టులో
దినముల్ పుచ్చుచునుండఁగా నొకనిశీథిన్ శస్త్రసన్నద్ధుఁడై
వనవీరుం డదయామయాత్ముఁడయి భూపాలాత్మజున్ ద్రుంపఁగాఁ
జను దేరన్ దమకించుచో ప్పెటఁగి యోజల్ మాని వేవేగమే.

తే. తన తనూభవు నుడుపు లాధరణీవిభుని-సుతునకు నొసంగి, వాని దుస్తులను దనకు
మారున కలంకరించి, నమ్మకము గల్గు-బంటునొక్కని బిలిచి యిప్పగిది నుడివె.

క. "ఈ రాచకుమారుని సం హారముఁ గావింపఁ గ్రూరుఁడౌ వనవీరుం
డీరాత్రి సగము గడవఁగఁ-జేరెడు పూర్వంబె యిటకుఁ జిన్నికుమారున్.

క. పరు లెఱుఁగరానిగతి స-త్వరముగ నీకోటనుండి దాఁటించుటకై
స్థిరచిత్తుండవు గమ్మా-మఱువఁడు నీ మే లతండు మనఁగల్గినచోన్.

తే. పండ్లగంపను నే నిందె పదిల పఱచి-యుంటి నీకూన నందులో నుంచి డాఁచి
కోటఁదాఁటించి పొలిమేరబైట నుండు-మరుగుదెంచెద నేను సత్వరితముగ నె."

క. సేవకుఁడైనను వాఁ డతి-పావనగుణుఁడౌట మారుపలుకాడక ధా
త్రీవిభుసుతు దాఁటించెను-ఏవారలకంటఁ బడఁగనీయక కోటన్.

క. కొన్నినిమేషంబులు చనఁ-'బన్నా' చెంగటికి వచ్చి 'వనవీరుం' "డెం
దున్నాఁడు రాకుమారుఁడు-గ్రన్నన వచియింపు?" మనుఁడు కాంతామణి తాన్.

క. గడగడగడ వణఁకుచు, "ని-ప్పుడె నిదురింపంగఁ జనియె భూమీశున కా
బుడుతనితో నీరాతిరి-గడవం గల కర్జ మేమిగల"దని నొడువన్.

క. "పని గలదు—నాకు మార్వలి-కిన నినుఁ ద్రుంచెదను; వాని నీటఁదగింపన్
జనుదెంచినాఁడ నెచ్చట-నునిచితి?" వన నేమిచేయనోడక మరలన్.

ఉ. "అన్నము పున్నముల్ దెలియనట్టిఁడు, స్వప్నమునందునైన నీ
కెన్నఁ డమంగళంబు, కరుణింపఁగఁ జాలినవాఁడు, తిన్నఁగాఁ
గన్నుల విప్పనట్టి పసిగాయను వానిని జంప నేటి క
భ్యున్నతిఁ గోరఁగాఁ దగిన పూరుషసింహమ! రాజచంద్రమా!!"

క. అని పలుపలు తెఱఁగుల నక-రుణముగ బ్రతిమాలుదాని రూక్షేక్షణ వీ
క్షణములఁ జూచుచు "బాలునిఁ-గనపఱపుము వేగ"ననుచుఁ గరవాలంబున్.

క. జళిపించి పైకి దుముకన్-దలపోయుచునుండ వాఁడు, తరుణీమణి త
న్నిలయమునందున నిద్రా-కలన సుఖంబున్న తనదు గారాబుసుతున్.

చ. కర మిడి చూపి యేమిపలుకన్ మదిపోవకయుండ నాతఁడే
ధరణిపునందనుం డని మొదల్ దలపోసి దురాత్ముఁ డంత నా
చిఱుతని కంఠమున్ జిదిమి శీఘ్రగతిన్ జనెఁ దత్ప్రదర్శనం
బరయఁగ నోడి 'పన్న' యమితార్తిని వ్రాలె నిలాతలంబునన్.

తే. నోరెఱుంగని కన్న కుమారకునకు-స్వయముగాఁ గల్గఁజేసిన చావుఁ గూర్చి
యెటుల శోకింపవలయునో యెఱుఁగరామి-నెట్టి మెత్తినచందాన వెలఁదిమిన్న.

ఉ. మిన్నును గాఁగిలించు, భువిమీఁదను వ్రాలు, విశేషమేమియో
కన్నటు లేచి భ్రాంతయగు, గాదిలిపుత్త్రుని శవమ్ముఁ జూచు న
న్నన్న యటంచుఁ బల్కు, మఱియంతనె కాదని నోరునొక్కు నా
పన్నమనోతిరేకమునఁ "బన్న" నిమీలితనేత్రయుగ్మయై.

తే. కడుపుమంటకు లోలోన నుడికి యుడికి-కొంతతడవునకు మదిని గుదుటఁబఱచి
విగతజీవుని పుత్త్రుని మొగము నొక్క-మారు వీక్షించి రాచకుమారుఁ జేరె.

చ. జనవిభుఁ గూర్చి పుత్త్రుఁడు విషజ్వరభారమునన్ హతాత్ముఁగాఁ
దనువుఁ దొఱంగె నంచు నయథార్థపువార్తను జాటి 'పన్న' నం
దనుని శ్మశానమం పెను యథావిధిఁ గర్మలఁ దీర్చ రాసుతుం
డనుకొని సంతసించుచు దురాత్ముకు నట్టులె నమ్మి రెల్లరున్.

క. లావుగల మగలు లేమినిఁ-గైవసమొనరించుకొనియెఁ గష్టచరిత్రుం
డా వనవీరుఁడు రాజ్య-శ్రీవైభవమంతయున్ విశేషముదమునన్.

క. ఈరీతి నిచటనుండఁగ-ఘోరాటవులందు భిల్లకుంజరుల జతన్
జేరిచి పెంచుచునుండెను-నారీమణి 'పన్న' రాజనందనునిఁదగన్.

చ. అటఁగల భిల్లనాయకుల కందఱికిన్ గడుఁ దేటతెల్లమా
నటు వచియింప భూవిభునియాత్మజు కష్టచరిత్రమెల్ల నా
కుటిలశిరోజ, వారలును గూర్మి చెలంగఁగ రాచపట్టి న
చ్చటఁ బెనుపంగ నీకొనిరి, సజ్జను లుండని తావు లుండునే?

తే. క్రమముగాఁ బెద్దవాఁడయి రాచకొమరుఁ-డభ్యసించెను శస్త్రమర్యాదలెల్ల
భిల్లనాయక సన్నిధిన్; బేర్మిఁ దన్నుఁ-'బన్న' విద్యావివేకసంపన్నుఁ జేయ.

తే. తా నొనర్చినవిధముచే ధరణివిభుని-తనయుఁడు వనమ్ములందునఁ దనరుచుంట
సతని క్షేమాభిరతులైన యవనిపతుల-కందఱకు వార్త లంపె నాయతివ మిన్న.

ఉ. ఈవిధమంతయున్ దెలిసి యెంతయు సమ్మదమంది బాలుస్త్రీ
యావచనాభిలాషులగు యూథపురాధిపుఁ డాదిగల్గు తో
డీవిభులెల్లఁ గాంచిరి వనీతలమందునఁ జొచ్చి యందు సౌ
ఖ్యావహలీల నుండెడు నృపాత్మజుఁ గన్నులకర్వులిఱఁగన్.

క. కనుఁగొని 'పన్నా' గావిం-చిన త్యాగముఁగూర్చి హృదయసీమలయందున్
ఘనసంతోషముఁ బెనఁగొనఁ-గొనియాడిరి వార లాపెగుణసంపదలన్.

క. కాలవిలంబన మొనరుప-నేలా? యని తలఁచి వారలెల్లరు నిశితా
భీలాస్త్రంబులఁ గొని లయ-కాలురవలె నొక్కమారుగా 'వనవీరున్'.

క. తునుమఁగ వెడలిరి వారల-వెనువెంటనె రాజసుతుఁడు, భిల్లులు, సేనల్,
వనితారత్నము పన్నా-యును నడచుచుఁ బోవుచుండి రుద్ధతిమెఱయన్.

క. చని చిత్తూరుపురంబున-వనవీరునిఁజంపి, పిదప వైభవమలరన్
మనుజాధీశ్వరు తనయుని-జననాథునిఁజేసి రఖిలజనములు పొగడన్.

ఉ. అమ్మనుజేశనందనుఁ డయాచితరాజ్యఫలోదయమ్మునన్
సమ్ముదితాంతరాత్ముఁడయి, సాధ్విని పన్నను గొల్వ సింహపీ
ఠమ్మును డిగ్గి యాపెను హుటాహుటిఁ డాయఁగవచ్చి పాదప
ద్మమ్ముల వ్రాలి భక్తిమెయిఁ డానిటు పల్కెఁ గృతజ్ఞతామతిన్.

మ. "నను రక్షింపఁగ నెన్నికష్టములకైనన్ జింతఁగైకొక నీ
కు నితాంతప్రమదంబుగూర్చెడి సుతున్ గోల్పోయియున్ ధీరవై

వనసంచారమొనర్చి స్వీయసుఖముఁ వర్జించి నన్నింతవా
నిని గావించితివమ్మ! నీదుఋణముఁ నే నేగతిఁ దీర్తునో?

చ. ఎఱుఁగను దల్లిదండ్రుల నొకించుక యే నెటువంటివారొ నా
చిఱుతేఁడనంబునందె దివిఁ జేరుట వారలు; నాఁటినుండి నీ
పరమకృపారసంబునఁ బ్రవర్ధిలినాఁడను; నీ శ్రమంబు నే
మఱువఁగలాఁడనే జనని! మామకజీవములున్న యంతకున్.

ఉ. నా యనువారు లేనితరుణంబున దుష్టుఁడు నాదుప్రాణముల్
దీయఁ దలంపడంగనె మదిన్ గడు స్థైర్యముఁబూని నాకునై
స్వీయకుమారు స్వచ్ఛతమజీవములన్ బలియిచ్చి, నన్నుఁ బ్రే
మాయతబుద్ధి సాఁకిన మహాగుణశాలిని, నీకు మ్రొక్కెదన్.

తే. ప్రాణములకన్నఁ దీపగు నాత్మభవుని-ప్రాణములొసంగి పరులఁ గాపాడు తెగువ
నీక చెల్లెను; మఱి నాకలోకమందు-నైన నిట్టిరు గల్గ రోయమ్మ! నిజము.

సీ. వనవీరునకు రాజతనయుఁ డీతఁడె యని-ప్రేమంపుసుతునిఁ జూపించునపుడు
ముకుపచ్చలారని ముద్దుకుమారుని-శిరము నాక్రూరుండు నఱకునపుడు
ఇల్లువాకిలిఁ బాసి యిహసౌఖ్యముల రోసి-గిరిగుహాంతరములఁ దిరుగునపుడు
వేళ కన్నము లేక వేసారివేసారి-క్షుత్పిపాసలచేత స్రుక్కునపుడు
హృదయముఁ బ్రిదులనీయక ధైర్యుఁ బూని-యష్టకష్టమ్ములకుఁ దల నప్పగించి
నన్ను రక్షించితివి తల్లి, యెన్నిజన్మ-ములకు నీఋణ మేఁ దీర్పఁగలుగువాఁడ!

సీ. అఖిలభూతమ్ముల కాధారభూతురా-లగుచు వెలుంగు నేయాదిశక్తి
మన "చిత్తోడ్గడమును" మమతతోడుతఁ బరి-పాలించుచుండు నేభవ్యమాత
తాతముత్తాతలతరతరంబులనుండి యిలువేల్పుగాఁ గొల్తు మేసుసాధ్వి
నమలచారిత్రాత్ము లగునట్టు లీవంశ-జులఁ బ్రోచుచుండు నేసుభగమూర్తి
నామహామాత (శ్రీ) చండికామతల్లి-యవతరించెను నీరూపమంది; కాని
యెడల నీత్యాగగుణ మింక నెవరికైనఁ-గలుగ నేర్చునె? మఱి మమ్ముఁ గావఁగలరె?

చ. "పరధరణీశ సంతతులపాల్పడనీయక గాచి రెండరెం
డఱో మన రాజ్యలక్ష్మిని స్వధర్మముఁబాయక తొల్లి; యందు నె
వ్వరును ద్వదీయదివ్యపదపద్మపరాగముతో సమంబుగా
రరయఁగ; నట్టి నీదు మహిమాతిశయంబు గణింప నేర్తునే?

చ. తెలియక యింతకాలము సుధీగుణభూషణ, నిన్ను దాసిగాఁ
బలికిన మూఢు వంగడము వారలు నీదు మహత్త్వసంపదన్
దెలిసి మముల్ దరింపఁగల దేవ్యవతారమటంచు నిప్డు లోఁ
దలఁచుచు నున్నవారలు; యథార్థము దాపఁగ నేరి శక్యమౌ.

క. స్వార్థత్యాగముచేతఁ, బ-రార్థాభావమ్ముచేత, ననులినగుణసం
వర్ధనముచేత నీప్రత్యర్థులచేనైన నతుల-నందెదు తల్లీ!

క. నినుఁబోలు త్యాగమూర్తులు-వినఁబడ రెక్కాలమందు వేయికి నొకరుల్
అనఘాత్ములెల్లఁ గొలువరె?-నిను గురుపీఠమ్మునందు నిలిపి నతంబుల్.

ఉ. నీమహితంపుఁ ద్యాగమున, నీయసమాన కుశాగ్రబుద్ధిచే
భూమివిభుండఁ గాఁగలుగు పుణ్యముఁ గాంచితి నీ ప్రసాదితం
బౌ మహి నీయభీష్టమగునట్టులె పాలన సేయువాఁడ న
న్నోమినతల్లి యీనతుల నొయ్యనఁ దీర్చుట నాకు న్యాయమౌ.

క. సురలోకముఁ బాలింపఁగ-నరిగిన భవదీయ పుత్త్రునట్టులె నన్నున్
మఱియొక కొమరుఁడ ననుకొని-నిరతము దయఁజూడుమమ్మ, నిరుపమశీలా!!"

క. అనుచుఁ గృతజ్ఞతఁ దనరఁగ-వనితామణితోడ నతఁడు వలుకఁగ నచ్చో
టున నున్న భూమివిభులా-తని వినయంబునకు నలరి తగ నుడివి రిటుల్.

తే. "ప్రవిమల స్వరాజ్యలక్ష్మిని బరులహస్త-గతము కానీక కాపాడఁగాఁ దలంచు
భావి భారత ప్రజ కొక పాఠమీమె-కఱపినది స్వీయసుఖముల సరకుగొనక.

తే. హైందవకుమారులెల్ల రీయమను బోలి-త్యాగశీలతఁ జూపు నుదాత్తులైన
నబ్జమిత్త్రుఁడు చంద్రుఁ డున్నంతవఱకుఁ-బరులచేఁ జిక్కఁబోవదు భారతమ్ము.

తే. ఈమహాత్యాగ సంశీల-యీ ప్రపూత-చరిత చరితంబు ధరపైన శాశ్వతముగ
వెలయ నితిహాసములయందు విశదలీల-స్వర్ణలిపితోడ వ్రాయింపవలయు నింక."

క. అని వారలేకకంఠం-బున నాయమగుణగణాళిఁ బొగడుచునుండన్
"వినుతింప నేల నన్నో-యనఘాత్మకులార, మీర" లని తాఁ బలికెన్.

చ. "ధరణిపుతోడఁ గూడి సురధామముఁ జేరఁగ నేఁగు దేవి డ
గ్గఱకును జేరఁదీసి ననుఁ, గంపితగాత్రముతోఁ గుమారు నా
కరములయందు నుంచి 'యెటు గాచెదవో' యని పల్కె నాపెకా
తరుణమునందుఁ జెప్పిన విధంబున నల్పితి స్వామిభక్తితోన్.

ఆంధ్రరాష్ట్రీయమహాసభ, ౧౯౨౭ - అనంతపురము



శ్రీ దండు నారాయణరాజు గారు (యం. యల్. సి.)
అధ్యక్షులు



శ్రీ చిన్నపడమల ఓబిరెడ్డిగారు (యం. యల్. సి.)
ఆహ్వానసంఘాధ్యక్షులు

ఆంధ్ర గ్రంథాలయసభ, ౧౯౨౭ - అనంతపురము



శ్రీ హట్టి నంజుండరావు గారు

ఆహ్వానసంఘాధ్యక్షులు



శ్రీ జనమంచి శేషాద్రిశర్మ గారు

అధ్యక్షులు

ఆ. వె. స్వామిభక్తి నన్నుఁ బ్రేమింపుసుతునైన-లెక్కఁగొనఁగనీయలేదు గాన
నలిపియుంటి నటుల సత్యవాక్యార్థినై-పొగడనేల నన్నుఁ బూజ్యులార?

చ. జరిగినదానికై యిఁక విచారణసేయఁగనేల? యేరికిన్
స్థిరములుగావు ప్రాణములు; జీవికి నైజము చావుపుట్టుకల్
కరము పవిత్రకార్యమునకై బలియిచ్చితి నాకుమారు; నె
వ్వరికి లభించు నంతటి శుభప్రదమౌ మరణంబు ధాత్రిలోన్.

తే. స్వామిభక్తిపరాయణత్వమ్ముఁ జూపి-నాదు ధర్మంబు నెఱవేర్చినాను గాని
మిగిలి చేసిన దిందు నేమియును లేదె-యింతకై నన్ను నుతియింపనేల మీరు?

చ. కరము ప్రజానురంజనముగా ధరణీరమ నేలుభార మీ
చిఱుతనిపైన—వీని సుఖచింతనభారము మిమ్ముఁబోలు లం
దఱిపయి—నిల్చియున్న యది; నా యొనరింపఁగఁ దగ్గదాని నే
తెలుఁగుననో యొనర్చితిని, దీర్పుఁడు మీ ఋణమింక నెల్లరున్."

క. తన పొగడికోలు నొల్లక-పన్నాతారత్నము గభీరవాగ్ధోరణి నా
మనుజేశ్వరాళి నాగతిఁ-దనియింపఁగ వార లంతఁ దరలనివేడ్కన్.

తే. తొల్లి వనవీరుకంటను దుమ్ముఁ జల్లి-ప్రకృతపు ధరాధినాథుఁ గాపాడినట్టి
సేవకుని, భిల్లకోటి నక్షీణద్రవ్య-తతులతోడుత సంతుష్టమతులఁ జేసి.

చ. అమూల్యమణీగణావృతసముంచితకాంచనభూషణాదు లు
త్తములగు విప్రకోటులకు దానమొనర్చిరి; వేనవేలు లో
పము లవలేశమేనిఁ గనుపట్టఁగనీయక పేదసాదులన్
బ్రమదము నొందఁజేసిరి యపారధనమ్ము లొసంగి సత్కృపన్.

క. సమ్మదము గ్రమ్మ నాడి-వ్యమ్మగు తరుణమ్మునందు వా రేకగ్రీ
వమ్ముగ నిమ్ముగ జయగీ-తమ్ములఁ బాడి రిటు భారతమ్మున కెలమిన్.

గేయము. జయ! విజయీభవ! జయ! విజయీభవ! జయ! శ్రీభారతమాతా! జై!
మాతా! జై!! జయ.

శారద రాకాచంద్రప్రసారిత-సారసుధారసధారావహాసద్
భూరిరసాంచిత పూజితమధురిమ-పూరితహృదయా! ప్రపూతా!! మాతా!!! జయ.
బలవదరాతి విభంజనపాటవ-కలిత దురుద్ధరఘనశౌర్యానల
నిలయుల గుణసంకలితులఁ దనయులఁ-బలువురఁ గన్న సుపర్వసుపూజిత!! జయ.
వివిధాగమసంవేదిత సుయశో-ధవళుల శాస్త్రార్థవిదితుల ఋషి
ప్రవరులఁ గాంచిన బంగరుతల్లీ-భవదీయ శ్రీపదపద్మములకు జయ.

భావప్రదర్శనము - భావసూచన

భమిడిపాటి పట్టాభిరామయ్య గారు, యం. ఏ., యల్. టి.

వై శీర్షికతో భారతియందు మున్నొక
వ్యాసము వ్రాసియుంటిని అందు కవనము
ందును, చిత్రలేఖనమందును పై యంశము
ంగూర్చి చర్చఁజేసినాఁడ. నాటకమునం దీ
యంశములంగూర్చి కొంత చర్చచేసెద.

చిత్రలేఖనమునందు దేశీయమగు వంగ
వైఖరిలో భావసూచన మెట్లెక్కువగ
న్నదో, పాశ్చాత్య (అనఁగా రవివర్మగారి)
త్రలేఖనమున ప్రదర్శనావైపుల్య మెట్లెక్కు
గాఁ గలదో, అట్లే నాటకములయందు సైత
ాభేదము కానఁబడుచున్నది.

దేశీయనాటకములు ప్రాచీనవైఖరిని ఇ
క్కాలమునం దంతరించిపోవుచున్నను అక్క
క్కడ రాత్రి నిద్రమేలుకొనుటకై శివరాత్రి
మున్నగు రాత్రులయం దిప్పటికిని ప్రాచీన
ాటకప్రదర్శములం జూడవచ్చును. వీనిని
భాగవతము" లందురు. భగవత్సంబంధము
ల కథలనే ప్రదర్శించుటచేత నీనామము తగి
యున్నది. రామాయణకథ, రుక్మిణీసత్యభామా
ంవాదము మున్నగుకథల నీభాగవతపు నట
లు ప్రదర్శింతురు. కూచిపూడి "భాగవ
లు" బహుఖ్యాతి వహించిరి. ఒకగ్రామమున
ీవెలలోనో, నడివీథిలోనో, చిన్నపందిరి నిర్మిం

చి, మూఁడుప్రక్కల తడకలు కట్టి, ఒక తెల్ల
దుప్పటి నాలుగడుగులయెత్తున నడ్డుగఁ గట్టి
నచో, నాటకరంగము సిద్ధమగును. రెండు
దివటీల నిరుప్రక్కల వెలిఁగింతురు. ప్రధాన
పాత్రములు ప్రవేశించుచో నింతగుగ్గిలము
చల్లుదురు. గుప్పని ప్రకాశముతో నొకక్షణ
మాత్ర మాదివటీలు వెల్గును. తెరవెనుకటి
భాగము వేషధారణకు గదిగను(Green room),
సందర్భానుసారముగ లోగదిగను వర్తించు
ను. శ్రీరామజననముం బ్రదర్శించినపు డిది
కౌసల్యాదేవికి పురుటిగది యగును. వేసములు
ప్రాచీనులు ధరించినట్లే యుండును; చారిత్రవేత్త
ల కిదియే బహుసమ్మతము. ఇప్పటి నాటకము
లలో దశరథుని వేషము వేయువాఁడు హూణా
చారము చొప్పున పంట్లములు, సీమలోఁ
జేయఁబడిన మేజోళ్లు, బూట్సు ధరించును.
హైందవుల కేహ్యమగు చర్మములతో నిర్మింపఁ
బడిన పరుపులుగల సింహాసనముపైఁ గూర్చుం
డును. ఆహా! ఎంత ఘోరము! ఇక్కాలపు
నాటకరంగముల వెనుకతెరపై నడవియో,
మహలో, వీథియో చిత్రితమై యుండును. ఆ
వీథిలో నిక్కాలమునం గన్పడు విద్యుద్దీప
ములు లిఖియింపఁబడి యుండును. భాగవతము
లలో చిత్రితములగు తెరలు లేవు. అయితే

రంగమెద్దియో తెలియుట యెట్లు? రెండుపాయములు గలవు. సతతము రంగమున నుండు విదూషకుని సంభాషణచేతను, వేషధారుల యభినయ నైపుణిచేతను ఈ విషయమంతయుఁ దెల్లమగును.

పాశ్చాత్యులలోఁ దొలుదొల్త నాటకములువ్రాసి ప్రదర్శించినవారు గ్రీకులు. ప్రాచీన గ్రీకునాటకములుకూడ భాగవతములవందగు. అద్దేశస్థుల దేవతలందరు పాత్రములు. మన భాగవతములవలెనే ప్రదర్శనోపాయములుతక్కువ. సంగీతము, అభినయము మెండు. ఈ సంగీతము, అభినయము ఈకాలపు యువకులకు వింతగనుండును. ఏలయన: (1) నాగరికత యనుపేర సాంఘికనిర్బంధము లిప్పుడు మెండు. ఇచ్చవచ్చినట్లు నలుగురిలో నవ్వుటసైతము తగదు. ఇట్టినిర్బంధములలోఁ బెరిగినవారు పూర్వుల స్వేచ్ఛావర్తనము, సందడిరసము నెట్లు గ్రహింపఁగలరు? ఇట్లు గ్రహింపనేరమి నాగరికత కాదు కాని రసజ్ఞతాశక్తిలోపమని నాటకశాస్త్రవేత్తలు వ్రాసియున్నారు. (2) ఇట్టి విద్వాంసులు ఇప్పటి నాటకములయం దభినయరాహిత్యమునకు చిత్రితములగు తెరలు మున్నగు ప్రదర్శనోపాయ బాహుళ్యమే కారణ మందురు. భాగవతమున వేషధారికి ఇప్పటి నాటకములందలి వేషధారికంటె కష్టమెక్కువ. అభినయనైపుణిచేత ననేకాంశములం దెల్పఁదగు.

ఇప్పటి సాంఘికాచారములంబట్టి నాటకము లుండవలయునని యెంచి యీకాలపు వారి నడవడియట్లే ప్రదర్శింతు రని యెదురుచూచువారు భాగవతములం జూచినయెడల నాశాభంగ మొందుదురు. ఇప్పటి కాలపు ఆచారములు మఱవవలయు. ప్రాచీనాచారముల నూహాశాలఁది మనసున జ్ఞప్తికిం దెచ్చుకొనవలయు. సంగీతము, అభినయము మున్నగునవి యిప్పటివారికి దూరములు. అక్కారణముచేతనే యవి భావసూచన కెక్కువతోడ్పడుచు భాగవత ప్రదర్శనమునకు వన్నెఁ దెచ్చును.

దీక్షవహించి పెద్దలు పునరుద్ధారణచేయనిచో నిఁక నిరువదిసంవత్సరములలో భాగవతములం జూడఁబోము. పాశ్చాత్య కళానుసారముగ నిప్పుడు విపులప్రదర్శనమే ముఖ్యము. పద్యములు, పాటలు, అభినయము ఇప్పుడు వాడుకలో లేవుగాన వర్జ్యములు. ఈ లోపము బూర్తిచేయుటకు చిత్రితములగు తెరలు, తంతులపై నాడింపఁబడు పశుపక్ష్యాదుల విగ్రహములు, విద్యుద్దీపములు, ఇప్పటి వేసములు జనులకు హృదయంగమము లయ్యె.

మున్ముందీ పాశ్చాత్యవైఖరి బొంబాయియం దవలంబింపఁబడియె. నలువది వత్సరములక్రింద "ధార్వార్ కంపెనీలు" నాఁబరగిన నాటకసమాజములు దక్షిణహిందూస్థానమునం గ్రుమ్మరి మనరాజధానియం దీయాచారములను స్థాపించినవి. తంజావూరు మున్నగు దక్షిణజిల్లాలలో నుండిన మహారాష్ట్రులు వారి దేశమునుండి వచ్చిన క్రొత్తవైఖరి నవలంబించిరి. ఆంధ్రదేశమున కీ. శే. శ్రీ ఆనందగజపతి

మహారాజావా రభినవ విద్యాభోజుఁడు గాన, విజయనగరమున నొక నాటకసమాజము స్థాపించి, రంగము, తెరలు, దుస్తులు మున్నగునవి యిప్పించి, చదువరులను, ఉద్యోగరీత్యా యున్నతపదవియం దుండువారిని ఈ కళయం దభిరుచి నొందునట్లు చేసిరి. వారి సంస్కృత నాటకసమాజమునం బ్రఖ్యాతినొందిన కీ. శే. జి. సి. ఏ. శ్రీనివాసాచార్యులవారు హరిశ్చంద్రనాటకమును ఆంగ్లేయభాషయందు రచియించిరి. క్రమక్రమముగ నీయభిరుచి యితర జిల్లాలకు వ్యాపించె. ఎల్లెడలను పండితులు నాటకరచనఁ బ్రారంభించిరి. కీ. శే. బళ్లారి కృష్ణమాచార్యులవారి చిత్రనళీయ మను పౌరాణికనాటకము, బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగారు రచియించిన ప్రతాపరుద్రీయ మను చారిత్రికనాటకము, కీ. శే. మ. రా. రా. శ్రీ గురుజాడ అప్పారాయకృతమగు కన్యాశుల్క మను సాంఘికనాటకము వివిధమగు గ్రంథరచన కుదాహరణములు! గ్రంథకర్తలే కాక ప్రసిద్ధనటకులు బయలు దేరిరి. కీ. శే. తంజావూరు గోవిందస్వామిరావుగారు అరవజిల్లాలలో "రామదాసుచరిత్ర", "ప్రహ్లాద నాటకము" మున్నగు నాటకములను తెనుఁగు పాటలు పద్యములతోఁ బ్రదర్శించి ఖ్యాతిఁ బొందిరి. ఆంధ్రజిల్లాలలో శ్రీయుతులగు నాగరాజుగారు, స్థానం నరసింహారావుగారు, పిల్లలమఱ్ఱి సుందరరామయ్యగారు మున్నగు ప్రసిద్ధ నటకుల ప్రదర్శనముం జూడని కన్ను లేల? వారి గానము, వాగ్ధాటి వినని వీను లేల?

ఊహాచే గ్రహింపఁదగు భాగవతములయందు విముఖతయు, విపులప్రదర్శనముచే మనుజుల సహజవ్యాపారములం జూపునట్టి యాధునిక నాటకములయం దభిరుచియు నిక్కాలపు వారికి భావసూచనకంటె భావప్రదర్శనయం దెక్కువ ప్రీతి కలదని తెలుపుచున్నవి. ఈమతముం బట్టి చూచినను ప్రదర్శనమునందు పాశ్చాత్యవైఖరిం బట్టిచూడ లోపములు కన్పడుచున్నవి. కొన్నింటిని జెర్కొనెద.

(ఎ) వేసములు:—ఇయ్యవి కాలానుసారములుగను, దేశచరిత్రానుగుణ్యములుగను నుండవలయును. ఇంగ్లాండు మున్నగు దేశములలో దేశచరిత్రకారులు పురాతన చిత్రములు, శిల్పములు, గ్రంథములలో వర్ణనలు మొదలగు నాధారములం బట్టి శతాబ్దక్రమముగ స్త్రీపురుషులు ధరించిన వేసము లియ్యవి యని నిర్ధారణ చేసియున్నారు. మన దేశమునం దిట్టి పరిక్రియ సలుపఁబడిన ట్లింకను కన్పడదు. నాటకములలో, ముఖ్యముగా చారిత్రక నాటకములలో సూచింపఁబడిన కాలమునకుం దగని వేసములం ధరించుట రసహీనము.

(బి) దీపములు:— రంగమున కిరుప్రక్కల కండ్లు మిఱుమిట్లుకొను విద్యుద్దీపముల నమర్చుటకంటె పూర్వాచారము చొప్పున మీఁద నొకదివ్వెలవరుస, క్రింద నొకదీపావళియు నమర్చి ప్రేక్షకులపై నీడయు, వేషధారులపై వెల్గును బ్రసరింపఁ జేయుట బాగని నామనవి. కాని గచ్చకాయంత నల్లమందు మ్రింగువానికి గురివెంద పరిమాణమెట్లు రుచింపదో అట్లే అతితీక్ష్ణములగు దీపముల కలవాటు పడినకండ్లకు చల్లనివెల్గు హృదయంగమము కాదేమో.

(సి) పద్యములు, పాటలు:—మనుజులొం డొరులతో మాటాడునప్పుడు పద్యములను చదివి పాటలుపాడుట వాడుకలేదుకాన, నాటకమునందుసైతము నివి వర్జ్యములని వాదించు సంస్కారు లెంత చెప్పినను, వీనియం దభిరుచి జనులకు కేవల మంతరించిపోలేదు. బంగారమునకు వెలిగారము వన్నె తెచ్చిన తెఱంగున భావగాంభీర్యమునకును గద్యకంటె పద్యగేయము లెక్కువ సొంపొసంగు ననుటకు సందియము లేదు. గేయములు రచియించిన గ్రంథకర్త రాగమునుసైతము చేర్కొనును. కాని పద్యములం జదువుచో నుపయోగింపఁదగు రాగమును గ్రంథకర్త నియమించు వాడుక లేదు. కావున వేషధారి యిచ్చవచ్చిన రాగమునం బాడుచుండును. ఇందు భావమునకుం దగిన రాగమునఁ బాడినచో శోభ హెచ్చును. భావముతో మైత్రి లేని రాగమునఁ బద్యముం జదివిన రసము చెడును.

పద్యములం జదువునపుడు కాని, పాటలం బాడునపుడు కాని, శ్రుతికి హార్మోనియమునకంటె తంబూరా వాడుటయు, సహాయ వాద్యములం దెరచాటున నమర్చుటయు బాగు. హార్మోనియము గాత్రమున ననుసరించి యుండక గొంతుకను దిగమ్రింగునంత ఘోరరవము కలది. చెప్పెడిముక్కలు వినిపించవు. సభ్యుల భావగ్రహణశక్తి చెడును.

(డి) చిత్రపుతెరలు:—ఇందు సవరణ చేయందగు నంశములు కొన్ని కలవు:

(i) వేషధారులు, తంతులపై నాడింప బడు పశుపక్ష్యాదుల ప్రతిమలుతప్ప చలనము గలవస్తువులు రంగమునం దుండరాదు. ఇట్టి చలనముగల వస్తువులను తెరలపై నెక్కి చుట సత్ప్రదర్శనకు విరుద్ధము. ఎగిరెడుపక్షి ఎంతసేపైన నున్నచోటనే తెరమీఁదనుండుట నృత్యముచేయువా రొక్కరీతిగ గంటలకొల యొక్కకా లెగురవైచియుండుట సహజప మునకు విరుద్ధములగు వైపరీత్యములుగఁ దో చకుండునా? రాత్రివేళనే సూచించు దీపస్త భములను వీథితెరలపై చిత్రించుటయు బాగు కాదు.

(ii) ఆవరణరేఖ చిత్రలేఖనమున భా సూచనోపాయముగాని సహజసృష్టి ప్రదర నోపాయము గాదు. ప్రతిరూపునకుం జుట్టు కాని యొక యినుపకట్టునలె రేఖ లోకము నుండునా? కావున దీనిని వర్జించినచో చిత్ర ములు రమ్యతరములుగ నుండును.

(iii) వెలుఁగునీడలు:—ఒకవస్తువుమీఁ వెలుఁగు కట్టెదుటనుండి పడవచ్చును; లేదా ఒకప్రక్కనుండి పడవచ్చును. కట్టెదుట వెలు గుండినచోఁ బ్రతిమకుమధ్య నెక్కువ వెలుఁగు (high light), ఇరుప్రక్కల నీడయుం జూ దగు. (చిత్ర. 1.) కుడిప్రక్క వెలుఁగుండి నెడమప్రక్క నీడ యుండును. (చిత్ర. 2, 3 ఎడమప్రక్కనుండి వెలుఁగు పడినఁ గుడిప్రక్క నీడయుండును. నాటకరంగమున వేషధారులకు క ప్రక్క వెలుఁగుండదు. కావున వెనుక తెరలపై



. ఎదుటనుంచి వెల్గు: ప్రతిమ మన్య వెల్గు, ప్రక్కలలో నీడ

భ. ప.



2. ప్రతిమకు కుడిప్రక్క వెలుఁగు, ఎడమప్రక్క నీడ

భ. ప.



3. ప్రతిమకు ఎడమప్రక్క వెలుఁగు, కుడిప్రక్క నీడ

భ. ప.

...పఁబడువస్తువులకు సైతముమధ్య వెలుఁగుంచి ...భయింపవలయును. ఒకమనుజుఁడు నిలిచి ...యున్నచో వానిపై వెలుఁ గేరీతి పడునో అట్లే ...వెనుకనున్న దృశ్యములపై సైతము పడును. ...నిలో భేదముండిన విపరీతముగఁ గాన్పించక ...ప్పదు. (చిత్ర. 4.)

(iv) దృశ్యములు:—ఎంతకొద్దిబాండాల ...యున్న నాటక సమాజమునకైనను ముందున్న ...తెరకాక అధమపక్షము మూఁడు తెరలును, ...దనుగుణ్యముగ ప్రక్క తెఅలును ఆవశ్యక ...ములు: (1) వీథి, (2) మహాలు, (3) అడవి.

(1) వీథి తెరలో ననేకశిల్పవైఖరులను కలగాపులగము చేసి యెక్కింతురు. ఒక్క తెరువు, అందొక్కవైఖరిని నిర్మితము లగుభవనములు, ఇరుప్రక్కల నాభవనముల పార్శ్వభాగములుం జూపవలయు. వెలుఁగుచున్న దీపములు గల దీపస్తంభములం జూపరాదు. ఇయ్యవి రాత్రినే సూచించును.

(2) మహాలు:—ఇది తెఱచుగ నొక దర్బారు సభామందిరాంతరముం జూపును. ప్రక్క ముక్కలపై స్తంభము లుండును. తెఱచుగ నీతెర బాగుగ నుండును. కాని



4. పాత్రమునకు ముందు వెల్గు, వెనుక తెరపై దృశ్యమునకు ప్రక్క-వెల్గు: ఇట్టిది యసంగతము.

భ. ప.

స్తంభములపై లతలం జూపుట చిత్రముం జెడఁగొట్టును.

(3) అడవి:—దీనియందు చెట్లు, ముండ్ల తుప్పలు, పుట్టలు మున్నగునవి కలసియుండును. అయినను తఱుచుగ నీ తెరపై తరు మూలములను, అంటుమామిడి తోఁటలో నమర్చి సమదూరమున నాఁటినట్లు, లిఖియింతురు. ఇట్లుకాక తాఱుమాఱుగా నున్నట్లు వ్రాయవలయును.

ఇంతియుకాక, ముందున్న వీథితెర పైకి లాగఁబడియున్నదనుకొందము. తత్సంబంధమైన ప్రక్క-ముక్క-లపైఁ జిత్రములు రెండవ తెరయగు సభామంటపముతోఁ బొందియుండునా? ఈరెండు పైకి లాగఁబడియున్నచో, వీని ప్రక్క-ముక్క- లరణ్య దృశ్యముతోఁ బొందియుండునా? కావున నేతెర చూపఁబడియున్నదో దానితోఁగలయునట్టి ప్రక్క-తెరలు ముందువానికి సైతమమర్పవలయును.

(4) సూత్రధారుఁడు, వినాయకుఁడు, సరస్వతి:—మహారాష్ట్ర నాటకసమాజములలో ముందు సూత్రధారుఁడు వచ్చి కథాసంగ్రహముసభ్యులకుం జెప్పి వినాయకునింగూర్చి కీర్తింప, నదేవుడు ప్రత్యక్షదర్శన మిప్పించి నిర్విఘ్నముగ నాటకము జరుగునని యభయమిచ్చును. తరువాత ఇట్లే వాణియుఁ గటాక్షించును. తరువాత కథాక్రమము జరుగును. ఇది జాతీయాచారమని కాఁబోలు, మనకాలపువారు దీనిని వర్జించిరి! ఎంత శోచనీయము!

పైయంశములను నాటకోద్ధరణకై మనవి చేసినాఁడనుకాని, హేళనకై దురుద్దేశ్యముతో కాదు. కావునఁ జదువరులు వీనిని సరసతతో గ్రహియింతురుగాత.

బృహస్పతి నొక ప్రశ్న

చెన్నాప్రగడ పూర్ణచంద్ర రావు గారు

(గీతము)

బ్రహ్మవంశంబునం దుద్భవంబు నంది
భవ్యబృందారకాచార్యపదవిఁ బొంది
బుద్ధిమంతుండ వంచుఁ బ్రసిద్ధిఁ జెంది
క్రతుభుగావళిచే బహూకృతులఁ గాంచి
నీతిశాస్త్రప్రణేతవై ఖ్యాతి వడసి
పాపకృత్యం బటంచు భావమునఁ దెలిసి
స్పతి! సత్యశీలంబు గీటువరిచి
ఇంద్రియగ్రామమును నిగ్రహింప లేక
దర్పకుని బాఱిఁ జిక్కుట తగునె నీకు?
మాతృసమురాలు కాదె నీభ్రాతృపత్ని?
అంతియేకాక నిండుచూలాలు, మమత
మమతఁ బైకొంట శాస్త్రసమ్మతమె? చెపుమ!
తలఁచుకొన్నంత హృదయభేదకము కాదె?
దేవగురుఁడవు కాక సుధీవరుఁడవు
బ్రహ్మకులుఁడవు నీ కుండవలసినట్టి
నవ్యనవనీత మృదులమనఃప్రవృత్తి
కర్కశప్రస్తరనిభంబుఁ గాంచనేల?
"తగదు తగదయ్య ఘోరకృత్యం"బటంచు
గర్భమందున్న యర్భకుఁ డార్భటించి
పతనమగు నీదువీర్యంబు వసుధఁ బడఁగ
మూడఁ దన్నినఁ జెడఁ దిట్టినాఁడ వేల?
పృథివిపైఁ బడ్డవీర్యంబు బిడ్డఁడైన

"నీవు పెంపు భరింపుము నీ" వటంచు
మమతయును నీవు దర్కించి మమత విడిచి
ద్వాజ భరియింపఁజాలక దాని నచట
నొంటి విడనాడి పోవుట యొప్పిదంబె?
ద్వాజుఁడైనట్టి యాభరద్వాజు బాలు
నెత్తి పోషించిరిగదే మరుత్తులొకట
మమతగర్భస్థుఁడైన డింభకుఁ డతండు
దీర్ఘతముఁ డయ్యెఁగా భవదీయ శాప
కారణంబునఁ గన్నులు కానరాక
తప్పు నీ వొనరింపఁగఁ దగ దటన్న
నంధుఁడవు గమ్మని శపింపనగునె నీకు?
ఉండు మొక టందు నీచెవి యొగ్గి వినుము
తొల్లి యొకసమయమున జాబిల్లి నీదు
పత్నిఁ బైకొంట తప్పుగాఁ బరిగణించి
యూరువాడలు నేకమై బోరుగిల్ల
ఘోష పెట్టితి వేమయ్య గురువరేణ్య?

* * * *

తరిచిచూచినఁ దారాధివరులయందు
లేదుకద భేద మొకలవలేశమైన
లే దటంచును దోఁచెను నాదుమదికి
కలిగనేని నిదానించి తెలియఁ జెపుఁడీ!
గురుకులాంగనఁ గూడిన నరసుఁ డొకఁడు
భ్రాతృసతిఁ బొందిన మహానుభావుఁ డొకఁడు.

కొన్ని వరి రకములు

3

గో. కోటి జోగిరాజు గారు

మొక్కల వివిధభాగములందలి ఊదారంగు

చాల వరిరకములలో భూమిపై నుండు భాగములు సామాన్యముగ నాకుపచ్చవర్ణము గలిగియుండును. కాని కొన్నిరకములలో మొక్కయందలి కొన్ని కొన్ని భాగములందు ఒకవిధమగు ఊదారంగు గానవచ్చును.* ఊదారంగు కొన్నిరకములలో కొన్ని భాగములందును, మరికొన్నిటిలో మరికొన్ని భాగములందును గానవచ్చును. చాలరకములలో ఒక భాగమున రంగు కనబడినయెడల దానితో పాటు మరికొన్ని భాగములందుకూడ రంగుండుట గలదు. రంగుయొక్క లేత ముదురులందుగూడ చాల వ్యత్యాసములు గలవు.

౧-వ పట్టికయందు ఏభాగమునగాని ఊదారంగు లేని రకములు చేర్చబడెను. ౨-వ పట్టికయందు ఊదారంగుగల రకములు రంగుగల భాగములనుబట్టి వర్గీకరింపబడెను.

౨-వ పట్టికనుబట్టి, ఊదారంగు మొక్కలో నేదేని యొకేభాగమునందైనను లేక పెక్కుభాగములందైనను నుండవచ్చునని తెలియును. కాకిరెక్కలు ౨ లోను, క్రొహాణాపుగడ ౨ లోను ఒక్కొక్కభాగమందే ఊదారంగు గలదు. కొన్నా అనుదానిలో ౧౧ భాగములందు గలదు. ఈరెండు హద్దులలోపల ననేకతరగతులు గలవు.

ఆకుతొడిమయొక్క పంగలో నీరంగున్నయెడల నారంగు కీలమునందును, కుసాగ్రమునందునుగూడ నుండునని యెంచవచ్చును. ఇట్లే ఆకుయొక్క కటిప్రదేశము నీరంగున్నయెడల నట్టి విభాగములకుగూడ సామాన్యముగ నీరంగుండునని యూహింపవచ్చును.♦

ఇట్లు కొంతవరకు రంగుండు భాగములకు పరస్పర సంబంధము గలదు.

కొన్నిరకముల ఆకుతొడిమలలో నీరంగు మిక్కుటముగ నుండును. ఉ. కొన్నా, నల్లకొణాము, గుడాకుట్టా. మరికొన్నిటిలో లేలికగ నుండును ఉ. సోనపుగులు, కొత్తమలిసంబా. రంగు దట్టముగ నున్న రకములలోనే యది చాలభాగములందుకూడ గానగును. తొడిమలందువలెనే కటిప్రదేశము, కీలము, కుసాగ్రము మొదలగు నితరభాగముల రంగునందు లేత ముదురు భేదములు గలవు.

ఊదారంగునకును, అందలి భేదములకును, రకముల[...]క్క రాలిక, బియ్యముయొక్క ప్రాశస్త్యము మొదలగు లక్షణములకును ఎంతవరకు సంబంధము గలదో, ఇంక పరీక్షింపవలసియున్నది. పెక్కురకములను వివిధ[...]లగు స్థితిగతులందు పరీక్షించినగాని యిట్టిసంబంధము[...]దనికాని లేదనికాని నిర్ధారణచేయ వీలులేదు.†

ఆయా భాగములందలి రంగు ఇతరలక్షణములను[...] యొకేవిధముగ నగపడురకములను గుర్తించుటకు కొ[...]వరకు తోడ్పడును.


---

* పుట్టువరి మొదలగు కొన్నిరకములలో మొక్కయంతయు నిట్లు ఊదారంగు గలిగి పచ్చనిచేలనున్న ర[...]ముగ నగపడుచుండును.

♦ నవకోటి ౫ ఇందుల కనుమగు నపవాదము.

† నొడి, చేవ, ఊక, చిక్కుడు, వంగ, మాలుకోలు మొదలగు మరికొన్ని జాతులందుకూడ కొన్ని[...]ముల మొక్కలందు ఒకవిధమగు ఊదారంగు గలదు.

క్రిందిపటమునందు వరిమొక్కయొక్క వివిధ భాగములును, వాని పేర్లును చూపబడెను.



వరిదుబ్బు
కాండభాగము
కాండభాగము(తొడిమ విడదీసినది)
తొ. వె.=తొడిమ వెలుపలవైపు
తొ. లో. = తొడిమ లోపలివైపు
కాం = కాండము
పం = పంగ

4. తొడిమ, రేకు
తొ = తొడిమ
రే = రేకు
క = కట్టి
మిం = మించు
మీ = మీసములు

5. వెన్ను, కోటాకు
వె = వెన్ను
కో. ఆ. = కోటాకు
క = కట్టి
ము = ముచిక

6. విడువని పూవు
వె. తు = వెలుపలి తుషము
లో. తు = లోపలి తుషము
ప్ర = తుషమునకు ప్రక్రొ-
కొ = ,, కొన
తు.అ= ,, అగ్రము

7. విడచిన పూవు
వె. తు=వెలుపలి తుషము
లో.తు = లోపలి తుషము
కీ = కీలము
పు.తి=పుష్పాదితిత్తులు

8. అండాశయము
అం=అండాశయము
కీ = కీలము
ఈ=ఈసుక్ష్మదళములు

పట్టిక ౧

వివిధభాగములందు ఉదారంగు గల కొన్ని వరిరకముల పేళ్లు

	ఉదారంగుగల భాగము X అను గుర్తు పెట్టబడెను												
పంక్తి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	రకముల పేర్లు.
I												X	కాకిరెక్కలు ౨.
II									X				బ్రాహణాప్రగడా ౨.
III									X	X		X	మోసపురులు, పెద్దకన్నెరాలు ౧.
IV		X						X	X				బసంగి ౩౩, గరికసన్నవరి ౧, ౬, కొత్తమలి సంబా, రసంగి ౨౪, పునాస ఆ్రటగడా, ఆరలొడ్డీలు, లోగరి, మొంహోరో, స్వర్ణాలు ౯.
V	X	X						X	X				కొక్కెరధాన్యం, పేషాణం ౨, లంబా, అరవదాం సంబా ౬, కొరంగుసంబా, నల్ల ఆరెలు, హసి పేషాణం ౧, ౨, లోగ్రలు.
VI	X		X							X	X	X	కాకిరెక్కలు ౧.
VII				X	X					X		X	కృష్ణకాటుకలు ౧, ౩.
VIII	X	X					X	X	X				కనకసాంపు ౪.
IX	X	X		X	X			X	X				బసంగి ౨౧, ౨౩, ౨౬, ౨౯, హరికొంకర్.
X	X			X	X				X	X		X	బ్రాహణాప్రగడా ౧.
XI		X						X	X	X	X	X	కాకిరెక్కలు ౪.
XII		X		X	X			X	X	X			కనకసాంపు ౭.
XIII	X	X	X			X	X	X	X				బసంగి ౮౫.
XIV	X	X		X	X			X	X				టొబారాకులు.
XV	X	X		X	X			X	X	X			వడకోత్తి ౩.
XVI	X	X						X	X	X		X	పెద్దకన్నెరాలు ౨.
XVII	X	X		X	X	X		X	X				కర్ణసుడి ౧౩, ౧౪.
XVIII	X	X		X		X		X	X	X			బోరిగి.
XIX	X	X		X		X	X	X	X	X			వడకోత్తి ౫.
XX	X	X		X	X	X	X	X	X				నల్లకొణామణి. పునాస అక్కుళ్లు ౧౦, గుడాకట్టా.
XXI	X	X		X	X	X	X	X	X	X			బట్లుమొంకపడి, బోడాహోలీ.
XXII	X		X		X	X	X	X	X	X	X	X	బసంగి ౫౫.
XXIII	X	X	X	X	X	X	X	X	X	X	X		కొన్నా.

పట్టిక ౨

ఏభాగమునగాని ఉదారంగులేని కొన్ని వరిరకముల పేళ్లు

...్యార్ సన్నాలు	మహిపాళీ	ధాన్యరాసులు	ఎఱ్ఱసిరుమణి
...ల్ ఫకీర్	మొలకొలకులు	మాపిసన్నం	సన్నఆఱ్ఱగడా
...రామభోగం	ముట్టుబయ్యాహుండా	గరుడవాహనాలు	సన్నబయ్యాహుండా
...గారుతీగలు ౧,౨,౩	ముత్తుసంబా	కిచ్చిడిసంబా(G.E.B.౨౪)	సన్నఅక్కుళ్లు
...౨౭,౪౬,౬౧,౬౦	ముండ్లవరి	గుడారిసన్నాలు	సన్నవరి
...య్యాహుండా	నగుతళిసన్నాలు	గుమ్మసరి	సోరుముం...
...ప్పలిబుడెను	పాలగుమ్మసరి ౪,౭	గునుపురంసన్నాలు	శ్రీకృష్ణభోగం
...ప్పలిగంటి	పానియర్‌లా	హేమసన్నాలు	సుంకిసన్నాలు
...ప్రమణి	పెద్దఅక్కుళ్లు	కలహంసిసన్నాలు	సున్నాపువ్వులు
...మడ్లు	పెద్దఆఱ్ఱగడా	కనకరత్నాలు	సువర్ణముఖీలు
...౧,౨,౩,౪,౫	పేషాణం	కనకసాంపు ౯,౧౪	తెల్లరాధాప్రయాగ
...కిసాంపు	ప్రయాగ	కిచిటాచోంపా	టోకాడాసులు
...ఖండాబోలాలో	పునాసఅక్కుళ్లు ౩,౫,౯	కోణామణి ౧౪,౧౫,౧౬	తూర్పుసన్నక్కుళ్లు
...రుబయ్యాహుండా	పునాసకోణామణి ౧,౨	గోండకురంగి	ఐంకీలు
...కనమహిపాళీ	రాధాప్రయాగ	కోపాకడ్డీలు	వావిలపాడుసన్నాలు
...౧.	రామగరుడసంబా [౧౫	కోపిసాంపు	వస్థూణం
...రశీలు	రత్నసుడి ౫,౭,౮,౯,౧౧,	మహారాజభోగం	రెడ్డిబక్కాలు

అభివందనము

వెలువోలు సీతారామయ్యచౌదరి గారు (సారస్వతసమితి)

...యుష్మదీయార్చనయె దీప్తినొసఁగునను
...ష్మదీయ సేవకుఁడె ధన్యుం డటంచుఁ [చు
... ప్రేమించుటే నెమ్మిఁ గూర్చు ననుచు
...లవిజ్ఞానరాశివై వెలయు దనుచు
...స్వరూపమె శారదానిలయ మనుచు
...పల్కులె సుకవివాక్ప్రవాహము లని
...బోధలె విజ్ఞాననిధు లటంచు
...ది దాసోఽహ మంచు ధ్యానించి నాఁడఁ
...ఁగి నీతోడ నేస్తంబుఁ జేసినాఁడ.

...మునం దన్యచింతల మసలనీక
...హృదయపీఠి నీమూర్తిఁ బాదుకొలిపి
...తమును నిన్నె చింతన సలిపినాఁడ
...తమును నిన్నె యర్చన సలిపినాఁడ
...తమును నీదు సేవయే సలిపినాఁడ
...రతము నీశ్రేయంబె యభిలషించి
నీచరణదాసుఁడ నగుచు నెగడినాఁడ.

ఇంట నున్న నన్యగ్రామ మేఁగియున్న
నిద్రలోనున్నఁ గలఁ గన్న నీ మహాత్త్వ
సుస్వరూపంబె కనులకు సోఁకుచుండు
నీ లలితమూర్తియే మది నిలిచియుండు.

* * * *

మించుప్రేమ నిన్ విడక చరించు కతన
నెల్లప్రొద్దు నిన్ గూర్చి ధ్యానించు కతన
యుష్మదీయ సేవాసక్తి నొసరు కతన
నన్యకార్యవిముఖుఁడనై యలరుకతన
సలలితంబుగ సుఖయాత్ర సలిపినాఁడ
నీదు వాక్కుల నించుక నేర్చినాఁడ
విమలసుపథానువర్తినై వెలసినాఁడ.

శక్యమే నిన్ను మఱవ మాన్యచరిత, మత్కృ
తజ్ఞతాసూచకాభివందనముఁ గొనుము.

అతిబాల్యవివాహములు

శ్రీమతి అ. భాస్కరమ్మ గారు

వివాహబంధన మొకరు తెచ్చిపెట్టినది కాదు; ఒకజాతిలోనే యేర్పడినది కాదు. సృష్టిలో పిపీలకాది బ్రహ్మపర్యంతము గల సమస్తజీవరాసులలోను నీవివాహపు లేర్పాటున్నది. వివాహమే లేనిచో సృష్టియే లేదు. సృష్టియంతయు వివాహముపై నాధారపడి యున్నది. జీవరాసులజీవితమునకు, నభివృద్ధికిని గాలి, నీరు, ఆహారము, నిద్ర మొదలగునవి యావశ్యకము లయినట్లు వివాహముకూడ నొక యావశ్యకమగు విషయము. ఎంతో యావశ్యక మయినను భగవంతుఁడు సృష్టిలో ప్రతిపనికిని కాలము, పొద్దు, మితము నేర్పఱచియున్నాఁడు. ఏజీవులు స్వభావమునకు విరుద్ధము గాకుండఁగ దాని ననుసరించి నడచుకొనుచున్నవో వానికే సుఖము, అభివృద్ధియు నున్నవిగాని తద్వ్యతిరేకముగా నడచువానికవి లేవు. ఎంతయజ్ఞానములో నున్నను ప్రతిజీవియు తనకు కావలసినప్పుడే యాహారము దీసికొనుచున్నది; దాహము వేసినప్పుడే నీరు త్రాగుచున్నది; నిద్ర వచ్చినప్పుడే నిద్రించుచున్నది. కడుపు నిండుగా నున్నప్పుడు, ఆఁకలి లేనప్పుడు, ఎంత మంచిపదార్థము తీసికొనివచ్చి ముందుపెట్టినను దాని కక్కఱలేదు. ఎంత మంచినీరిచ్చినను దాహము లేనిచో నది ముట్టదు. ఎంతయాహారము ముందు పెట్టినను దానికి కావలసినదిమాత్రమే తీసికొనునుగాని మితిదప్పి భుజించుటగాని, త్రాగుటగాని యెన్నఁడును చేయదు. అదివిధముగనే వివాహవిషయములోఁగూడ వయస్సు వచ్చువఱకు, కాలము వచ్చువఱకు వివాహసంగతికిఁ బోదు. వివాహమునకు మోహము బలీయమైన బంధనము; అందము ఆకర్షణయంత్రము. ప్రకృతి నిత్యము చూచినచో నవి రెండును లేనిదే వివాహమే లేదు.

వృక్షమునకు మొగ్గ తొడుగుచున్నది. అది క్రమముగా వృద్ధినొందుచున్నది. మెల్ల మెల్లఁగా రేకులు విప్పుచున్నది. ఇంకను పరిపూర్ణపుష్పము కాలేదు. తుమ్మెద దానివంక కెన్నఁడును బోదు. ఆతుమ్మెదతో, 'నీ జీవనములో స్వేచ్ఛగా చిత్తమువచ్చినట్లు విహరించుచున్నావు; పూవుపూవువద్దకును బోయి మకరందముఁ గడుపారఁ గ్రోలుచున్నావు. ఇతరపుష్పములనుండి పుప్పొడిని దెచ్చి వానియం దిడుచున్నావు. ఈపూవింకను పసిపాపసుమీ! ఇంకను పూర్ణపుష్పము కాలేదుసుమా! దానివంకకుఁ బోకుమా!' యని చెప్పువారెం దెవరును లేరు. పోయినచో నడ్డుపెట్టువారు లేరు. కాని యది పోదు. దాని కాలేతపూ వక్కఱలేదు. ఆపూవు తన నావంక కాకర్షింప శక్తిమంతురా లింకను కాలేదు. మోహమును గొల్పు పరికరము లింకను దానికడ లేవు. అట్టి లేతపూవు వాడుటకిసమారున కెందుకు? ఆపూవు నిర్భయముగా దినదినప్రవర్ధమాన మగుచున్నది; దాని రేకులకు రంగు లేర్పడుచున్నవి; ఎంతమారపువస్తువులనైన నాకర్షింపఁజాలు పరిమళ ముద్భవించినది; పరిపూర్ణపుష్పవతి యైనది; మనోహరరూపము ధరించినది. ప్రకృతియందలి ప్రతిజీవియు దానిని జూచి యానందించుచున్నది; ఆకర్షింపఁబడుచున్నది. తుమ్మెదకుమారున కావిషయ మెవ్వరును చెప్ప నక్కఱలేదు. దానియొద్దకుఁ బొమ్మని ప్రోత్సాహపఱుప నక్కఱలేదు. అది యేపూల నున్నదో వెదకికొనుచు పోవుచున్నాఁడు. దానియందలి మకరందము నాప్యాయముగాఁ గ్రోలుచున్నాఁడు. తనకాళ్లకును, రెక్కలకును నంటుకొనియున్న యితరపుష్పరజమును తనకు తెలియకుండఁగనే యాపూవునం దిడుచున్నాఁడు. అది కొలఁదిదినములలో గర్భవతియై చక్కనిఫలము నొసఁగుచున్నది. పశుపక్ష్యా

ములలోఁగూడ నంతే: స్త్రీపురుష జాతులు రెండును పరిపూర్ణ వయోవంతములై ఋతుకాలము వచ్చువఱకును సంబంధము కలుగఁజేసికొనవు.

ఒక్క మానవులుదక్క తక్కిన జీవరాసులన్నియు ప్రకృతి ననుసరించి ప్రవర్తించునవే! వానికి విశేష జ్ఞానము లేదు. జ్ఞానమునకు పరిణామము లేదు. సృష్ట్యాదినుండి నేఁటివఱ కొక్కరీతిగా నడచుచున్నది. మానవులు తక్కిన జీవరాసుల కతీతులు. జ్ఞానమున నధికులు. సృష్టికి ప్రతిసృష్టి సేయ సమర్థులు. కావుననే ప్రకృతికి భిన్నముగా ప్రవర్తించుచుందురు. ప్రారంభమున వీరు గూడ పశుతుల్యులే కావున ప్రకృతికిఁ గట్టువడి యుక్తముగానే ప్రవర్తించుచుండెడివారు.

రానురాను మానవజ్ఞాన మత్యద్భుతముగా వికాసమునొంద నారంభించినది. సృష్ట్యాదికిని నేఁటికిని విపరీతమైన మార్పు గాన్పించుచున్నది. మానవుఁడు ప్రకృతికి లోఁబడియుండుటలేదు. తనబుద్ధిసూక్ష్మతచేత ప్రకృతిని జయించుచున్నాఁడు. ప్రకృతిని తనచేత హరించి యిచ్చవచ్చిన ట్లాడించుచున్నాఁడు. స్వాభావికమును వదలి కల్పితప్రపంచములో జీవించుచున్నాఁడు. ఆహారవిహారాదులలో నియమము పోయినది. వాని యావశ్యకత అక్కరలేదు. కాలనియామకము లేదు. మతిలేదు. ఆవిధముగనే వివాహవిషయములోఁగూడ హద్దుమీరిపోయినది. సంఘము చెడిపోవుచున్నది. తక్కిన జీవజంతువులవలె మానవజాతిని సహజస్వభావమునకు వదలివేయుటకు వీలులేదు. ఆరోగ్యమునకొఱకు ఆరోగ్యశాస్త్రములు, వైద్యశాస్త్రములు, విద్యాలయములు కావలసివచ్చినవి. స్వేచ్ఛావివాహములవలన ననర్థములు బయలుదేరినవి. అందువలన కట్టుబాట్లు కావలసివచ్చినవి. వివాహము జరుగవలసిన పద్ధతులనుగూర్చి వేదములలో సూత్రములను రచించిరి; స్మృతులు వ్రాసిరి, శాస్త్రము లేర్పఱచిరి; ఈగ్రంథములే ప్రస్తుతము మనకు ప్రామాణికములు. మన సాంఘికమతసంయుక్త వ్యాపారముల నన్నిటిని వాని ననుసరించియే నడపవలయును. వానికి వ్యతిరేకముగా నడచినయెడల సంఘబహిష్కారములు జరుగును. ఈగ్రంథములన్నియు చాలా ప్రాచీనకాలములో రచింపఁబడిన వగుటచేత చాల

వఱకు ప్రకృతిననుసరించియే యున్నవిగాని తద్వ్యతిరేకముగా లేవు. ప్రకృతిననుసరించియే నియమము లేర్పఱచిరి.

ప్రకృతిరీత్యా చూచినచో ప్రస్తుతము మనదేశములో జరుగుచున్న యీయతిబాల్యవివాహములు పూర్తిగా తద్వ్యతిరేకములు; స్వభావవిరుద్ధములు. ఒకసంవత్సరము, రెండు, మూఁడు, ఆఱు, పది, తుదకు పండ్రెండేండ్ల వధూవరులైనను ఆవయస్సులో వారు కోరిచే నొకరొకర్తి నపేక్షించుచున్నారా? మోహము లంకురించుచున్నవా? ప్రేమలు పుట్టుచున్నవా? మోహపరవశ మగునట్టి యందము లింకను వారి కేర్పడలేదు. ఆకర్షణయంత్రములగు విలాసములు వారెఱుఁగరు. మాతృప్రేమ, సోదరప్రేమ తప్ప తదితరప్రేమ వారికి తెలియదు. పశుపక్ష్యాదులకన్న నత్యధిక జ్ఞానవంతులగు మానవులు వివాహవిషయములో దానికి సాధనభూతములగు జ్ఞానత్రయమును బొందకపూర్వమే, వారేమియు నెఱుఁగనికాలములోనే, వివాహములు జరిగిపోవుచున్నవి. ఏవిధముగా నిట్టి కార్యమునకు వివాహమను పవిత్రనామము తగియున్నది? ఆ బాల్యదంపతు లేన్యాయమును కారణముల ననుసరించి యీవివాహపుకట్టుబాట్లకు లోఁబడియుండవలయును? అందువలనఁ గలుగునవర్థములను, కష్టములను ననుభవింప వారెందుకు బాధ్యులు కావలయును? ఇట్టివివాహములు బాలికలు చేసుకొనుచు చేసికొను బొమ్మలపెండ్లిండ్లవంటివి కావా? అంత సరదాగానుండి పెద్దవాండ్లు తమ చేసుకొను కట్టివివాహములను జేయుచో, వా బొమ్మల పెండ్లిండ్లవలెనే వదలివేసిన చాలన్యాయముగను, నిరాక్షేపణీయముగను నుండును.

ఇఁక ప్రకృతిని వదలి యీవివాహములు శాస్త్రముల నెంతవఱ కనుసరించుచున్నవో చూతము. మనకు ప్రమాణగ్రంథములగు వేదములం దీయతిబాల్యవివాహము లెందును గానరావు. అట్టివివాహములే యున్నచో వివాహపుమంత్రములుగూడ తదనుగుణముగనే యుండును గాని కోరైన సరిగా తిరుగని పసిబిడ్డలచే జ్ఞానవంతులు చెప్పవలసిన మాటలను చెప్పింతురా? ఆమాటల యర్థమేమో ఆబాలదంపతులకు తెలియునా? వా రేమనుచున్నారో వారెఱుఁగుదురా? వేదములయందలి

వివాహపుక్రమములే యీ యతిబాల్యవివాహములు వేద విరుద్ధము లని చాటుచుండ వేఱుప్రమాణము లేమి కావలయును? మనపురాణములయందుఁగూడ నెక్కడఁ జూచినను ప్రౌఢవివాహములే కానవచ్చుచున్నవి గాని యతిబాల్యవివాహము లెందును వర్ణింపఁబడలేదు. మన ప్రాచీనగ్రంథరాజములం దెందును గానరాకుంటఁ జూడ నప్పటివారి వివాహముల నస లెఱుఁగనే యెఱుఁగనట్లు కనఁబడుచున్నది. మన పురాణ, ప్రబంధ, నాటకాదులలో నేగ్రంథముఁ జూచినను పరిపూర్ణయౌవనవంతు లగు నాయికానాయకుల ప్రథమసమావేశము, అన్యోన్యాకర్షణము, గాఢానురాగము, విరహము, తదుపరి వివాహము—ఈవర్ణనలే కాని పసిబిడ్డలయొక్క వివాహవర్ణన లెందును గానరావు. దీనినిబట్టి చూడ నిట్టి వివాహములను శాస్త్రీయము లనుటకంటె శాస్త్రవిరుద్ధములు, అశాస్త్రీయము లనుట యెక్కువ సమంజసము. కనుక ఇవి పురాతనములు, శాస్త్రసమ్మతములునుగూడ కావు.

ఆరోగ్యమునకు, ప్రజాభివృద్ధికి ననుకూలములా? నీతిదాయకములా? అనిన మనదేశమునందలి యనర్థములకుఁ గల ముఖ్యకారణములలో నిది మొదట లెక్కింపఁబడుచున్నది. ప్రజలలోఁ గల యనారోగ్యములకు, అకాలమరణములకు, పసిబిడ్డలచావులకు, దుర్బలశరీరములకు, అంతములేని వ్యక్తులకు నీబాల్యవివాహములే మొదటికారణములు.

బాలబాలికలు మిగుల నజ్ఞానులుగా నున్న కాలములోనే వారికి వివాహములు జరుగుచుండుటచేత కాకతాళీయముగా నొక్కొక్కప్పుడు వారి కనురాగము కుదిరినను కుదురవచ్చును. కాని సర్వసాధారణముగా, నాటికి తోఁబడిసంసారములలో, సుఖమున్నట్లు గానరాదు. తమ కిష్టములేని భార్యలతో కాపురములు చేయలేక పురుషులును, ఇష్టములేని భర్తలతో నుండలేక స్త్రీలును ననర్థప్రవర్తనలకును, ననాయములకును దిగవలసివచ్చుచున్నది. బాలవితంతువుల లెక్క మిక్కుట మగుచున్నది. వారికష్టము లమితములు. ఈబాల్యవివాహములు ఒక్క మనహిందూదేశమునందుఁదక్క ప్రపంచమునందలి యేదేశమందును గానరావు. ఈవివాహములను జూచి యితరదేశవాసు లందఱును నవ్వుచుందురు. ప్రకృతికి, శాస్త్రములకు, ఆరోగ్యనిబంధనలకు, సంఘమునకు, పరులదృష్టికి నింతవ్యతిరేకములుగా నున్న యింతహాస్యాస్పదములైన, దేశమున కనర్థదాయకము లైన యీబాల్యవివాహములను మనవారు మాచిమా వదలిపెట్టలేకపోవుట మిగుల శోచనీయము.

బాలికలకు పదునాఱువత్సరములును, బాలురకు ఇరువదివత్సరములును దాటినఁగాని వివాహము చేయఁ గూడదని యెవరైన చెప్పినను, అప్రకార మెవరైన చేసినను, ప్రౌఢవివాహవ్యతిరేకవాదు లది పాశ్చాత్త్య మనియు, మనదేశమున కది సరిపడదనియు, మనదేశ ముష్ణదేశ మగుటచే బాలబాలికలకు యౌవనము త్వరలోనే యంకురించు ననియు, కావున బాలికలకు పన్రెండేండ్లును, బాలురకు పదునెనిమిదివత్సరములును అనునియమ ముండిన చాలుననియు కృత్రిమకారణములను చెప్పుచుందురు. పూర్వపుహిందూదేశము కాదా యిప్పటిమనదేశము? అప్పటికంటె నిప్పుడు దేశము వేఁడి హెచ్చినదా? ప్రౌఢవివాహములు పాశ్చాత్త్యములా? ప్రాచీనాచారములా? ప్రస్తుతముకూడ మనదేశములో ప్రౌఢవివాహములు పూర్తిగా నశింపలేదు. బ్రాహ్మణవైశ్యులలో మాత్రమే యీదురాచారపిశాచము వ్యాపించియున్నదిగాని తదితరజాతులలో లేదు. "మనముకూడ బాలికలకు రెండుమూఁడువత్సరముల వయస్సులో వివాహము చేసినయెడల బ్రాహ్మణులంత గొప్పవార మయ్యెద"మని తలంచు అజ్ఞానులుతప్ప తక్కినవారు ఇప్పటికిని ప్రౌఢవివాహములే యొనర్చుచున్నారు. శీతోష్ణస్థితి యొక్కదేశములో నున్న కొండలమీఁద నొకరీతిగను మఱికొండలమీఁద నింకొకరీతిగను పనిచేయునా? ఈ బాల్యవివాహములే బాగున్నవి; త స్వల్పానంతరవివాహములవలన నెన్నియో యనర్థములు సంభవించు ననుచుందురు. అట్టియనర్థములవలన నేదేశము హీనస్థితిలో నున్నది? మనదేశముయొక్క ప్రస్తుత దైన్యస్థితి యంతయు నీబ్రాహ్మణవైశ్యులలో జరు బాల్యవివాహములమీఁదనే నిలిచియున్నది కాఁబోలు! అవి తప్పించిన దేశము తలక్రిందైపోవును!

ఈ వివాహములవలన మొత్తముమీఁద సంఘము క్షీణదశలోనికి వచ్చుచుండుటయుండ, కలుగుచున్న నష్టములలో ప్ర

...షులకన్న స్త్రీ లెక్కువభాగస్వాములు లగుచున్నారు. అతిబాల్యవైధవ్యములు, బాలెంతరావులు, పసితనము ...ండే సాంసారికబాధలు, రెండవమూఁడవ పెండ్లి చేసి ...గాను పురుషులచేతులలోఁబడిన బాలికలయవస్థలు మెండ ...గునవి స్త్రీలలోనే కాని పురుషులలో లేవు. పురుషుఁడు ...లుపది, డేఁబది, డెబ్బది వత్సరముల యీడున మూఁ ...డవ, నాలవ, ఐదవ - పదవవివాహము చేసికొనినను పది ...వత్సరములబాలికనే కట్టుకొనవలయును. ఆమె వెంటనే ...ఁ పురుషునకు రావలయును. అట్టిబాలికల యవస్థలు చెప్పుట కలవియా? ఒక్కొక్కచోట ప్రాణహాని ...యుగూడ సంభవించుచున్నవి. అట్టిపురుషులకు తమ బాలికల నిచ్చు తలిదండ్రులకైన జ్ఞాన ముండవలయును. ...ంతపసిబాలికలతో కాపురము చేయు పురుషులకైనను జ్ఞాన ముండవలయును. పశువులకన్న, పక్షులకన్న, పు...రుగు పిపీలికములకన్న నజ్ఞానస్థితిలోనున్న మానవులతో నిండియున్న యీదేశమునకు మోక్ష మెక్కడ కలుగును? సంఘమును చెదపురుగువలె నాశనము చేయుచున్న, అస్వాభావికమైన, అశాస్త్రీయమైన, అనారోగ్యకరమైన, అనర్థదాయకమైన, హాస్యాస్పదమైన యీ యతిబాల్యవివాహదురాచారమును మాన్పుట కిన్ని యుపన్యాసములు కావలయునా? ఇన్నిగ్రంథములు రచింపఁబడవలయునా? ఇంతమంది చెప్పవలయునా? తుద కితరదేశీయులుగూడ నిందు జోక్యము కలుగఁజేసికొనవలయునా? మనసాంఘికవిషయమున గౌరుగారు బిల్లు తీసికొని రావలయునా? ఆయన మనయజ్ఞానమునకు జాలినొందె. దీనిని మాన్ప బిల్లును దెచ్చిరే కాని దాని నంగీకరించువా రెవరు? ఎవరికి కావలయును? ఆవిషయమై యాలోచించువా రెవరు? మనసాంఘికవిషయములలోఁగూడ ప్రభుత్వమువారిశాసన ముండిననే కాని సఫలత నొందుటకు మార్గము లేదు. గౌరుగారు పదునాల్గువత్సరములే మితి పేర్పఱచిరి గాని అసగును పదునాఱు వత్సరములైన దాఁటిననే కాని బాలికలకును, నిరువది వత్సరములైన దాఁటినఁగాని బాలురకును పరిణయము చేయకుండుటయే యుత్తమపద్ధతి. ఈవిషయములో పురుషు లశ్రద్ధ వహించినను కష్టములు స్త్రీలకే యెక్కువగా నున్నవి గనుక స్త్రీలైన పూనుకొని గౌరుబిల్లును పదునాఱువత్సరములకు మార్చి యమలులోనికి వచ్చునట్లు ప్రోత్సాహమును చేయుదురుగాక! ఈ దురాచారమును సంఘమునుండి పూర్తిగా తొలఁగింతురుగాక! స్త్రీసంఘమును, వందుమాలను దేశమును నుద్ధరింతురుగాక!

రజనీ గానము

శ్రీ. శ్రీ. (కవితాసమితి)

వివిధసూనవితానశోభితకుంజప్ర
శస్త సుప్రమదావనస్థలము సాంద్ర
చంద్రికాసముజ్జ్వల దివ్యశర్వరీ ప్ర
శాంత వేళ సమంచిత సౌఖ్య మొసఁగ!

...మయుచిపోతి నంత; సమస్తభువన
...ముదయము తోఁచె నపుడ విస్తారమధుర
...గానవిస్వన కల్లోల కలిత లలిత
...వకవితావియద్వాహినీ విధాన!

...వినూత్న నోత్సాహదాయక మనోజ్ఞ
...మయ సంజనితాధిక సంతసమున
సృష్టిసౌభాగ్య విభవవైచిత్రిఁ గాంచి
పరవశంబున గొంతెత్తి పాడుకొంటి.

ప్రవిమలామృతరసపరిప్లావితాభ్ర
ధామసందీప్తపూర్ణ సుధానిధిఁ గని
నర్తన మొనర్చినాఁడ గానస్రవంతి
కానపీనతరంగావగాహి నగుచు!

ఈఁదుకొనిపోతి మామకహృదయకుహర
జనితభావనాకాధిరోహణ మొనర్చి
కంధరతరంగనివహసంకలితమహిత
గగనసాగర గంభీర గర్భమందు!



శ్రీ కృష్ణవిలాసములు

శ్రీమతి ఆర్. కృష్ణాబాయిగారు, బి. ఏ., యల్. టి., రాజమండ్రి.






కీ. శే. న్యాయమూర్తి టి. సదాశివయ్యరుగారు



కీ. శే. సర్ పి. రాజగోపాలాచార్యులుగారు

ఏల మీరు కామినియాతైలమునుమాత్రమే వాడవలెను?

(రిజిష్టరు చేయుబడినది)



ఎందుకనగా:

కామినియాతైలము వెండ్రుకలకు చాలలాభకరమైనది.

కామినియాతైలము వెండ్రుకలు ఊడిపోవుటను ఆపును.

కామినియాతైలము వెండ్రుకలు పొడవుగాను, దట్టముగాను కాంతిగాను పెరుగుటకు తోడ్పడును.

కామినియాతైలము సువాసనతైలము మాత్రమే కాదు. అయితే వెండ్రుకలు పెరుగుటకు కావలసిన ఓషధులు ఇందులో గలవు.

కామినియాతైలము బుర్రకు చల్లదనమును గలిగించి మెదడుకు విశ్రాంతి నిచ్చును.

చదువుడు, ఆలోచింపుడు, ఆర్డరును పంపుడు.

కలకత్తాలోనున్న ఫార్వర్డుపత్రిక తెలిపినది:—"ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీవారిచే పంపబడిన అత్తరులు, వాసనతైలములు విభజింపబడి, పరీక్షచేయబడుటవలన అందులో హానికరమైన వస్తువులు లేవని రుజావుపరచబడినది. కామినీయా వాసనతైలమునందు మనోహరమైన అత్తరు చేర్చబడినది. మెదడుకు చలువను గలిగించును."

సి. యు. ఆర్. కార్వల్లో, ఎస్. ఏ. సర్జను, పెరా ద్వీపమునుండి వ్రాసినది:— "కామినియాతైలము మిక్కిలి మంచిదనియు, తృప్తికరమైనదని నిస్సందేహముగా కనుగొంటిని. ప్రత్యేకముగా మండుటను, బుర్రకు శ్వరలో సుఖమును గలిగించును. ప్రస్తుతము వాడుచున్న నా రోగులకందరికిని దీనిని శిఫార్సుచేసితిని."

బుడ్డి 1 కి ధర రూ. 1—0—0	వి. పి. ఖర్చులు రూ. 0—6—0
బుడ్లు 3 కి ధర రూ. 2—10—0	,, ,, ,, 0—12—0

హెచ్చరిక:—ప్రతిపట్టణమునందును, గ్రామమునందును యున్న సుప్రసిద్ధమైన దుకాణములందు కామినియాతైలము విక్రయించబడుచున్నది. మీరు అనుకువట్టి దుకాణమునందు దొరకనిచో అతని పేరును మాకు తెలుపుచూ, ఆర్డరును మాకు నేరుగా పంపుడు. కొందరు వర్తకులు ఎక్కువలాభమునకై ఆశపడి పేరులేని వర్తకుల నూనెలు గలవి, తక్కువరకమువి "శ్రేష్ఠమైనదని" తెలుపుదురు. గనుక అట్టి తంత్రములను నమ్మి మోసపోకుడు. ఎల్లప్పుడును కామినియాతైలమునే పట్టుపట్టి తెప్పించి వాడుడు. ఇతరమైనవాటిని తెప్పించవద్దు.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

285, జుమ్మామసీదు, బొంబాయి.

ఆంధ్రగ్రంథమాల

నెం. 7 తంబుశెట్టివీథి, మద్రాసు.

ఈ గ్రంథమాలయందు విజ్ఞానాభ్యుదయమునకు సాధనములై వివిధ విషయములకు సంబంధించిన గ్రంథములు రెండుమాసములకొక గ్రంథము వంతున బ్రచురింపఁబడును.

వెలువడిన గ్రంథములు

1. శతకమంజరి (భక్తిసంపుటము): వృషాధిప, సర్వేశ్వర, దేవకీనందన, ఒంటిమిట్టరఘువీర, నారాయణ, కాళహస్తీశ్వర, దాశరథి, రంగశాయి, రామతారక, రామచంద్ర శతకములు పది యిందు గలవు. ఒక్కొక్క శతకమునకు పీఠికయు, పాఠభేదములును గలవు. (ఈ శతకములు విడిగను దొరకును.) ౧-౮-౦
2. బసవపురాణము (ద్విపద): పాల్కురికి సోమనాథుఁడు. అనేక తాళపత్రమాతృకలను బరిశీలించి కూర్చిన మూలము. పాఠభేదములు సూచింపబడినవి. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు వ్రాసిన విపులమగు పీఠిక గలదు. ౨-౮-౦
3. గాంధిమహాత్ముని బెల్గాము కాంగ్రెసు అధ్యక్షోపన్యాసము ౦-౪-౦
4. కమలాక్షి (చిన్న విచిత్రకథ): శ్రీ రాయసం వేంకటశివుడుగారు, యమ్.ఏ., యల్.టి. ౦-౮-౦
5. నీతినిధి: ఇది యొక యుత్కృష్టనీతిగ్రంథము. ఇది తొలుదొల్త రెండువేలేండ్లకు ముందొక భారత పండితునిచే తిబ్బేతుభాషయందు రచియింపబడి పదపడి యనేకభాషల బరివర్తితమై వ్యాప్తిని గన్నది. అనువాదకులు: శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ౧-౪-౦
6. త్యాగరాజస్వామిచరిత్రము (పద్యకావ్యము): శ్రీ పసుమర్తి కృష్ణమూర్తిశాస్త్రి కృతము. శ్రీరామభక్తాగ్రణియు, గాయకపితామహుడు నగు శ్రీ. త్యాగరాజుగారి చరిత్ర మిందు సరసముగ వర్ణింపబడినది. సందర్భానుసారముగ త్యాగరాజుగారు రచియించిన కృతులును నిందుఁ జేర్చబడినవి ౦-౧౦-౦

7. ధమ్మపదము (వచనము) : బౌద్ధమత ధర్మప్రబోధక గ్రంథ మగు ' త్రిపిటకము ' నందలిది. బౌద్ధమతధర్మతత్త్వము లిందు చక్కగా ప్రతిపాదింపబడినవి. అనువాదకులు: శ్రీ కిళాంబి రంగాచార్యులుగారు, యమ్.ఏ., యల్.టి. ౦-౧౩-౦

8. భీష్ముడు (అయిదంకముల నాటకము) : నార్వే దేశపు కవిశిఖామణి యగు ఇబ్ సను గారి బ్రాండు అను నాటకమున కనువాదము. అనువాదకులు: శ్రీ పోణకా పిచ్చిరెడ్డిగారు, బి.యే. (ఆనర్సు) ౧-౦-౧

వెలువడనున్న గ్రంథము

9. జీర్ణవిజయనగరచరిత్రము : శ్రీ కుంకూరి ఈశ్వరదత్తుగారు, బి.యే. శ్రీ కృష్ణదేవరాయ సామ్రాజ్యలక్ష్మీపీఠ మగు విద్యానగరము (హంపిశిథిలముల)యొక్క ప్రాచీనచరిత్రము, ప్రకృత జీర్ణస్థితియు నిందు వర్ణితము లైనవి.

కాశీనాథుని నాగేశ్వరరావు, వ్యవస్థాపకుడు.

ఆంధ్రదినపత్రిక

ఆంధ్రదినపత్రిక	మొఫసలువారికి	చెన్నపట్నంవారికి
సంవత్సరమునకు	౨౪-౦-౦	౨౦-౦-౦
ఆరుమాసములకు	౧౨-౦-౦	౧౦-౧-౦
మూడుమాసములకు	౬-౪-౦	౫-౪-౦
మాసమునకు	౨-౨-౦	౧-౧౨-౦

వారపత్రిక

వారపత్రికకు సంవత్సరచందా ౪-౦-౦

వారపత్రిక సంవత్సరమునకు తక్కువ కాలమునకు పంపబడదు.

విభవ సంవత్సరాదిసంచిక వెలువడనున్నది

త్వరలో ఆర్డరులను పంపుకొనుడు.

దినపత్రిక చందాదారులకు	౧-౧-౦
వారపత్రిక చందాదారులకు	౧-౪-౭
చందాదారులు కానివారికి	౨-౦-౦
పాతసంచికలు సంచిక ౧ కి	౧-౭-౦
సంచికల సంపుటకు తపాలఖర్చులు ప్రతి ౧ కి	౦-౪-౦

ఆంధ్రపత్రికా కార్యాలయము, నెం. 6, 7 తంబుశెట్టి వీధి, మద్రాసు

వల్లవీ పల్లవి

పూడిపెద్ది వెంకటరమణయ్య గారు, కవితాసమితి

ఓహరీ! భవదీయ పదయుగ
మోహాటిల్లక యలమికొనియెడు
మోహవల్లులదాటి నీవెటు
పోవఁ గల్గితివో!

నీకునై జగమందు సౌఖ్యా
నీకమును మాదరిని జేరఁగ
నీకుఁ దిరిగెడు మమ్ము విడి నీ
వెట్లు పోయితివో!

కమలదళనయనా! భవన్ముఖ
కమల పరిమళవీచికల మా
ర్గములఁ దిరిగెడు భ్రమరములనే
కరణిఁ బాసితివో!

ముజ్జగమ్ముల నొక్కపరి నీ
బొజ్జలోపల దాఁపఁగల తొలి
యొజ్జ నీవెటుమమ్ము విడివడి
యొంటి డాగితివో!

వలపుమెలపులలోనఁ బడి నీ
వలను మెలఁగెడు వల్లవుల నా
వలకుఁ ద్రోసి కృపానిధీ! యెటు
పాసిపోయితివో!

పండువెన్నెలలోనఁ గన్నుల
పండువుగ నినుఁగాంచి నోములు
పండెనని యుప్పొంగు మమ్మెటు
పాసిపోయితివో!

కజ్జిమబ్బుల తళుకుపిల్లన
గజ్జకబ్బము బెళుకుఁగోరెడు
వెజ్జిగొల్లతలను హరీ! యెటు
విడచి పోయితివో!

కనుల బాష్పము లురలనీకై
కనలు వనిత లవనితలమ్మునఁ
గనికర మ్మింతైన లేకే
కరణి విడిచితివో!

సరసుఁడవు గావే? భవత్పద
సరసిజములకు మ్రొక్కి ముత్తైపు
సరములను గూర్చితిమి చేకొన
సరగునను రమ్మా!

ఆంధ్రాభ్యుదయము



శ్రీ వట్టూరి శోభనాద్రిరావుగారు

బందరు నోబుల్ కళాశాల బి. యే. విద్యార్థి.
...ాముమవిషయములందు ఎక్కుడు సమర్థుడు. చిన్న
...ండియు, అందు కృషిచేసి అనేకబహూకృతుల

నొందినాడు Long Jump, High Jump, Mile Race, Tennis, Badminton, Hockey, Foot-bal' మొదలగుఆటలందు కడుమేధావి. ఆంధ్రదేశమందున్న ముఖ్యపట్టణములలో ప్రతివత్సరము జరుగు పోటీపందెము లందు పాల్గొని గెలుపొందుచున్నాడు. ఇదిగాక మద్రాసునందు జరుగు యం. సి. సి. వారి టూర్నమెంటు లందును, క్రిందటి వత్సరము జరిగిన Olympic Gamesనం దును ముఖ్యముగ పాల్గొని, మద్రాసు మెయిల్ మొదలగు పత్రికలచేతను, అధికారులచేతను గొనియాడబడి సత్కరింపబడెను. Long Jump నందు ఇతని record 20 అడుగులు. ప్రపంచము First record 25 అడుగులు మాత్రమే. మరియు నోబుల్ కళాశాలయందు మూడువత్సరములనుండి వరుసగా Championship Gold Medal ను గొనుచున్నాడు. ఈవత్సరము గూడ Olympic Gamesకు పోవ నుద్దేశించుచున్నాడు. వారి శక్తిసామర్థ్యములను వృద్ధిచేసుకొని, కీర్తిని గడించి ఆంధ్రదేశముయొక్క ప్రతిభను ఈ విషయములందు గూడ లోకమునకు వెల్లడిచేయుటకు యీశ్వరుడు వారికి ఆయురారోగ్యముల నిచ్చుగాక. "భూ"

పున్నమజేయి

(ప్రబంధకవి)

...రమందు సొంపెసఁగు సచ్ఛపుమల్లెలపూవుగుత్తి, ని
ర్జరపరమాన్నమా సమృతశాళికి మూలపుటుండ, సర్వశాం
తరసముఁ గూర్చువల్లెరము, ధాత్రిని బ్రేమయె సూత్రమా మనో
విరచితహారనాయకము వింట నెసంగె విధుండు దండిగా.

భారతీయ మహిళామండలి

513



...మ్మగారు



శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు
ప్రభుత్వమువా రీమెను
గుంటూరు జిల్లాబోర్డు సభ్యురాలుగా
నియమించిరి.

పున్నమ ఱేయి

ఉ. అల్లదె పొన్నచెట్టు, కను మద్దియె క్రిందటిమంచ, మందు రం
జిల్లెడి యవ్వఁ గంటె, యదె జింక, గనుంగొను మంచుఁ జంకలన్
బిల్లలఁ దల్లు లూరడిలఁ బ్రేమను బల్కుచుఁ జూపుచుండఁగా,
నల్లనికందు దోఁచె, నిశినాథుని పేరురమందు వింతయై.

సీ. కువలయప్రియమును గూర్చు చల్లనిరాజు వసుధ నింపెడు కీర్తివాహిని యన,
నమృతసేకమున నుష్ణముఁ బాసి, చలువఁ దేలి, మగిడినట్టి మరీచిక యనఁ,
బ్రొద్దు వెన్నుఁడు విన్న బూదఁ, దారేందు రంధ్రము లేయఁ, బడు దుగ్ధరాశి యనఁగ
బతి నిండుకళల రా, నతిముదంబున రాత్రి పండుగకై యార్చు పిండి యనఁగఁ
బుడమిమిన్నుల నమరుకప్పురపుఁ బెట్టె - గ్రమ్ముకొనియెడు కర్పూరరజ మనం
జగతిమిద్దియు సుధపూఁతజిగి యనంగఁ - బండువెన్నెల నిండె బ్రహ్మాండ మపుడ

ఉ. కన్నులపండువై యెసఁగి, కమ్మఁగ సోఁకినమాత్ర నెమ్మదిన్
వెన్నయొసర్చి, దేహమున వేఁడిమిఁ బాపి, సుఖప్రదాయి నా
సన్నుతికెక్కి, రాగరససాగరమందు మనంబు ముంచి, యా
వెన్నెల యొప్పెఁ గూర్మిచెలివృత్తిని బూనుచు ధాత్రి నెల్లెడన్.

ఆ. అపుడు మర్త్యులెల్ల నపరిమితానంద-భరితు లగు, చమరులభంగి మింటి
రమృతకరుఁడు చంద్రికామృత మొసఁగఁగ-నవని స్వర్గ మయ్యె ననుచుఁ దోఁప.

యవిభాతి___

చలువలను జల్లఁగల మలయపవనాంకురము లలసగతి మీఁటి, కడులలితముగ వీవన్
గలువలునుమల్లెలు మొదలగుసుమరాజపరి-మళములను,గుమ్మురనఁబొలుపమరఁగూర్
చెలఁగికలకంఠములుచెలువగుసునాదములు- వెలయఁసుకుమారతలు నెలకొనఁగఁగూర
బలసహితుఁడై కరము చలమున ననంగుఁడపు-డీలజనులపై ననికి మెలఁగుగతిఁ దోఁ
లపై భయములెల్లఁ దలఁగి, మార్గముఁ జూప - నమయనిలయములు
యునిరాకకు వేళ యయినదని, గృహము - కై సేసి, భూ
దుర్భరముగాఁగఁ దమతొంటియలుకలు - నీ
శమును బాసి, యతిమాగ

ఆర్. శివరా[illegible]సశాస్త్రిగారు మదనపల్లి,

బిరెడ్డిగారు, యం. యల్. సి., అనం

...నసు సాంబమూర్తిగారు.

...రిసర్వోత్తమరావుగారు.

...సర్ల శ్రీరామనృసింహంగారు.

...రాజా వెంకటాద్రి అప్పారావుగారు.

...పస్డరి అన్నపూర్ణయ్యగారు సీతానగరం.

...ర్రరాష్ట్రీయ మహాసభ

౧

...జ్యాతీతమైన భారతదేశసంపూర్ణస్వాతం ...త్ర్య" శబ్దనిర్వచనమని స్పష్టీకరించుమ ...సిద్ధాంతమందలి "స్వరాజ్య" శబ్దమున ...క్యమును చేర్చవలయును."

౨

...స్వరాజ్య ప్రభుత్వవిధాన నిర్ణయము ...భారత దేశీయమహాసభా సంఘము ...హాకసంఘము వారును ఇండియా ...పాడె పరిశీలింపవలయును.

౩

...లభారత కాంగ్రెసు నిబంధనలయందు ... ప్రతిపాదింపబడెడు తీర్మానములన్ని ...ముహారు ముందుగా ఆలోచించి

(౨) విషయనిర్ధారణసంఘమువారు రట్టి తీర్మానములను పరిష్కరించిన పిమ్మట వర్కింగుకమిటీ మెంబర్లుగా లేనట్టి ఇతరసభ్యులచే ప్రతిపాదింపబడు తీర్మానముల పరిష్కరింపవలయును.

514

(౩) "విషయనిర్ధారణసంఘమువారి సభలో ముమ్మందుగా చర్చింపబడి, సదరుసభ్యులలోని మూడవవంతు చేనైనను ఆమోదింపబడియుండిననే కాని ఏతీర్మానమును అంగీకరింపకూడదు." అను వాక్యములు 30 వ నిబంధనలోని (బి) క్లాసులోనుండి ఎత్తివేయవలయును.

౪

రాయలుకమీషనును బహిష్కరించుటయే కాక రాబోవు కాంగ్రెసు సభవారొక రౌండుటేబిలు కమిటీని (అన్నిపార్టీల ప్రాతినిధ్యముగల విచారణసంఘమును) ఏర్పాటుచేసి మనదేశపు స్వరాజ్యరాజ్యాంగవిధానమును నిర్ణయముచేసి అఖిలభారత కాంగ్రెసు కమిటీవారికి నివేదింపవలసినదిగా ఏర్పాటు చేయవలయును.

౫

"భారతదేశ స్వరాజ్యసంపాదనకు స్వయంనిర్ణయమాత్ర ప్రాధాన్యమును స్పష్టీకరించుచు అందుకు భిన్నముగ నియమింపబడిన స్టాట్యూటరీ రాయల్ కమిషనును దేశమునందలి అన్ని రాజకీయపక్షములవారును బహిష్కరింపవలయును.

౬

"మదరాసు పట్టణమున జరుగుచున్న నీలువిగ్రహసత్యాగ్రహమున పాల్గొని చెరసాలయందు నిర్బంధము ననుభవించుచున్న దేశభక్తుల నీసభవారు అభినందించుచు ఆంధ్రదేశమునందలి యీయుద్యమ విజయమునకు అన్ని విధముల తోడ్పడవలయును.



ఆంధ్రసభలు - అనంతపురము - తీర్మానములు

ఆంధ్రమహాసభ

౧

బొంబాయి ఆంధ్రజన సంఘాధ్యక్షులగు శ్రీగంటి లక్ష్మీనరసింహం, బొంబాయిలో ఆంధ్రపత్రాదు శ్రీబలరాము, నిజాం ఆంధ్రసేవకులగు శ్రీపువ్వాడ వెంకటప్పయ్య, శ్రీమతి మాగంటి అన్నపూర్ణదేవిగార్ల అకాల మరణములకు తమ విషాదమును వెలిపుచ్చుచు వారికుటుంబములకు సానుభూతిని దెలుపవలెను.

౨

కీర్తిశేషురాలైన శ్రీమతి అన్నపూర్ణాదేవిగారి స్మారకచిహ్నమునకు ఆంధ్రమహాజనులు తోడ్పడవలెను.

౩

బొంబాయి, పూనా, నాగపురం, ఖర్గపురం, జెంషెడ్ పురము, తమిళనాడు, బర్మా మున్నగు ప్రాంతములకు వలసపోయిన ఆంధ్రులయందు, ఆంధ్రవ్యక్తిత్వమును స్థిరపరచుటకును, నిజాంరాష్ట్రములోని ఆంధ్రులకును, బ్రిటిషుప్రాంతములోని యాంధ్రులకును పరస్పర మైత్రి, సంబంధబాంధవ్యములు పెంపొందుటకును తగిన కృషి సలుపవలెను.

౪

ఆంధ్రవీరుల జన్మదినోత్సవములను ఆంధ్రమహాజనులు యథావిధిగా జరుపుట యుచితముకాన అట్టి ముఖ్యవీరులపట్టికను తయారుచేసి, వారి జీవితచరిత్రల సంగ్రహముగ పుస్తకరూపమున ప్రకటించి ఆంధ్రమహాజనులకు అందజేయవలెను.

౫

ఆంధ్రవిశ్వవిద్యాలయము ఆంధ్రులఅభిమానప్రోత్సాహముల బడయుగోరునెడల ప్రాచీనభారతవిజ్ఞాన

౬

ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు దేశీయభాషలకును ప్రధానస్థానమొసగి... లకు రెండవస్థాన మిచ్చుట యుచితము...

౭

ప్రచారకోపన్యాసముల ... ర్శనోపన్యాసములను విద్యార్థి... చుట ఆంధ్రవిశ్వవిద్యాలయమువారి ...

౮

ఆంధ్రవిశ్వవిద్యాలయ కార్యస్థ... పురమునకు మార్చుటయును, రాజమహే... అనంతపురములోను ఆనర్సు తరగతులన... లనుండే స్థాపించుటయును, విశాఖప... వారు ఇప్పుడు సలహాయిచ్చియున్న ... తవిద్యల కలశాల్పుటయును ఆంధ్ర... తోడ్పడునుగాన తమనుగుణముగ మ... రిని అంగీకరింపజేయుట ప్రతి ఆం...

ఏకారణముచేతనైనను కాపన... మునకు బదులు మదనపల్లి కో రేయ... గాదు.

భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణ జన... సరించి మదరాసు రాజధానిలో... ఆంధ్రప్రదేశమును ప్రత్యేకరాష్ట్రము...

స్థాయిసంఘము...

(౧) శ్రీబారిష్టరు ఓ. ల... కర్నూలు—అధ్యక్షులు.

(౨) శ్రీ. వెంకటరమణా... పత్రి, అనంతపురం జిల్లా కార్య...

విభీషణునిహితోపదేశము

వేం. పీ. కవులు (కవితాసమితి) 5/5

అన్న! ఇదేటి న్యాయము, మహాసతి సీతను వీడు మంచు ని
న్నెన్ని విధాల వేఁడిన నీ వించుక యెంచ వదేమి చిత్రమో!
కన్నుల నీరు కాలువలుగాఁ బ్రవహింపఁగ నేడ్చుచున్న దా
యన్నులమిన్న, దాన నిసుమంతయు శ్రేయము నీకుఁ గల్గునే!

ఉ. పట్టిన పట్టు వీడ కల భర్తృవియోగిని సీత నిట్టు లి
క్కట్టులు పెట్టితేని, దశకంఠుఁడు క్రూరుఁ డటంచు లోకముల్
తిట్టవె నిన్ను గట్టిగను; దిట్టతనంబును గట్టిపెట్టి ఇ
ప్పట్టున, బోయి యాజనకు పట్టికి రాముని పట్టుఁ గూర్చుమా!

ఉ. నీవిఁక దుష్టరాక్షసుల నీచపుఁబల్కులు విశ్వసింపకే
పావకనాశనార్థ మవతారము నెత్తిన రామచంద్రునిన్
గావుమటంచు వేఁడు కొనినన్ గరుణింపక పోవఁడన్న! స
ద్భావ మెలర్ప నాతనికె భక్తుఁడ వైన నసాధ్యమున్న దే?

ఉ. రాముఁడు దుష్టరాక్షసవిరాముఁడు, సూరిజనౌఘపాదపా
రాముఁడు, పుణ్యధాముఁ, డభిరాముఁడు, నిర్జిత దుష్టశాత్రవ
స్తోముఁడు, భక్తహృత్కుముదసోముఁడు, పూరిత దేవతామనః
కాముఁడు, వాని తోడ నీకఁ గయ్యము మానుమ! నెయ్యమూనుమా

సీ. ఇంచు కంతైన నీ వెత్తజాలని హరువిల్లు ముక్కలుగఁ గావించె నెవఁడు!
నినుఁ గెల్చు కార్తవీర్యుని బాహులనుద్రుంచు పరశురాముని భంగపఱచె నె
కైలాసగిరి నెత్తఁ గల నిన్నుఁ గట్టిన వాలిని వధియించి వఱలె నెవఁడు!
నీకుడిభుజములై నెగడిన ఖరదూషణాది రాక్షసులఁ దున్మాడె నెవఁడు!
అట్టి రామునితోడఁ గయ్యమున కేలఁ-గడఁగ నెంచితి వకట, నిష్కార
సర్వనాశనమున కేల సైఁచెదన్న!-ధర్మమెటనున్న జయ మటఁ దప్ప

గీ. తమ్ముఁడను, నీకుఁ జెప్పఁగాఁదగినవాఁడఁ-గాను, కాని రామునితోడఁ గయ్య
గాలుద్రవ్వీన సుంతైన మేలు లేదు!-నమ్ము! ముమ్మాటికిదియె ని



సూర్యనారాయణీయము

సంస్కృతాంధ్ర పాండితీమండనులు, సర
తా సంపన్నులు, చతురవాక్కులు,
సిద్ధులు నగు బ్రహ్మశ్రీ శతావధాని
రు శివరామశాస్త్రిగారు నిజామురాష్ట్ర
గని కుక్కునూరుగ్రామమున నెలకొని
దేశోద్ధారకాంధ్ర భాషానిలయ
జరిగిన తన్నిలయ ద్వితీయ వార్షి
క్షత వహించి ప్రాచీనాంధ్ర
యొక్క యౌన్నత్యము, ఇప్పటి
ృతపు విద్యాభ్యాసవిధానము.
దేశవ నీనాడు వెలువడుచున్న పర
స్రము లగు చౌకపారు గ్రంథములవలన
వాఙ్మయాభివృద్ధి, అట్టి పుస్తకములతో
యున్న లెక్కలేని గ్రంథాలయముల
జనము, గ్రాంథిక వ్యావహారిక భాషా
ములవలన భాషావికాసమున కయ్యెడు
టులు, భావకవిత్వము మొదలగు
షయములను విమర్శించుచు మిగుల
గను, భావగర్భితముగను నుపన్యసించి
న్యాసమునందలి కొన్ని పట్టు
బలుగ గ్రహింపదగియున్న

లదు. వ్యావహారిక భాషను గూర్చి యుపన్య
సించుచు సూర్యనారాయణీయమును గూర్చి
యిట్లు చెప్పిరి.

ఈమధ్య ఒక ప్రాచీనపండితులు ఒక సాహసం చేశారు. వారి పేరు చెప్పక ముందు వారిసాహసం చెప్పడం భావ్యంకాదు. వారు మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు. వారు తమ పేర ఒక వ్యాకరణం వ్రాశారు. అది లోగడ వైయాకరణులు అంగీకరింపని ప్రాబంధిక భాషను కొంతవరకు సమ్మతించింది. ఇంకా వ్యావహారిక భాషను స్వీకరించింది.

నీవెల్లా మాట్లాడతావో అల్లా రాయి అనేమాట అక్షరాల పాశంగా ఏకవీ ఎన్నడూ అంగీకరించలేదు. కాని కొంత దానికిదగ్గిలగా 'స్కాట్' I wright as I speak అని అన్నాడు. ఈ వ్యాకరణం అటువంటి మోతాదులోనేవుంది.

దీనిమీద ప్రాచీనపండితులు సవాల్ చేస్తున్నారు. నవీనులు ఇది ఇంకా సంకుచితంగానే వుందని గునుస్తున్నారు.

ఇది చిన్నయసూరిగారి వ్యాకరణంకంటె చాలా తేలిక. చిన్నయసూరి వ్యాకరణం తెలుసుకోడానికి ప్రాణాయామానికి చేసినంత ప్రయత్నం చెయ్యాలి. జీవద్భాషలోవుండే వ్యాకరణం ఇంకో డిదగ్గిర పుస్తకం పట్టకుండా ఉండేటంత తేలికగా వుండాలి. ఆవిషయంలోనూ ఇది చాలాసఫలప్రయత్నం కలది

దో పోయినా ముందు ముందు ఇది పతన ప్రభావాల్లోకి వచ్చి ఇంకా వ్యావహారిక భాషా వ్యాకరణాలను తోవ తీస్తుంది.

శాస్త్రిగారి పై వాక్యము ఈగ్రంథప్రయోజనమును తెలియజేయుచున్నవి.

భావకవిత్వము

మఱియు పై యుపన్యాసమున శ్రీ శాస్త్రిగారు భావకవిత్వమునుగూర్చి చెప్పినమాటలు సమంజసముగ నున్నవి. అవి యిట్లు కలవు:

భావకవిత్వము

సంకట్లో సక్షామిత్య్యా అని భావకవిత్వం ఒకటి వచ్చింది. ఈ భావకవిత్వం అనేమాట లిరిక్ అనేదానికి తర్జుమా. ఇది సరియగు తర్జుమా కాదని అందఱూ అంటున్నారు. పోనిండి. అనోరూఢపదం అని అనుకుందాం. ఈ భావకవిత్వాన్ని పెద్దలందఱూ ఏకకంఠ్యంగా తిట్టుతూవున్నారు. ఎందేత? భావకవిత్వ మనేముద్రతో బయలుదేరే ఈకవిత్వము ఇంటిల్లిపాదీ ఎవరికీ తెలియడము లేదు. కొన్ని తెలిసేవి ఉన్నవి. కాని అవి తెలియడం లేదు. ఇది గ్రాంథికభాషే అయినప్పటికీ ప్రాచీనులకు నవీనులకూ సమంగానే తెలుస్తూవున్నది. ఈగ్రాంథిక భాషలో విచిత్రమైన అప్రయోగాలువుంటవి. మచ్చుకు ప్రభ్వణి, వక్షోపీఠము, నాయకి (నాయికార్థంలో) ఇంకా అర్థానుస్వారకల్పనలు, శకటరేఫకల్పనలు ఇవి తీసిపారేస్తే ఇబ్బందిలేదు. కాని సృష్టిసేమాత్రం విశ్వామిత్రసృష్టే. వైయాకరణంగా తప్పైనా వ్యవహారంలో వుండేమాట వేస్తే ఆక్షేపతొందరలేదు. కొత్తప్రత్యయాలు కొత్తఅర్థాలు సృజిస్తే ఆసృష్టికి వెంటనే నష్టివస్తుంది. వ్యావహారికభాష కోరేపండితులైనా ఆవాసనను తప్పుకోలేరు.

అయితే ఒక్కటి. వాసనమకూడా అతిక్రమింపజేసేటంత కవిత్వం అందులో వుంటే అదీ ఆదరణీయమవుతుంది. ఉపనిషద్భాష్యంలోని వ్యత్యయాలను (నేటికి వ్యత్యయాలు) అతిక్రమించి మనం చదువుకోవడం లేదా? శేమున్నను తొలగించామా? షేక్స్పియరును ఎవరైనా ఆఁ అనగలరా?

ఇంకా ఈ భావకవులకు తమ భావాలను స యునభాష లేదు. మనసుపోనపడని ఆభావములోని గుణములను మనము ఎట్లా నిరూపించగలము? రచించే భావ అంతా సాంకేతికంగా కనిపిస్తుంది. ప్పకు పిల్లవాళ్లు ఇతరులకు తెలియకుండా ఉండేటం కొత్తకొత్త సాంకేతిక - అక్షరాలు, సాంకేతిక భా కల్పించుకొని ఉత్తరాలు రాసుకొనేటందుకు తమ తాము మాట్లాడేటందుకు ఉపయోగిస్తారు. అట్లానే నిన్నీ వారివారికవితలో వారికిమాత్రమే ఉపయోగిస రావలెను. అందఱికే ఇది తెలిసేదే అని ఎవళ్లయి ఒకవేళ వాదిస్తారా నిజం గ్రహించడానికి లోకం ఉంటుంది.

ఇందులో ఖండింపదగినవిషయం మరొకటివు ఈభావకవుల్లో ఎప్పుడూ తనగొప్పదనాన్నే రా కోసం; ఎప్పుడూ పదాలతో లేనియేమకుం ఏడవ ఎప్పుడూ దుఃఖాన్ని విశ్వసించడం. ఈయేమకుంపు, త ఖమూ Perennialmel ancholia. ఇటువంటి Hy chondria ఎంతవరకైనా కనుచ్చుకుంటే అంతేమం మనస్సైనా బాగుపడుతుంది. ఎప్పుడూ తనగొ నాన్నే రాసుకుంటే లోకాని కేమీ మెప్పుండేదు క లోకం చెప్పుకోవలసినగొప్పదనాన్ని తామే చెప్పు టున్నారు.

ఆంధ్రకావ్య వాఙ్మయము-భవిష్యత్ స్థి

ఆయుపన్యాసము యొక్క ఉపసంహ మున మున్ముందు ఆంధ్రవాఙ్మయమునకు నున్న దుర్గతినిగుఱించి శాస్త్రిగారిట్లునుడివి

ఉపసంహారము

శ్రీతిరుపతి వెంకటకవులతో ప్రాచీన కవి ఆగిపోతుంది. అందులకు మనం విచారించనక్కఱ లే ఇక ఇంగ్లీషు ప్రధానంగా చదువుకొని తెలుగులో క చేసేవారే కవులు కాబోతారు. ఇక దేశదేశాలూ పట్నాలలో గ్రామాలలో కవితావాసనను సా అనుభవింపజేసి సర్వత్ర కొంతకొంతమంది కవు సృష్టించే ప్రాచీన కవులు ఆగిపోతారు. ఇకము

ఏదో ఉద్యోగ- జవానాలో ఉండి ఏవో పత్రికలకు సరిపైన భావకవిత్వము వ్రాసేవారో, లేక ప్రచురణకర్తలకు పుస్తకములు రచించి అమ్ముకొనేవారో మనకు కవులు కాబోతారు. దీనికి మనం విచారింపవలసిన పనిలేదు.

కవులపుస్తకాలు వారిముఖతా విని రాసుకొని యావజ్జీవం దాచుకోవాలిసిన కాలం అసిపోయింది. పండితులవద్ద అట్టే మొట్టికాయలు తినవలసినకాలం తీరిపోయింది. అచ్చుకూటాలు దిక్కున్నీలు భాండాగారాలు వెలసినవి.

"దీని కేమనము విచారింపవలసిన పనిలే" దన్నారు శాస్త్రిగారు. నిక్కమే. దేనికిగాని విచారించి చేయునది లేదు. కానున్నది కాక మానదు. కాని ఆంధ్రవాణికి అట్టిస్థితి కలుగకుండ నివారించుటకయి యీనాటి విద్యాధికులు, వారితోపాటు శ్రీమంతులు చాలినంతవఱకు ప్రయత్నింపక యుపేక్షింతురేని యదియాంధ్రవాణీపట్ల వారు కావించు మహాపచారమునకంటె నొం డెద్దియు కానేరదనుట సాహసమునగూడదు.

నీలువిగ్రహ సత్యాగ్రహము చెన్నపురి

నవంబరు మాడరన్ రివ్యూ యీవిషయమున ఇట్లు సలహా ఇచ్చుచున్నది.

నీలువిగ్రహమును దీసివేయించుటకుగాని, పగులగొట్టుటకుగాని, లేక విరూపమును గావించుటకుగాని, ప్రయత్నములను జేయుచున్నవారిపూనిక నైతికముగ నుచితమయినదే. కాని యందుకయి కైళ్లకు బోవుట యుచితముకాదని తలంతుము. భారతదేశమునందలి బ్రిటిషు ప్రభుత్వమువారు తమగొప్పను, నాగరికతను ప్రకటించుకొనుటకు ఇతరవస్తువులతోపాటు నీలువంటి క్రూరుడు, కుటిలుడు నగువాని ప్రతిమనుగూడ నుంచుకోతలంతురని అట్లేయుంచుకొని యానందింపనిండు. సైనికులు నిర్వర్తించిన యుత్కృష్టధర్మజ్ఞాపకచిహ్నమును దీసివేయించుటకయి ప్రయత్నించి చెఱసాలలయందు బాధపడుటకంటె చెన్నపురమున నొకానొక బహిరంగస్థలమున నీలుకావించిన యమానుషచర్యల ప్రకటనమును శాశ్వతముగ నేల కావింపరాదు? కేయిగారు రచియించిన సిపాయియుద్ధచరిత్రయందలి కొన్ని పట్టులీపనికి జాలినవి.


ఈ విగ్రహమును దీసివేయించుటకై చెన్నపురమున దీవ్రప్రచారమును జరుపుచున్నవారీసలహాను అంగీకరించి తమప్రయత్నమును విరమింపజాలరని తలపవచ్చును.

అజంతాచిత్రములు

౧. 'బుద్ధపట్టాభిషేకము'

గుహాలయము ౧౭


సిద్ధార్థుకు బుద్ధత్వమును పొందినవిధ మయము చిత్రించుటకు బౌద్ధశిల్పులకును, వ్రాయుటకు బౌద్ధకవులకును నొకప్రాజ్యప్రకరణము. ఈచిత్రమునందు బుద్ధునిపట్టాభిషేకము నతిగంభీరముగ చిత్రించిన బౌద్ధచిత్రకారుల భక్తి కడుప్రశంసనీయము. బుద్ధుడొక వజ్రస్థాపితసింహాసనమున బోధముద్రను గూర్చుండియున్నాడు. ఆయన శిరముచుట్టును పరివేషము కలదు. పరివేషమున కిరుప్రక్కల దేవశిశువులు పుష్పమాలికల గొనివచ్చుచున్నారు. బుద్ధునిపార్శ్వములయందు వామమున 'పద్మపాణియు,' దక్షిణమున వజ్రపాణియు నున్నారు. ఇరువురిచేతులయందును చామరములు కలవు. బుద్ధునిపాదములక్రింద పీఠమొకటి కలదు. చిత్రమున కుడిప్రక్క నేలపై నాసీనులై పదునేడుగురు వృద్ధులును, యౌవనులును అగు యతులు బుద్ధుని స్తుతించుచున్నారు. వీరు బుద్ధుడు తొలుత జ్ఞానమార్గమునకు ద్రిప్పిన యేనుబదిమంది మహాశిష్యులలో, ప్రముఖులై యుండనోపుదురు. వీరిపైన బుద్ధసందర్శనార్థము వచ్చినవారు నలుగురుపురుషులు అశ్వారూఢులు కలరు. అందొకడు పారసీకునిదుస్తుల ధరించియున్నాడు. ఎడమప్రక్క బుద్ధదర్శనార్థము నానాదేశములనుండి వచ్చినరాజులును, రాజకుమారులును సేవకులు కలరు. వారివెనుక కత్తులను, కేడెములను ధరించి కొంత



౧. పట్టాభిషేకము

పరివారము కలదు. వారివెనుక అశ్వారూఢులు ఇరువురుపారసీకులు కలరు. బుద్ధునిపాదములకడ నిరువురు పూజచేయుచున్నారు.

పటమున పైభాగమున నుండునది బుద్ధుని మరియొక చిత్రము. బుద్ధుని పరివేష్టించి యనేకులు పరివ్రాజకులు చామరముల ధరించియున్నారు. కొందరు చిత్రవి-ములగు తలపాగల ధరించినవారుకూడ కలరు. కుడిప నొకగజముపై నొకరాణియు నంజలీబద్ధయై బుద్ధ ర్పించుచున్నది. ఆయననుచుట్టి యనేకపరివారము చామరపతాకముల ధరించియున్నది. వారిపైన



౧. సందర్శనము

పురవాసులు కేలుడనన్నల మోడ్చి బుద్ధుని సేవించుచున్నారు. ఎడమప్రక్కగూడ నకేసలు గజారూఢులై వచ్చియున్నారు. గజములకుగల యాభరణములమాల్యములును అతిసుందరములునై యున్నవి. చిత్రమంతయు భక్తిరసాత్మకమయి చాలఅందముగా నున్నది. చిత్రపరిమాణము 11'-౬" × 8'-8",

౨. సందర్శనము

గుహాలయము ౧౭

ఈచిత్రమున అధిపుడొక దున్న తాపసమున నొక దిండునానుకొని తన్ను దర్శింపవచ్చిన యొకపరివ్రాజకునితో సంభాషించుచున్నాడు. రాజదర్శనార్థము వచ్చిన పరివ్రాజకుడు,రాజునకు ఫలముల సమర్పించుచున్నాడు. అతని కొక నపరపుగొడుగు కలదు. రాజు వెనుక నొకపనికత్తె జలకుంభమును కలిగియున్నది. పరియొక స్త్రీ చామరమును ధరించియున్నది. కుడిప్రక్క రాజపత్నియు, ఇరువురుపుత్రులును కలరు. పుత్రులలో నొకడు తనతండ్రి యానుకొనియుండు దిండు నానుకొనియున్నాడు. రాజపత్ని యొకపీఠముపై నాసీనయైయున్నది. క్రింద ముఖ్యులు రాజునుదురు పరస్పరము సంభాషించుకొనుచున్నారు. కుడిపైపు క్రిందిభాగమందు రెండుమాసములు కలవు. ఎడమప్రక్క ద్వారపాలకు డొకడు ఖడ్గధారియై నిలిచియున్నాడు. రాజువెనుక భవనాంతర్భాగమును మఱుగుపఱచుచు నొక తెర కట్టబడియున్నది.

విఘ్నేశ్వరుడుకూడ ఒక దేవుడేనా?

కడచిన భాద్రపదమాస భారతిసంచికలో శ్రీకుందూరి ఈశ్వరదత్తుగారువ్రాసిన 'విఘ్నేశ్వరుడుకూడ ఒక దేవుడేనా?' అను వ్యాసమును జూచి విజయనగరము నుండి శ్రీవేలూరు సూర్యనారాయణరావుగారు 'విఘ్నేశ్వరుడు ఒకదేవుడే' అను పేరున ఒకవ్యాసమును, తెక్కలినుండి శ్రీ యల్లాపంతుల జోగయ్యగారు 'వినాయక తత్త్వము' అను
పేరున నొకవ్యాసమును, రచియించి భా
ప్రకటనార్థము పంపినారు. మొదటి
విఘ్నేశ్వరుడు, రుద్రుడు శ్రీ దత్తు
వ్రాసినట్లు ఆదిమనివాసులగు ఒకజాతి
కులుగాక పరదైవతములే యని శ్రుతిస్
పురాణాదులనుండి బహుళ ప్రమాణము
జూపుచు వారి మాహాత్మ్యమును జాటి
రెండవవారు, విఘ్నేశ్వరునికిని, తచ్చిహ్న
లకును, తత్త్వమార్గమున సప్రమాణ
సర్థనిరూపణమును కావించినారు. రెండు
ములును భారతీయులకు సహజసిద్ధ
ఆస్తికబుద్ధిని, దైవభక్తిని పెంపొందింప
యున్నవి. శ్రీ దత్తుగారి వ్యాసమిట్టి
లోనిది కాదు. కేవలము లౌకికజ్ఞానజన్య
నూహామాత్రముచే కల్పింపబడినది. వెని
కొందఱు చరిత్రకారుల ననుసరించి దత్తు
పదార్థమును బురస్కరించుకొని ఊహి
రచియించిన వ్యాసమును పై రెండు వ
ములు నెదుర్కొనజాలవు. చరిత్రాధార
ననుసరించి దత్తుగారి క్రొత్తయూహను
ర్పింపగలవ్యాసమునకు 'భారతి' స్వాగత
జెప్పును.

—సంపాదకి

వృక్షముల హృదయము

జయంతి ప్రభవ శరదృతువు సంచి
శ్రీ వుప్పల లక్ష్మణరావుగారు వృక్షముల
దయమును వ్యాసమున వృక్షముల హృ
సంచలనమును కనుగొనుటకు శ్రీయుత
దీశచంద్ర జోసుగారు కనిపెట్టిన యంత్ర

...మును, అదిచేయుపనిని తెలిపినారు. ఆవిషయ...క్రింద నుద్ధృతమైనది.

టినముసూదితో సంబంధము కలిగిన, మిక్కిలి సున్నితమగు మొక్క గాల్వనామీటరుండును. ఈ యంత్రమునకు బోసుగారు "విద్యుత్ హృదయశోధిని" యని పేరిడియున్నారు. ఈ యంత్రమందుండు ప్లాటినపుసూది క్రింద చెట్టుయొక్క ప్రకాండమునుంచి మరను మెల్లగా త్రిప్పిన ఆసూది క్రమక్రమముగా కాండలోనికి లోతుగా ప్రవేశించును. అట్లు ప్రవేశించి నందు చర్మముక్రింద నుండు వివిధములగు కణసంహతులను (టిష్యూస్) స్పర్శించును. మొదట సూది బహిశ్చర్మమును స్పర్శించును. తరువాత మెత్తని గుజ్జువంటి కండరమును దానితరువాత అంతకంటె లోతుగనున్న అంతశ్చర్మమును, దాని తరువాత యింకను లోతుననుండు వివిధములగు నరములను, నీటి నాళములను స్పర్శించును. ఇంతవరకు గాల్వనామీటరునందు యెట్టిమార్పును కలుగదు. యంత్రమందుండు ముల్లు కదలక శాంతస్థితియందుండును. తరువాత ప్లాటినముశోధిని నరములను నాళములను దాటి వాటిక్రిందనుండు హృదయ కణములను స్పర్శించును. ప్రాణశక్తిని కల్గి నిరంతరము ముడుచుకొనుచును, తెరచుకొనుచును ఉండే కణములను శోధిని తాకినవెంటనే గాల్వనామీటరందునుండు ముల్లు అద్భుతమగు చలనమును చూపును. లయప్రకారము ముందుకును వెనుకకును ఆముల్లు తిరుగాడుచుండును. జీవములేని కణములందు విద్యుచ్ఛక్తి పుట్టదు. సజీవములైన హృదయకణ



శ్రీయుత జగదీశచంద్రబోసు గారు

మన దేహమందు హృదయము పనిచేయునపు...ను కొంత విద్యుత్ప్రవాహముత్పత్తియగుచుండును. ...ములయొక్క హృదయము పనిచేయునపుడు కూడా ...త విద్యుత్ ప్రవాహ ముత్పత్తి యగుచున్నది. ...గారిచే చెట్ల హృదయమును నిరూపించుటకును, ...దేహములందు నీరెట్లు ప్రవహించుచున్న దను సమ...పూర్తి చేయుటకును నిర్మించిన యంత్రమందు ...తిసూక్ష్మమగు ప్లాటినముసూది ఒకటియున్నది. ...ది ఒకత్రాసుకొనకు అతికబడియుండును. ఈప్లా

ములే విద్యుచ్ఛక్తిని పుట్టింపగలవు. హృదయసమానమగు అంగము వృక్షములందు గూడ గలదనియు, మనలో హృదయమెట్లు రక్తము తోడుచున్నదో, వృక్షముల హృదయము కూడ నట్లె లెక్కప్రకారము లయనవలంబించి నీటిని, ఆహారరసమును తోడుచున్నదని ఈహృదయశోధిని యంత్రమువలన మనకు తెలియుచున్నది. ఈగాల్వనామీటరు నందుండు ముల్లుపై సన్నని వెల్తురు కిరణమును ప్రసరింపజేసి ఆకిరణమును ఒక తెరపై పరావర్తనము చేసినయెడల బింబము తెరపైపడి చలనము కోటిం

తలు వృద్ధిఁబొంది ముందునకు వెనుకకును తాండవమాడుచు మాపరుల కత్యైశ్వర్యము కలుగ చేయును.

ప్రజాస్వామిక పరిపాలనము

ఆసంచికయందే శ్రీయుత డాక్టరు వంగల శివరాం (యం. ఏ., పి. హెచ్. డి. (హార్వర్డు) యఫ్. ఆర్. హెచ్. యస్. రాజనీతి పండితులు, లక్నో విశ్వవిద్యాలయము)గారు ఆంగ్లమున వ్రాసిన వ్యాసము ననువాదము 'ప్రజాస్వామ్యము విఫలమైనదా' అనుపేర నొక యుత్తమతరగతికి జెందిన వ్యాసమున్నది. వెనుకటి ఉత్తమరాజనీతి తత్త్వజ్ఞులు కొందఱియొక్క సిద్ధాంతములను, ప్రపంచమందలి భిన్న భిన్న రాష్ట్రములయందలి వెనుకటి, యిప్పటి పరిస్థితులను పురస్కరించుకొని ప్రజాస్వామిక పరిపాలనమునఁలని సాధక బాధకముల నందు శివరాముగారు చక్కగా చర్చించి తత్ప్రయోజనములను ఇట్లు వివరించినారు.

ఒకవంశమువారు తమ మేలుకొరకే రాజ్యము చేయవచ్చును. ఒక తెగవారు కూడా అట్లే తమ తెగ మేలునే కాంక్షించి పరిపాలింపవచ్చును. ఈరెండు సందర్భాలలో కూడా పరిపాలకవర్గానికి బయటనున్న వారి క్షేమమునకు భంగముకలుగుతుందికాని ఆదేవిధముగా ప్రజలే తమక్షేమమునే అభిలషించి పరిపాలిస్తే, అప్పుడు ఎవరి ప్రయోజనాలు (interests) వదలివేసినట్లు? కొన్ని కొన్ని రాష్ట్రాలలో ప్రజాస్వామిక పరిపాలనావిధానములో ఏలోటుపాటులున్నా ప్రజాస్వామ్యమనే ఆదర్శము మాత్రము స్వతంత్రజాతులకూ, పరాధీనజాతులకూ కూడా ఉత్తేజము కలిగింపక మానదు. వేర్వేరు రాజకీయ సంస్థల పరస్పరసంబంధమును నిర్ణయించడానికి నానాజాతిసమితి వంటి నూతనసంఘములకు ఈఆదర్శము మార్గదర్శకమైన వెలుగువలె ఉన్నది. దీనిలో ... కమహత్తు ఉన్నది. ఇది వ్యక్తిస్వాతంత్ర్యవాదు... వ్యక్తులకు మాత్రమే ఆదర్శము కాదు. జాతీయవా... వలె పరిమిత సంఘమునకే ఆదర్శమునూ కాదు. ఇం... అన్ని ఉన్నతాదర్శాలూ గర్భితమై ఉన్నవి. ... కంటే రక్కసరాష్ట్రాలతోనూ, జాతులతోనూ క... బంధము ప్రజాస్వామ్యసిద్ధాంతాలమీద ఆధారప... యినట్లయితే ఏరాష్ట్రముగాని, జాతిగాని ప్రజాస్వా... మును అంతరంగిక విషయాలలో నిలుపుకోజాలదు.

ఒక అమెరికా దేశీయుని భారతదేశపరిచయ...

'రెవరెండు ఆర్. యస్. లోరింగు' ఒక అమెరికనుమహాశయుడు కొన్ని నెల... పూర్వం భారతదేశానికి వచ్చినాడు. ఆ... తన్ను సందర్శింపగా చెప్పిన విషయము... మిల్వాకీజర్నలు' అనుఒకపత్రిక ప్రకటించి... దాన్ని మాడర్న్ రివ్యూ (నవంబరుసం... ఉద్ధరించింది. అందులోనుంచికొంత :

"బొంబాయిలోగాని కలకత్తాలోగాని ఒక ... మ్మదీయుడు పవిత్రమైన ఆవును చంపుతాడు. ఆ... హిందువులు తెలిసికొంటారు. వెంటనే పెద్దగలక... ప్రారంభమౌతుంది. లేదా, మేళతాళాలతో హిందు... ఉత్సవంచేస్తూ, మసీదుఎదురుగా ఊరేగుతారు. త... దులఎదుట మేళతాళాలు వాగడంఅంటే మహమ్మ... లకుగిట్టదు. అందుకని వాళ్లుకత్తికట్టారు. ఇక అన... విధ్వంసకారియగు ఒకపెద్దపోరాటం రేగుతుంది. అంతఃకలహాలున్నంతవరకు భారతదేశం తనదేనన్న... సంతో ఇంగ్లాండు ఆ కలహాలుచూస్తూ, లోలోపల... కొంటూ కదలకుండా ఉంటుంది." అని 'లో... అన్నాడు.

నాలుగునెలలపరిచయంలో ఆయనకు భార... పట్టుగలిగిన అభిప్రాయం ఇది. ౮,౦౦,౦౦,౦౦ మ్మదీయులూ, ౨,౨౦,౦౦,౦౦,౦౦ హిందువులూ ఈనాటిభారతదేశం బ్రిటీషుబాధకు ఉడుకుతూ...

క కోపరాశి అని, లోహమయాలైన భారతీయదేవ
ా విగ్రహాలతోను మురుకుబట్టలతోను నిండిఉన్నగది
ో మగ్గంనేస్తూ ఉన్న గాంధిమహాత్మునితో సంభాషిం
వ లోరింగుగారి అభిప్రాయము.

లోరింగు చెప్పినాడు:—"నేను చాలమంది భార
య న్యాయవాదులను, రాజకీయనాయకులను కలుసు
ని మాట్లాడినాను. ప్రపంచయుద్ధంలో వేలకువేలుగ
ారతసేవలను ఉపయోగించుకొనికూడా భారతదేశ
పై ఎడతెగకుండా తన అధికారాన్ని సాగిస్తూనే
న్నందుకు వాళ్లందరూ ఇంగ్లాండుపట్ల విరోధభా
ాన్ని వెలిపుచ్చారు.

"తుపాకి నోటినిచూపి బెదరించి ఇంగ్లాండు సేవ
ను కూర్చుకుంది. తిరుగుబాటు అన్నప్పుడంతా సేవలను
ల్చిపారవేయడానికి వెనకదీసిందికాదు. స్వాతంత్ర్యం
స్తానని చాలామారులు వాగ్దానాలుచేసింది. యుద్ధం
గిసిన తర్వాత వాగ్దానాలమాట వాళ్లలోకలిసిపోయింది
టిషు ప్రభుత్వంఇంకామనని త్తినకూర్చునేఉంది." ఇదీ
ళ్లు నాకు చెప్పింది."

* * * * *

భారతదేశంలో ఇంగ్లాండుప్రభుత్వం నివృత్తిమో
మంటూ 'లోరింగుగారు చెప్పినారు.' "అక్కడ మం
రోడ్లున్నాయి బ్రిటీషువారు నడవడానికి. మంచిహో
ళ్లు, భవనాలు (రాజ్యాంగానికి సంబంధించినవి), రైళ్లు
స్తారంగా ఉన్నాయి. ఇవంతా ఇంగ్లండుకోసమే. అక్క
జనానికి ఇగ్లండుసహాయం ఏమీలేదు. రాజ్యాంగానికి
మస్తానె తయారుచేయడానికి విద్యాశాల లున్నా
ు. భా ర త దే శ ము లో నా టి కి తోంభయి
ంది చ దు వు రా ని వా ళ్లు. ఇం గ్లాం డు ప ని
చ్చినంతవరకు రాబట్టుకోవడమేకాని అక్కడి ప్రజల
షేమం విచారించడానికి కాదు. బ్రిటీషువార్తాపత్రికల్లో
వలరాకపోకల ప్రకటనలనుచూస్తే ఇంగ్లండు అభిప్రా
ం ఏమో తెలుస్తుంది. 'హాంబర్గును, న్యూయార్కును,
ార్సేల్సును' పోయ్యేఓడలు 'అనిఉంటవిగాని' ఇంగ్లండు
పోయ్యేది' అని ఉండదు. 'హోంవర్డు' (ఇంటినికూర్చి
యేది) అనిఉంటుంది. బ్రిటీషువారు భారతదేశమును
చూటస్థానంగాగాని, పనిచేయడానికి వచ్చినస్థానంగాని, తలుస్తారు. ఎప్పుడూ 'ఇంటికి ఇంటికి' అంటూంటారు."

* * * * *

ఉత్తరభారతదేశంలో పత్తి అపరిమితంగా పండుతుంది. బొంబాయికలకత్తాలలో పత్తి మిల్లులు చాలా ఉన్నవి. జనపనార, బొగ్గు, ఇనుముకూడ విస్తారం అక్కడ దొరుకుతుంది కాని ఇదంతా బ్రిటిషువారిచేతులలో చిక్కిపోయింది. దేశీయులకు రాజ్యాంగంలో మాటచెల్లుబడిలేదు. పన్నులు విధించడంతా నీనా, నాకా వ్యాపారాలకు సొమ్మును వినియోగించడం అంతా బ్రిటిషు ప్రతినిధులపనే. రాజ్యాంగసభలోని దేశీయసభ్యులు స్వదేశాభివృద్ధికొరకు ఏదయినా సొమ్ము వినియోగించవలెనంటే అది అనవసరిమాట. అప్పటికి 'పైసానహీం' అని అన్నాడు ఆయన.

"భారతదేశానికి సంబంధించిన అన్నివిషయాలు బ్రిటిషుమంత్రాంగంలో పుట్టాలె. ఇర్విన్‌ప్రభువుగారికి భారతదేశంపట్ల సానుభూతిఉందికాని అధికారంలేదు."

భారతదేశం అంటకలహాలు వదిలిస్తేనేకాని విముక్తినిపొందజాలదని ఆయన అన్నాడు.

* * * * *

"పైజాతులనుండి ఒక్కడుగాని క్రీస్తుమతం స్వీకరించడంలేదు. ఎటుకమాలినవారు, దీనవారు మాత్రమే ఆ మతంలో ప్రవేశిస్తారు. భారతీయులకు ఇపుడు మతబోధఅక్కరలేదు. అనిమతాల్లో వాళ్లు సిద్ధహస్తులు. వాళ్లకు కావలసింది విద్య, విద్యాశాలలు, వైద్యశాలలు, ఆధునిక యంత్రసముదాయం, పాశ్చాత్యపద్ధతుల ననుసరించిన వ్యవసాయం, పరిశ్రమ ఇవి." ఇది ఆయన అభిప్రాయము.

పైవిషయం 'ఇంటివారు వేలుచూపిస్తే బైటివారు కాలుచూపిస్తా'రన్న సామెతకు సరిపోయింది.

హార్మోనియము

'మనోరమ' కార్తిక సంచికయందు శ్రీమతి గోపాలదేవీకన్య (హిందీప్రభాకర) గారు

హార్మోనియము వ్యాప్తినిగూర్చి వ్రాసినవ్యాసమున ముఖ్యాంశము లిందు పొందుపఱుపబడినవి.

ఈవాద్యమున కిపుడపారమైన వ్యాప్తి యున్నది. కొంచెమో గొప్పయో చదువుకొన్న స్త్రీపురుషులెల్లరు ఈజంత్రమును వాయించుట నుంత నేర్చుచుందురు. ఇది సంగీతమున కెంతవఱ కుపకరించునో అరయదగును.

Sunday 'Times' పత్రికలో సర్ మహమ్మద్ ఇక్బాల్, M. A., Ph. D. గారు హార్మోనియమును గూర్చి, "వర్తమానమున హార్మోనియము సంగీతమును ధ్వంసముచేసివైచుచున్నది. సారంగి, చితారు మొదలగువాని లోనుండు మార్దవము హార్మోనియములో లేదు" అని వ్రాసియున్నారు.

ఈఅభిప్రాయము సంగీతశాస్త్రజ్ఞులకు సమ్మతమైనది. నిశ్చయముగ ఈజంత్రమున సంగీతమందలి సారస్యసౌకుమార్యములు చెడిపోయినవి. ఇది నేర్చుకొనుటకు చాల సులభమైనదనుట నిజమే: స్వరము పలికించుటకు వీణ మున్నగువానియందువలె శ్రమపడ నక్కఱలేదు; స్వరమున కిది మంచి ఆశ్రయ మిచ్చును. తక్కినవాద్యముల నందుకొను శక్తి దీనికి లేదు. కావున నిది సులభముగదా యని జను లవలంబింతురు. కాని దీనిచేతఁగలిగే కంఠస్వరములోని స్వాభావిక సౌకుమార్య మణగిపోవును.

వర్తమానమున మహారాష్ట్రమునందును, బంగాళమునందును, మైసూరునందును సంగీతమునకు మంచి ప్రచార మున్నది. అచ్చటివా రీవాద్యము నిష్టగింపరు. వారు, "హార్మోనియ మొక వాద్యముగా పరిగణింతుము కాని దానితో గాత్రము కలిపిపాడుట మే మభ్యసింపము. ఏలయన, దీనివలన విద్య వృద్ధిపొందదు. కంపము, గమకము మొదలగునవి హార్మోనియము పలుకనే పలుకదు. హార్మోనియములో పాడెడివారికంఠమున సూక్ష్మస్వరములు ఉద్భవింపజాలవు. ఏలయన, వారు తొలుతనొక చక్కని వాద్యమున కోమలస్వరములు పలికించి పలుకు టభ్యసింపనేలేదు." అని చెప్పుదురు. సంగీతవేత్త లిప్పటికిని తంబుఱ, వీణ మొదలగునవే సహాయజంత్రములుగా నుపయోగింప నిశ్చయించుచుందురు. ఇవి మన ప్రాచీనవాద్యములు. వీనివలన గలుగు స్వత[...] సంగీతజ్ఞానము హార్మోనియమువలన గలుగదు.

సంగీతప్రియులకు ఒక్క విన్నపము: [...] మర్మము నెఱిఁగి ఆనందింపగోరువారు మొదట హా[...] యముతో గొంతుక భగ్నము చేసికొనవలదు. ఈ [...] ము కంఠమాధుర్యమును నిలువనీయదు.

అభ్యాసమునకు ప్రాచీనవాద్యములే [...] నుపకరించును. సంగీత జ్ఞానము కలిగి, స్వతంత్ర[...] కల్పన మలవడిన తరువాత ప్రక్కవాద్యముగా నిది [...] యోగించుకొనవచ్చును: అప్పుడు భయము లేదు.

భవిష్యత్సమరము

'ఫార్వర్డు' సంవత్సరాదిసంచికలో [...] గోపాలుముకర్జీ గారు భవిష్యత్ప్రపంచ[...] మునుగూర్చి చర్చించుచు ఇట్లు చెప్పినార[...]

కసాయివాడు వధ్యస్థానమునకు పశువులను[...] వట్లు ఇప్పటియూరపీయ రాజ్యాంగములు తమప్ర[...] ప్రపంచయుద్ధమునకు పురికొల్పుచున్నవి. అన్ని జ[...] జనసామాన్యము తన తన జాతికి చెందిన రా[...] వేత్తల సామాన్య రాజకీయపద్ధతులకు విరు[...] ప్రవర్తించిననే కాని దైవసృష్టమగు నీప్రపంచ[...] అమంగళకరమగు నీభవిష్యన్మహాపదను నివారింప[...] దేదియు లేదు. దీనికి కారణములను ఇక్కడ [...] రించి చెప్పనక్కరలేదు. కాని పాశ్చాత్యరాజ్యా[...] లకు ప్రపంచశాంతియందుగల అభిరుచి, పట్టుసల[...] పులికి శాఖాహారముపైగల అభిరుచి, పట్టుదల వం[...] టాలంకారికము.

వానయేల తక్కువగ కురియుచున్న[...]

కడచిన యేబదిసంవత్సరముల వాతావరణ వివర[...] బట్టి వాన నూటనొకవంతు తగ్గినట్టు తెలియవ[...] న్నది. సూర్యరశ్మియందలిమార్పు మొదలయిన శా[...] క్తులే యందుకు కారణమని తలచుచుండిరి. కాని [...] ర్ధుడగు భారతీయ వాతావరణ శాస్త్రజ్ఞు డొకడ[...]


శకారణమును సూచించినాడు. అది యుక్తియుక్తము
నున్నది.

సముద్రమున ప్రయాణముచేయు కొన్నిఓడలు
బొగ్గుకు బదులు చమురును ఉపయోగించుకొనుచున్నవి.
చమురు నీటిపై ఒకఅంగుళమున ౧,౦౦౦,౦౦౦-వ
ంతుదళసరియైన పొరగా ఏర్పడుచున్నది. వానకు ప్రధా
కారణమగు ఆవిరి సముద్రపు నీటినుండి యెగయుటకు
పొర అడ్డుదగులుచున్నది. కావున వానతక్కువగకురియు
న్నది అని యాతడుసూచించిన కారణము.

[టిట్ బిట్సు—౧౯-౧౧-౨౭]

ఆకాశయానమగు సైకిలు

ఇదిభూమిమీదగాక ఆకాశములో ప్రయాణము
సేయుటకనుకూలమైనత్రొక్కుడుబండి. ౩,౦౦౦ అడుగు



యెత్తున గంటకు ౪౦ మొదలు ౫౦ మైళ్లవరకు
ప్రయాణముచేయవచ్చునట. మామూలుత్రొక్కుడుబండి
లెనేయుండి, యాకాశమున యెగురుట కనుకూలము
గానమర్చబడిన రెక్కలు వెనుకచక్రమునకు గొలుసుతో
కట్టబడియున్నవి. దీనివిలువ ౬౦ పౌనులు. దీనినినిర్మిం
చినవాడు 'వియన్నా' నగరములోని 'మెకేలురోవస్టరు'
అను ఇంజనీయరు. ఇట్టియేర్పాటువల్ల అసహ్యములుగా
నుండు రోడ్లమీదప్రయాణము చేయుటచే గలుగు ఇబ్బం
దులు తొలగునని యాతని యభిప్రాయము.

[౧౯౨౭, అక్టోబరు ౨౯-వ తేది స్త్రీయ
పత్రికనుండి.]

వన్యజంతువుల జీవితకాలము

వన్యములగు పశుపక్ష్యాదులు స్వస్వనియమితజీవిత
కాలము సంపూర్ణముగ జీవించుటకు అవకాశములు చాల
విరుద్ధముగానుండుటచే కొన్నిమాత్రమే పూర్తిగా జీవిం
పగలుగుచున్నవి. లేకున్న వానిలో ననేకములు మను
ష్యునికన్న చాలఎక్కువకాలము జీవించును.

రోగముల, ఇతరజంతువుల యుపద్రవముల మాట
యటుండ విరుద్ధవాతావరణపరిస్థితులు, ఆహారాభావము,
వేటకాండ్రు మొదలయిన శత్రువులనండియాత్రలు, మొద
లయినవి వాటియకాలమరణమునకు కారణములగుచున్నవి.
ఇన్నిటినితప్పుకొని సంపూర్ణాయుఃకాలము జీవించుచోని
అవి యీక్రింద సూచించినన్ని యేండ్లు జీవింపగలవు.

జంతువులు	వయఃకాలము-సంవత్సరములు
ఏనుగు	౧౫౦ మొ. ౨౦౦ వరకు
ఖైరి	౧౬-౨ ,,
బోరువ	౧౧౫ ,,
గరుడపక్షి	౧౦౪ ,,
హంస	౧౦౩ ,,

ఖాళ్లు, సముద్రపుబాతు, మాలకాకి, చిలుక, తాబేలు

	౨౦౦–౩౦౦	వఱకు
సీటిగుడ్లగూబ	౪౦	,,
ఖడ్గమృగము	౫౦	,,
మొసలి, గోదురుకప్ప	౪౦	,,
చేడిసచేప, గండుచేప	౧౫౦	,,
గజ్జము, గాడిద, అరేబియాదేశపు ఒంటె, ఎలుగుబంటి	౪౦–౫౦	,,
కుక్క, కోడేలు	౧౦–౧౫	,,
అడవిపంది	౨౦–౩౦	,,
ఉడుత	౧౦–౧౨	,,
పెంపుడుకోళ్లు	౧౫–౨౦	,,
గుడ్లగూబ	౬౮	,,

[టిట్ బిట్సు — ౧౯-౧౧-౨౮]

దక్షిణభారతదేశమున హిందీవిద్యాభ్యాసము

భారతదేశమున నెక్కువభాగములయందలి జనులు హిందీమాటాడువారు. వ్యాపార పారిశ్రామికప్రపంచమున చాలవఱకు హిందీభాష వాడుకలో నున్నది. కావున మాతృభాషతోపాటు ఎల్లభారతీయులకు హిందీభాషను నేర్చుకొనుట యావశ్యకము. చెన్నపురిదక్షిణభారతహిందీప్రచారసభవారు సం. ౧౯౧౮ మొదలు ౧౯౨౭ వఱకుగలకాలముయొక్క కార్యనివేదికను ప్రకటించినారు. దానివలన హిందీభాషాప్రచారాభివృద్ధి విశదమగుచున్నది. ప్రచారగ్రంథమాలయందు ప్రకటితములైన ముప్పదిగ్రంథములలో కొన్నిబాగుగ అమ్ముడుపోయినవట. వానిసంఖ్య: ౩౦,౯౦౦, –౧,౪౦౦, –౧౦,౯౦౬, –౧౦,౫౯౭, –౭,౭౫౦, –౭,౯౦౦, –౫,౨౯౦ ప్రతులట.

౧౯౨౨ సం. మొదలు, ౧౯౨౮ సం. వఱకు గల ౬ సంవత్సరములలో సభవారు జరిపిన వివిధపరీక్షలలో క్రమముగ ౪౬౪, ౧,౧౩౬, ౬౯౫, ౯౭౮, ౮౪౦, ౫౪౮ అభ్యర్థులు పరీక్షితులయిరట.

అభ్యర్థులసంఖ్య క్రమముగ తగ్గమవచ్చినను సభవారు తమప్రచారప్రయత్నమును పట్టుదలతో కావించుచుండుట సంతోషదాయకము.

భారతీయప్రాచీనచిత్రకళ

భారతయుద్ధచిత్రములు: 'అక్బరు'
వర్తికాలమున చిత్రింపబడినవి ఈ సంచిక
దున్నవి.

౧. పద్మవ్యూహము. మహాభారతయుద్ధము
మన్యుడు దీనిని భేదించి ప్రవేశించి తుద కందు వం
వధింపబడెను. ఇది 'రాజంనామా' లోనున్న వర్ణ
మునుండి తయారుచేయబడినది. దీనిని అక్బరుకాల
ప్రసిద్ధినిగడించిన 'దస్వంతు' అను చిత్రకారుడు
రూపమున చిత్రించినాడు. 'తులసి' అను వర్ణచి
రుడు వర్ణచిత్రమును జేసినాడు. ఇందలివర్ణసామరస్య
ప్రకాశము అప్పుడుచిత్రించిన చిత్రమునందువలె న
ముగ పొడకట్టుచుండును. చిత్రమునందలి వివరములు
స్ఫుటముగా నున్నవి. దీని కింద చక్రవ్యూహమని
పెట్టినారు.

౨. భారతయుద్ధమున పదునేడవదినమున
ర్తదేశాధీశుడగు సుశర్మకును, అర్జునకును ఘో
ద్ధము జరిగినది. అందర్జునుడు సర్పాస్త్రమును ప్ర
గించినాడు, సుశర్మ గరుడాస్త్రమును ప్రయోగించి
సర్పములను గరుడుడు మ్రింగుచుండుట చిత్రమున
నగును. రేఖాచిత్రకారుడు: "జనక్;" వర్ణచిత్రకా
"భోరా."

౩. ధర్మజునితో పోరాడి మద్రపతియగు
డు నిహతుడైనాడు. శల్యుడు శత్రువుయొక్క ధర
ర్గానువర్తనము నంగీకరించుచున్నాడో యన ముక
సాగిలబడియున్నట్లు చిత్రింపబడినాడు. రేఖాచి
రుడు: "దస్వంత్;" వర్ణచిత్రకారుడు: "భగవాన్

౪. కాంచేయమధ్యము దగు భీముడు దుశ్శా
జంపి జూదమునాటి ప్రతిజ్ఞప్రకారము రక్తమును
టబట్టి త్రాగుచున్నాడు. 'జగన్' అనుచిత్రకారు
క్కడే యీచిత్రమును చిత్రించినాడు.

౫. ధర్మరాజు అశ్వమేధమునకై విడిచిన
శ్వమును రక్షించుటకై దానివెంట బోవుచున్న అ
సరస్వతదేశాధీశు డెదుర్కొని అతని రథమును
మునకు గొంపోయెను. హనుమంతుడు తనవాల

రథమును మరల క్రిందికిదింపి అర్జునునకు జయమును గలి
చెను. రేఖాచిత్రకారుడు: "బసవన్;" వర్ణచిత్రకా
డు: 'ఫరోఖ్ చేల.' పైనాల్గుచిత్రములు 'రాజంనామా'
నివి. అవి సలక్షణముగను, సుందరముగను ఉన్నవి.
న్నిటిలోను స్త్రీలు చాలఅందముగ చిత్రింప
డినవి.

[ఇండియన్ ఆర్టు అండు ఇండస్ట్రీ జర్నలునుండి]

వ్య వ సా య వి ద్య

ఈ విద్యను ఉన్నతపాఠశాలల యందును, కళా
శాలలయందును నేర్పుటనుగూర్చి ఆలోచించుటకు
పంజాబు మంత్రివర్గమువారు ఒకసంఘము నేర్పరిచిరట.
దేశభాషలయందు విద్యను గరపు మాధ్యమిక పాఠశాలల
యందును వ్యవసాయవిద్య లభించునటుల చేయు సాధనము
ను విచారణసంఘమువారు దెలుపవలె ననిరి. వ్యవ
సాయశాఖవారును, విద్యాశాఖవారును కలిసి పని
చేసి సాధనముల నరయవలెను. ఎంతవర కట్టు పని
చేయుటకు వీలుండునో ఆలోచించి తెలుపవలెను.
ప్రంతకుముందొకపుడు దేశభాషాపాఠశాలలయందును,
ఇంగ్లీషు, దేశభాషలను గరపు మాధ్యమికపాఠశాలల
యందును, వ్యవసాయవిద్యను దేశభాషయందు నేర్పుట
కొకవిధానమును పంజాబు ప్రభుత్వమువారు ప్రవేశ
పెట్టిరి. దానివలన 'ప్రయిమరీ', 'వార్మలు' పాఠశాల
లకు చిన్నతోటలను వేయుటకు స్థలమును, దేశభాషలోనే
విద్యను గఱపు మాధ్యమిక పాఠశాలలకు (మిడిలుస్కూలు)
చిన్నపొలములను ప్రభుత్వమువారు చేర్చిరి.

ఇంతవరకు జరిగిన పని ఎంతవరకు ఫలోన్ముఖ
మను గాంచినదీ, ముందేమిచేయునదీ నిర్ణయించి తెలు
పుటకే పై సంఘము నియమింపబడినది

చెన్న రాజధానిలోగూడ ప్రభుత్వమువారు వ్యవ
సాయ విద్యను ఉన్నత పాఠశాలలయందును, కళాశాల
యందును నేర్పించు విషయమును గూర్చి ఆలోచించుట
అవశ్య కర్తవ్యము. వృత్తివిద్య యను పేరుతో తృప్తి
చెందక వ్యవసాయమును ఒకవిషయముగ, పట్టభద్రు
లగుటలోనే పూర్తిచేసికొను సహాయమును చేయుట
లాభకరము. ఇల్లు, ఒడలు గుల్లచేసికొని పట్టభద్రులై
ఉద్యోగములు లేక దిక్కుమొగములతో తిరుగువారికి
ప్రాణాధారముగ నుండును. ఇటీవల నిరుద్యోగసమస్యను
గూర్చి విచారణసల్పి పట్టభద్రులగువారు వ్యవసాయము
చేయవలె ననిరి. కొంతవరకు పరిశోధనలనుగూడ సల్పి
రి. ఆ పరిశోధనములు బలపడినవి. కాని పట్టభద్రు
లైన తరువాత క్రొత్తగా వ్యవసాయ మన్న నేమియో
తెలియనివారిని 'హరిః-ఓం' అని వ్యవసాయము చేసుకొను
మనుటకంటె పైన ఉదాహరించినట్లు ఉన్నతకళాశాల
విద్యలోనే ఒకవిషయముగ నేర్పుటకు పూనుకొనవలెను.

అది యట్లుండ, వ్యసాయవిద్యను కోయం
బత్తూరు కళాశాలలో దేశభాషయందు నేర్పుటకు ఏల
ప్రయత్నించలేదో తెలియకున్నది. పంజాబులో జరుగు
నపుడు ఇచట నేల సాగదో తెలియకున్నది. ఇంత
వర కీవిషయమై ఎవరును శ్రద్ధవహించినట్లు కన్పించదు.
ఇప్పుడైనను నాయకులు కృషిసల్పెదరు గాక. మన
మంత్రివర్గముగూడ అనధికారసభ్యులతో గూడిన విచా
రణసంఘమును నియమించి వారిసలహాను బడసి ముం
దడుగువేసెదరు గాక. శాసనసభలో సభ్యు లీపర్యాయము
దీనినిగూర్చి చర్చింతెదరు గాక!

[జ. సాం.]

భారతదేశమున కృషి పరాఙ్ముఖత

'మనోరమా' కార్తిక సంచికయందు
"భారతదేశమున ఘోరమగుకృషినిరాదరము"
అను శీర్షిక క్రింద శ్రీయుత పండిత గంగాప్ర
సాద అగ్నిహోత్రిగా రిట్లు వ్రాసియున్నారు:

పాశ్చాత్యలోకమున ఆవిరి విద్యుచ్ఛక్తి బలములు
కని పెట్టినపుడు అచ్చటిజనులు, "మనమిక వ్యవసాయము
చేయనక్కఱలేదు: విదేశములనుండి ముడిసరకులు తెచ్చి,
మనయంత్రములవల్ల వివిధవస్తువులు తయారుచేసి, అవి
యమ్మి డబ్బుగడింతుము; భోజ్యపదార్థములు కావలసిన
పరదేశములనుండియే కొనుకొని హాయిగ సుఖింపవ
చ్చును." అని తలంచిరి. కాని ఆక్షుద్రయంత్రములు

ఇంటను, బయటను క్రమముగ ప్రచలితము లైనకొలది, వారి కండ్లు విడినవి. అదనుతప్పక తమకు వలసినభోజ్య పదార్థములను కృషివలన నుత్పత్తి చేసికొనకున్నచో కడుపుమాడి చావవలసివచ్చునని యిప్పుడు గ్రేటుబిటను ప్రజలు పూర్తిగా గుర్తించినారు. స్వానుభవమువల్ల తమ భవిష్యమునకు తగిన యేర్పాటులు చేసికొనుట యెఱిగినవారికే యీలోకమున సుఖముగను, స్వతంత్రముగను రోజులు గడచుట. తనయన్న వస్త్రములు తానేయుత్పత్తి చేసికొనగల్గుదేశమే ప్రపంచమున సుఖముగ బ్రదుకగల దను రహస్యము పాశ్చాత్యజనులకు పరిస్థితి యెఱుకపఱచినది మొదలు, వారందఱును తమతమ బుద్ధికోశములను, ధనకోశములనుగూడ వ్యవసాయ ఫలాభివృద్ధికై మిక్కుటముగ వినియోగించు చున్నారు. ఈ తెలివిగల కార్యమునకు మంచి ఫలము కలిగి క్రమక్రమముగ పెంపొందుచున్నది. ఈక్రింది అంకెలవలన వారి కృషియందలి యభివృద్ధి సూచితమగుచున్నది.

ఈక్రింది పట్టికయందు యూరపులోని ఆయా దేశముల ప్రజలు ఎకరమునకు ౩౭ సేరులు గోదుమలు చల్లగా పండినపంట చూపబడినది:—

దేశము	మణుగులు
గ్రేటుబ్రిటను	౩౭
బెల్జియము	౩౦ ౩/౫
డెన్మార్కు	౭౮ ౪/౫
జర్మనీ	౨౬ ౩/౫
ఫ్రాన్సు	౧౬

భారతదేశములో గోదుమలు ఎకరమునకు పది పదునొకండు మణుగులకు మించిపండవు. మధ్యప్రాంతములలో గోదుమలు ఎకరమునకు ఐదాఱు మణుగులు మాత్రమే పండును. పాతిక ముప్పదియేండ్లక్రిందట భారతదేశమునె,గోవధ నేటియంతటి యుద్ధృతముగ లేనప్పుడు,ఇప్పటికంటె రెండింతలు పంటపండెడిది. ఏలయన, అప్పుడు సాగునకువలసిన యెరువు [illegible] డివి. ఇప్పుడా రెంటికిని రానురాను లేమియేర్పడుచున్నది. ఏమయినను భారతహితకాంక్షుల దృష్టిమాత్రము తమ భోజ్యపదార్థముల యుత్పత్తివంకకు పోవుట లేదు.

ప్రపంచమున అన్ని దేశములకంటెను జపానుదే[…] నందు సాగుబడికి నేల తక్కువ: తల ఒకటికి పాతికవ[…] ఎకరమునకు కొంచెము మించి కట్టుబడి యగునే[…] భారతదేశమున సాగుబడి నేల తల ఒకటికి ఒకయెక[…] పైగా కట్టుబడియగును. ఐనను ఈకోట్లకొలది భారతీ[…] లు కడుపునిండ తిండియన నేమో యెఱుగకున్నారు.

ఈపైని పంటల వివరములు తెలిపిన పాశ్చా[…] దేశములయందలి ప్రజలు తమతమ దేశములపంట ఉ[…] వృద్ధిచేసికొన్నారు గాని యది జనులందఱికిని సరిపడ[…] లేదు. కావున నచ్చటి ప్రజలు తమకు చాలినంత ప[…] పండించుకొనుట యెట్లని అహోరాత్రము లాలోచి[…] చున్నారు. ఈస్థితియందు వారిమనోరథము నెఱవేఱున[…] ను. ఏమనిన, ఈవిషయమున తగినంతగ వారులక్ష్యము[…] చున్నారు. భారతదేశమందలి ధనవంతులైన ప్రభువు[…] జమీందారులు, రైతులు,సాహుకారులును, "మనదే[…] పంటలు దినదినము క్షీణించుచున్న వేళ ముందుగతి యే[…] ను?" అని సుంతయైన గమనింపరు. ఎల్లరును సదా దరి[…] నాక్రందించుచుందురు. ఇంగ్లీషువిద్యచే నజీర్ణముప[…] కొలదిమంది భారతీయులును, నాయకులయ్యెడి కార్య[…] విలస్సులైన భారతీయ ప్రముఖులును రయితుల కృషి[…] సంస్కారసమస్య రాగా, "పాపము, వారివద్ద డబ్బు లే[…] ఏమి చేసెదము మఱి? స్వరాజ్యము వచ్చినప్పుడు ర[…] తులకు డబ్బిచ్చి, వ్యవసాయము వృద్ధిలోనికి తీసు[…] త్తుము." అని చల్లగా దాటవెట్టుదురు. ఇట్టివారు నా[…] కత్వము నడపుచున్న యీ దౌర్భాగ్యభారతదేశము[…] ఔన్నత్యము లభించుట యెంతవఱకు సంభవమో ఊ[…] హింప ఆనాయకులకు తప్ప నితరులకు సాధ్యపడదు.

ఇప్పుడు భారతదేశమున కృషికి అపార[…] నిరాదరము కలుగుచున్నదని యీచిన్న వివరణము[…] స్పష్టపడినది. ఈనిరాదరమునకు ఫలమెన్నడును మం[…] కాదు. భారతదేశముహితము గోరువారు మొదట […] తదేశపు వ్యవసాయము నాదరించుట [illegible] తమవ్యవసాయమున కభ్యుదయము గూర్చుకొన్న నా[…] వారు భారతదేశమును పునరుద్ధరింప గల్గుదురు!

జగత్ ప్రసిద్ధ జాతకులు

(1) శ్రీరాముడు

ఈమహాపురుషుని కాలమునుగురించి నానాత్రకులు, జ్యోతిశ్శాస్త్రజ్ఞులు భిన్నాభి ప్రాయులైయున్నారు. ఈతనినామము స్పష్టముగను, ప్రత్యర్థియగురావణునినామము సూచనగాను, ఋగ్వేదముయొక్క దశమమండలములోని తొంబదిమూడవసూక్తము చెప్పుచున్నది. కాన ఋక్కాలమునకు పూర్వికుడై రాముడుండెనని స్పష్టమగుచున్నది. రామాయణమున రామునిజననకాల ఘట్టమున నీక్రిందిశ్లోకములు కలవు.

శ్లో. తతశ్చ ద్వాదశే మాసే చైత్రే నావమికే తిథౌ,
నక్షత్రేఽదితిదైవత్యే స్వోచ్చసంస్థేషు పంచసు;
గ్రహేషు కర్కటే లగ్నే వాక్పతా విందునాసహ,
ప్రోద్యమానే జగన్నాథం సర్వలోకనమస్కృతమ్
కౌసల్యాఽజనయద్రామం సర్వలక్షణసంయుతమ్.

తా. (పుత్రకామేష్టికి విస్మృట) పండ్రెండవమాసమునకు చైత్రశుద్ధనవమియందు, పునర్వసూనక్షత్రకర్కాటకలగ్నమునందు, ఐదుగ్రహములు స్వోచ్చమున నుండగాను, చంద్రగురులు కర్కాటకమున నుండగాను కౌసల్య సర్వలక్షణసంపన్నుడగు జగన్నాథుని కనెను.

పైశ్లోకములకు వ్యాఖ్యాతలు చేసిన యర్థము ననుసరించి రాశిచక్ర మిట్లుండును.

	ర	శు
ల గు చ	రాశి	కు
	శ	

బుధ, రాహు, కేతుల ప్రశంస యిందు కానరాదు. చైత్రశుద్ధనవమినా డెప్పుడును రవి మేషమున నుండినయెడల నాడు పునర్వసు రాదు. నవమినాడు పునర్వసు వచ్చినయెడల మేషమున సూర్యుడుండడు. కాన పైజాతక మసంబద్ధముగా నున్నది. దీనిగురించి "మానవసేవ" పత్రికలో నొకప్పుడు నాచే చర్చింపబడెను. ది 28-4-1909 సం. రము వెలువడిన యాంగ్లపత్రికలో "వాల్టర్ ఓల్డు" దొరగారు రామాయణములోని జాతకమునందుండిన గ్రహస్థితి క్రీ. పూ. 10-2-1761 సంవత్సరమునకు సరిపోయియున్నదిగాన శ్రీరాముడప్పుడు పుట్టియుండును" అని వ్రాసిరనికలదు. "వాల్టర్ ఓల్డు" దొరగారు వ్రాసినగ్రంథ మేదియైనా తెలియదుగాని ఓల్డుదొరగారికి గూడ మేష సూర్య పునర్వసూనక్షత్రములు చైత్రశుద్ధనవమి నెప్పుడును కూడవని తెలియునని ఘంటాపథముగా చెప్పవచ్చును. గ్రహపంచక మచ్చస్థానమునందుండగ ది నదుర్ముఖి సంవత్సర మేష మాసమునకు గూడినవి. అపుడు జన్మించిన బాలుడొకడు గోదావరిజిల్లా పెద్దాపురముతాలూకా "కిర్లంపూడి" లో నుండెను. నాలుగు గ్రహములు లుచ్చస్థానమున నుండగా జన్మించినపురుషుడిపుడు గోదావరీమండలముననే రామచంద్రపురముతాలూకా "నరసాపుర పేట" గ్రామమున గలడు. కిర్లంపూడిజాతకునిగురించి నాకేమియు తెలియదుకాని రెండవజాతకుని చరిత్రమాత్రము జ్యోతిశ్శాస్త్రమునకు విరుద్ధముగానే నేటివరకున్నదని స్పష్టముగా చెప్పగలను. దీని నటులుంచి శ్రీరామునిజాతకమునుగురించి విమర్శింతము. రామాయణస్థగ్రహస్థితి ప్రకృతివిరుద్ధముగా నుండెనుగాని, యొకనిబంధన జ్యోతిర్గ్రంథమున నీశ్లోకములు కలవు.

స్పష్టాద్యహర్గణము. ౩౧౭౮౦౭౬౩౧౭౪౩3

శ్లో. స్వభానవ్దే చైత్రమాసి నవమ్యాం శుక్లపక్షకే,
పునర్వసుగతే చంద్రే లగ్నే కర్కటకాహ్వయే;
స్వక్షేత్రగౌశుక్రచంద్రౌ తుంగేమందేజ్యభూసుతాః,
ఏతే నిరయనాఖేటాః మేషగస్సాయనో రవిః;
బుధో కుంభే గ్రహస్థిత్యా రామాయణచరిత్రతః,
జ్ఞాత్వా జ్యోతిర్విదః కుర్యుః లక్ష్యలక్షణసంగతిమ్.

తా. స్వభానుసంవత్సరచైత్రశుద్ధ నవమిని, పునర్వసూనక్షత్ర కర్కాటకలగ్నమునందు, శుక్రచంద్రులు స్వక్షేత్రములగు వృషభకర్కాటకములందును, శనిగురుకుజులు స్వోచ్చస్థానములగు తులాకర్కాటక మకరములందును నిరయనులై యుండగాను, సూర్యుడు మేషమున

కయినించి, (మీనమున)కూ(శ్రీ) మంగడేగను, బుధుడుకుంభమున నుండగను శ్రీరామచంద్రుడు దుద్భవించెను. ఈతని చరితమును జ్యోతిశ్శాస్త్రజ్ఞులు రామాయణమువలనే దెలిసికొందురుగాక!

పైశ్లోకముల ననుసరించి రాశిచక్ర మిట్లుండును.

శు		ర బు
ల చ గు	రాశి	శ
	కే	

రాహుకేతువుల ప్రశంస యిందుఁ గానరాదు. రామాయణమున "ప్రోచ్చసంస్థేషుపంచసు" అనుదానికి పైదుగ్రహము లుచ్చయందుఁగాక స్వస్థానోచ్చస్థానము లలో పైదుగ్రహము లుండెననుభావము స్ఫురించుచున్నది. శుక్రచంద్రులు స్వస్థానమునను గురుశనికుజు లుచ్చస్థానమునను గలరుకదా! రవి మేషమున లేక మేషాయనగతుడయ్యెనని స్పష్టపరచుటచే మీనమున నే యుండెనుగానే నాడు పునర్వసూనక్షత్రము వచ్చుటకవ్యంతర ముండదు. ఇట్టి గ్రహసంపుటి క్రీ. పూర్వమే కాక పెక్కుసారు లిటీవలకూడ కలిగియుండునుగాని, శ్రీరాము నివంటివాడు మాత్రము కలుగ లేదుగదా!

(2) శ్రీకృష్ణుడు

ఈ మహానుభావుడు ద్వాపరయుగాంతమున జన్మించెనని కొందఱును, కలియుగమునసే జన్మించెనని మఱికొందఱును చెప్పుచున్నారు. భాగవతాదులలో నంత స్పష్టముగా నీతనిజాతకము చెప్పఁబడలేదు. కాని యొక నిబంధనగ్రంథమున నిట్లు గలదు.

శ్లో. విధుదధిసిరహోమమథీ

రాశ్శి సృష్టాద్యబ్దసంఖ్యా భ్యాత్,

విజయాబ్దశ్రావణస్య

ష్టాష్టమ్యా మర్ధరాత్రరోహిణ్యామ్,

వృషలగ్నే గమరాహో

ర్భౌమబుధౌ చ తృతీయే ప్తౌ,

రవిమందౌ చ చతుర్థే

శుక్రః ప్సూతశ్చేఽష్టమే కేతుః,

ద్వాదశభావే జీవ

శ్చైవం శ్రీకృష్ణజన్మసమయేఽభూత్.

పైశ్లోకతాత్పర్యముచే జాతక మిట్లుండును:

ల చ రా	గు	
కు బు		
ర శ శు		కే

తా. సృష్ట్యాద్యబ్దసంఖ్య, ౧౯౫౮౯౩, ౮. యసంవత్సర శ్రావణ బహుళాష్టమినాడు అర్ధరాత్రి రోహిణియందు వృషభలగ్నమునందు చంద్రుడును, ద్వితీయమున రాహువును, తృతీయమునఁ గుజబుధులు, చతుర్థమున రవిశనులును, పంచమమున శుక్రుడును, ద్వాదశమున గురుడును, అష్టమమునఁ గేతువు కృష్ణజన్మసమయమున నుండిరి.

ఈజాతకమున కుచ్చగ్రహ మెుక చంద్రుడుమాత్రమె. కుజశుక్రులు స్వయందు గలరు. మఱియొక పాఠము "అష్టమే రాహుః" అని కలదు గాని "రాహువు" నొకరిచెప్పినమిమ్మటను తిరిగి చెప్ప నవసర ముండదుగా "అష్టమే కేతుః" అనుపాఠము స్ఫురించుచున్నది. వాక్ స్థానమున రాహువుండినయెడల మూగవాడో, నత్తివాడో, విరోధములఁ గలిగించువాడో యగునని "బృహజ్జాతకా"ములలోఁ గలదు. కృష్ణుడు మూగయు, నత్తియుఁ గాకయుండలేదు కాని, కురుపాండవులకు మహావైరము కలిగించెనని భారతముచేఁ దెలుపఁబడియున్నది.

(3) ధర్మరాజు

"యుధిష్ఠిరుఁ" డనఁబడు నీప్రఖ్యాతపురుషుని జాతక మిట్లు వర్ణింపఁబడియున్నది.

శ్లో. శ్రీకృష్ణజన్మనః ప్రాగబ్దిత్వితయే వికృత్యబ్దే,
జ్యేష్ఠ సితపూర్ణిమాయాం మధ్యాహ్నే సింహలగ్నే చ;
జ్యేష్ఠాగతేశశాంకేకుంతాంత్యంధర్మాంశతో నృపోజాతః,
ఇందోర్వారే వృషభే రవికుజబుధభార్గవాఘటే జీవః,
మందః కుళీరగస్సన్ తత్ఫలమఖిలం భారతేన విజ్ఞాతమ్.

తా. శ్రీకృష్ణుఁడు పుట్టుటకు రెండేండ్లకుఁబూర్వమునకైన వికృతిసంవత్సరజ్యేష్ఠశుద్ధపూర్ణిమా సోమవారమున మధ్యాహ్నము సింహలగ్నమునందు వృషభమున రవి, కుజ, బుధ, శుక్రులును, కుంభమున గురుఁడును, కర్కాటకమున శనియు నుండఁగా ధర్మాంశమున యుధిష్ఠిరుఁడు జన్మించెను.

రాశిచక్ర మిట్లుండును

ర కు బు శు		కే గు
శ		
ల రా		చ

రాహుకేతువుల ప్రశంస పై శ్లోకములలో గానరాదు కాని కృష్ణునిజాతకమున మిథునరాశిని రాహువు చెప్పఁబడుటచే నంతకుఁబూర్వము 3 సంవత్సరముల 9 మాసములనాఁడు సింహములో రాహువుండునని యుఁ, కుంభమునఁ గేతువుండుననియుఁ దలఁచి యట్లు వ్రాసితిని. ద్వాదశమున శనియుండుటచేఁ బాపాత్ముఁడగునను కొని జ్యోతిశ్శాస్త్రగ్రంథములు చెప్పునుగదా; ధర్మజుఁడు పాపాత్ముఁడని భారతమున నీతఁడు నరకలోకముఁ జూచినటులయు, బ్రాహ్మణ, గురుద్రోహములఁ జేయుటచే నీతఁడు "అశ్వమేధముఁ" జేయవలసివచ్చెనని పూర్వమీమాంసాశాస్త్రజ్ఞులు వక్కాణించుటయు పై యోగమునకు సంబంధించియుండునా? మోక్షస్థానాధిపతియగు చంద్రుఁడు నీచత్వము నొందుటయూడ పైనిచెప్పఁబడిన యోగమునకు సంబంధించియే యున్నదిగదా?

(4) అర్జునుఁడు

విజయుఁడనఁబడు నీవీరునిజాతక వివరములు వర్ణింపఁబడెను.

శ్లో. శ్రీకృష్ణజన్మవర్షే కార్తిక్యాం కృష్ణ దశమ్యాంతు,
ఇందోర్వారే చోత్తరఫల్గున్యాం సర్వలక్షణోపేతః;
కోదండాఖ్యే లగ్నే శుక్రశిఖీ వాక్పతి స్సుతభే,
మందో వా దశమే లాభే సౌమ్యోవ్యయేభానుః;
ఏవంయథాగ్రహస్థితిర్యదశః శ్రీమాన్మహేంద్రాంశాత్,
పార్థో ఽర్జునఃపృథివ్యాం ఫలమఖిలం భారతేన గమ్యమ్.

తా. శ్రీకృష్ణుఁడు జన్మించిన (విజయ) సంవత్సరమున కార్తికబహుళదశమీసోమవారమునం దుత్తరాన క్షత్ర ధనుర్లగ్నమునందు శుక్రకుజులు లగ్నమునయుండగా గురుఁడు పంచమమునను, శని దశమమునను, లాభమున బుధుఁడు, ద్వాదశమున సూర్యుఁడు నుండఁగా నింద్రాంశవలన నర్జునుఁడు పార్థుఁడై జన్మించెను.

రాశిచక్ర మిట్లుండును

రా	గు	
చ శ	బు	కే ల శు కు ర

రాహుకేతువుల ప్రశంస యిందు లేదు. కాని శ్రీకృష్ణునిజాతకమునఁ జెప్పఁబడుటచేతను కృష్ణజన్మానంతరము మూడుమాసముల రెండుదినములకే పార్థుఁ డుద్భవించుటచేతను రాహుకేతువు లంతలో మారువారు కారు గాన శ్రీకృష్ణునిజాతకమున నుండినటులనే లిఖించితిని. సాధారణముగా, రాహుకేతు గ్రహప్రసక్తి పూర్వపుజాతకగ్రంథములలో నంతగాఁ గానరాదు. రాహుకేతువుల కుచ్చనీచలుగాని, స్వక్షేత్రాదికముగాని దృఢముగా నేజ్యోతిష్కుఁడును స్పష్టపరుప లేదు.

ఇంకను ప్రసిద్ధికెక్కిన పురుషులజాతకములను కాలాంతరమున వ్రాయఁగలను.

[పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి]

ఉత్తరముల పొత్తరములు

సుప్రసిద్ధుడగు అమెరికను వైమానికుడు, కర్నలు లిండ్‌బర్గుగారికి, వారు అమెరికాకు మరలి వచ్చుటకు పూర్వమును, తరువాతను అసంఖ్యముగ వచ్చినజాబులు మొదలగు తపాలును చూచుటలో సాయపడిన కమాండరు గ్రీనుగారు 'పాప్యులరు సైయన్సుమన్‌త్లీ'లో కొన్ని యద్భుతాంశములు వివరించినారు.

అనవమన్యునని పెండ్లియాడ నిచ్ఛగించు తరుణీమణుల స్వయంవర లేఖలును, గొప్పగొప్ప వ్యాపారోద్యోగముల స్వీకరింప విజ్ఞప్తులును, బ్రహ్మాండమునైన ఆవిష్కార(Inventions) యత్నములు సలుప సాహాయ్యములును అతని తపాలపెట్టె నలంకరించినవి. నమ్మశక్యముగాని సంఖ్య యీజాబులపట్ల ముఖ్యవిశేషము. లిండ్‌బర్గుగారు ప్యారిసునగరమున నడుగుపెట్టినదిమొదలు తిరిగి సెంటులూయీ చేరుకొనువఱకు వారిపేర వచ్చిన జాబులు సుమారు ముప్పదిరెండు లక్షలు. ఇవిగాక, కానుకలయొక్కయు, వస్తువాలయొక్కయు, వర్తక పుసరకులయొక్కయు బంగీలు పదునాల్గువేలును, లక్షలంతివార్తలును వచ్చినవి. ఇన్నియు నతడేమి చేయగలయును? ప్రతిజాబును చదువుకొని స్వయముగా జవాబు వ్రాయవలెనని యాతడు మొదట సంకల్పించెను; కాని అమెరికా వెళ్లినతర్వాత ఆనెలపు మానుకొనెను. సాంకేతిక లిపిజ్ఞుల (Stenographers) సాయమున దినమునకు రెండువందల జాబులు కొట్టింపవచ్చునని ఒక బుద్ధిమంతు డతనితో చెప్పెను. ఆ లెక్కను ఆ యుత్తరప్రత్యుత్తరలకు జవాబులిడి పూర్తిచేయుటకు దాదాపు డెబ్బదిరెండేండ్లు పట్టును.

మగవారి జాబులకంటె వాడువారిజాబు లెక్కువ యుండెను. అందువచ్చిన పద్యము లన్నియు కూర్చినచో తొంబది భారతము లగును—అనగా, పరిమాణము న,నాలమంది ఈ త్తరములు వ్రాసిన సొగసుకత్తెలు తమ్మతడు వలచుననియే ఆసించిరి. అతని కాగోడనయుంటయు నెందులకు? "అతడు పలుకాడడు: ఈ ఉత్తరముల సంగతి విన్నప్పుడెల్ల నతని విఖ్యాతమైన మందహాసము మోమున తోలుకాడును; పిదప నతడు ప్రసంగము మార్చుచుండును." అని కమాండరు గ్రీనుగారు వ్రాసినారు.

సినిమా కంపెనీ లాతని కిచ్చెద
గూర్చి పత్రికలే ప్రకటించినవి. అవని
చేసిన ఆఱువది లక్షల డాలరు లగును.
మున్నది: అతని లోక ఫిల్ములో పాల్గొ
ఫిల్ములో నతనికి యథార్థముగ వివాహ
ఇఱువదివేలపౌను లీయజూపినారు.
వరించిన కన్యక నతను మొదటిచూపు
ఆమెకు పతి యగుటపుటను అతని
భావములు పొందుపడునని. కాని, అత
ప్రతిన్నను చాక చేసికొన నొల్లడాయెను

['ది రివ్యూ ఆఫ్ రివ్యూ

వేసవి—గడియారము

విజ్ఞానమున కొంచెమైన ప్రవే
వికాలమందు 'పెండ్యులము' గాని
హీర్వలు' గాని కొంచెము పెరుగుట
మందముగా తిరుగునని చెప్పుదురు.
నటింగుగారు ఇది వైజ్ఞానికుల పొరపా
నా రీవిషయమై పరిశీలనము చేసి,
ప్పుడు మందగించుట తాపక్రమము
హాలమున కాదనియు, భిన్నసమ
హెచ్చుతగ్గుగా నుండుటవల్లననియు
కాలమునసైతము శీతప్రదేశములల
ములు మందగించుట లేదు. వేసవి
క్కువ యుండును; కనుక ఆరో
'బ్యాలెన్సింగ్ హీర్వలు'మీద నొక
ర్పడును. ఆసార అణువర్తన య
ట కష్టము: అంతసూక్ష్మముగ
బరువుమాత్రము చక్రమునడక
చాలియుండును.

సముద్రతీరమున తక్కు
లేమ యెక్కువ యుండును గా
మిక్కిలి నెమ్మదిగా తిరుగును.
చాలమట్టుకు కరిగిపోవుటచే గ

...గును. వటింగుగారు వైజ్ఞానికులను పొరబడవలదని ...రించుచున్నారు.

['మాధురీ' కార్తికసంచికనుంచి.]

ఆడుదానికి మగతనము

"కట్టు, జుట్టు మగవారివలె దాల్చుటవల్లను, ...వలె బలము వినియోగించు కార్యములు సలుపు ... అట్టియాట లాడుటవల్లను స్త్రీలకు పురుషుల ...లు సంక్రమించి, ఆధునిక నాగరకతకు చెంపపె ...అని మానవవిజ్ఞానమున నారితేరి పేరుగన్న ... హ్యూగో సేల్ హీముగారు చెప్పిరి. అంత ...మానవవిజ్ఞాన మహాసభయం దుపన్యసించుచు ...డిరి:—

...తిదినచర్య నడపిన యొక స్త్రీ నలుబదినాడు ...ప్రాయమున నెల్లవిధముల పురుషునివలె ...నెలుగుది. తనకు గడ్డముపై రోమ ...పెరుగజొచ్చినవి. గొంతుక మగగొంతుక ...ము మగమెంగ పైనది. పిల్ల లామెను ...' అనువారు. రెండుశతాబ్దులకు పూర్వ ...యుండినచో ప్రజ లామెను తప్పక ...నే తగులబెట్టి యుందురు. ఇట్టి ...కరించిన యేస్త్రీకయినను ఈలక్ష ...పక మానవు." అని. ప్రొఫెసరు ...యొక్క కథనమును అనేకోదాహరణ ...చున్నవి. ఈవిధముగా ఒక యాడుది ...సమాచార మింకొకటి అమెరిక ...వచ్చినది. ఈ స్త్రీకి కేవలము ...బదే కాక అంగముకూడ పరి...

...సంగేండ్లకు పూర్వము కాశీలోని ... హాస్పిటలునందలి ప్రధాన 'లేడీస ...చెము కొంచెము మీసములు నుండె ...ద మొగము మగపొందికతోనే యుండెడిది. కాశీలో నిప్పుడుగూడ నొక స్త్రీ ...యున్నది, ప్రొఫెసరుగారిమాటలకు లక్ష్యము కాదగినది. ఈమె యాచార వ్యవహారములన్నియు పురుషసాధారణ...ములే. తనకు తలపాగయు, మగవారి కాలిజోడును గూడ నామె ధరించితిరుగును. ఇది యాడుదిరా యనిన నెవ్వడును నమ్మడు: అంత పురుషలక్షణభూయిష్ఠముగ నుండు నామె యాకృతి. ఆమె తన పేరుకూడ 'సీతారామ్' అని పెట్టుకొన్నది; పోలెరుగనివారు, ఆమె నెఱిగియున్నవారే, ఆమె పురుషు డని భావించుచుందురు.

['మాధురీ' కార్తికసంచికను...]

శ్రీ రాజా రామపాండేయునుగా...

(రామనాధపుర రాజాగారి సోదరులు)



చెన్నపురజాతీయమహాసభా స్వచ్ఛందదళ నాయకుడుగా నెన్నుకొనబడినవారు.

525

భారతి - చతుర్థసంపుటము, భా. ౨.

వ్యాసకర్తల అకారాది సూచి

	సంచిక	పుట
...ము, గాడేపల్లి—హృదయపటము	౭	౯
...వరాజశర్మ, కె.—కాఁపుపద్ధతి	౯	౧౩౭
" కర్మ	౭	౧౩
...ప్పారావు, గర్బాం—సురంగశాఖోద్యము	౮	౧౩౪
...ప్పారావు, పాటిబండ—వియోగయాత్ర	౯	౩౫-౩౬
...నారాయణశాస్త్రి, పంచాగ్నుల—జైనులనీతికథలు, ౬	౯	౪౯-౫౨
" " ౮	౭	౫౩-౫౯
...—కుసుమములు (బధిరగీతి)	౯	౯
భిక్షు	౭	౧౪౬
...త్తు, కుంమారి—విఘ్నేశ్వరుడుకూడా ఒక దేవుడేనా?... ...	౭	౬౯-౮౨
...ఆలీషా—ఉమర్ ఖయామ్	౭	౧౧౨
...మామహేశ్వరావధాని, భమిడి—కవికుమారుడు	౯	౧౧౩
...కమ్మ, కందనపల్లి విద్వాన్, కవితిలక—సంగీతం	౧౧	౧౩౫
...ల—పిట్టకథలు	౮	౪౦ తరువాయి
...ుళం, మండ—ప్రణయగీతము	౯	౬౬
...రావు, భమిడిపాటి—బాగుబాగు	౮	౬౫-౬౮
" " "	౯	౮౮-౯౬
" " కచటతపలు	౭	౫౭-౬౮
" " "	౧౦	౮౯-౯౫
...నాచార్యులు శ్రీవ్యాసారచు, కో. వేం.—ముద్రారాక్షసము ...	౯	౨౮-౩౫
" " ప్రౌఢవ్యాకరణము-కొన్ని సూత్రములు	౧౨	౧౧-౧౪
...మూర్తి, నూరిగుచ్చి—వన్నెయయతులలోని యసంపర్కములు ...	౭	౭-౧౩
...రావు, వాళ్లము—కేసరిమాంక	౯	౭౪-౭౫
" చిన్నిపువ్వు	౭	౪౨
" పోలమాం చక్రవర్తి	౧౧	౫౮
...చార్యులు, దూపాటి—ఆంధ్రనగరము	౭	౪౨
...య్య, కా.—వాతావరణము	౮	౧౧౦-౧౧౩
...శాస్త్రి, వారణాశి వైయాకరణశిరోమణి—కోకిల ...	౧౨	౫౬
...వు, హ.—నాచికేతిశబ్దవ్యుత్పత్తి	౯	౫-౯
...య్య, ప్రసాదరావు—నవకవి	౮	౫౩-౫౪

[illegible]	౯	[illegible]౧౦౩
[illegible]శాస్త్రి, [illegible]—[illegible] ...	౮	౧౦౫–౧౦౯
" " " ...	౯	౧౩౩
[illegible]—[illegible]		
[illegible]శాస్త్రి, [illegible]—[illegible]	౧౦	[illegible]
[illegible], [illegible]—[illegible]	౧౨	౧౨౫–౧౨౭
[illegible]—[illegible] జీవితము	౭	[illegible]
" " [illegible]	౮	[illegible]
[illegible]శాస్త్రి, [illegible]—వివాహము	౧౨	[illegible]
[illegible] శ్రీ[illegible] ఆచార్యులు, [illegible]—శ్రీ[illegible]ఆచార్యులగారు		[illegible]
[illegible]—[illegible]	౯	౩౧
[illegible]ఆచార్యులయ్యవారు, శ్రీరంగం [illegible]—[illegible]	౧౧	౩౧–౩౪
[illegible], [illegible]—[illegible]	౭	౧౦౫–౧౦౮
[illegible]య్య, పి. వి.—[illegible]	౭	[illegible]
[illegible]	[illegible]	[illegible]

525

భారతి - చతుర్థ సంపుటము, భా. ౨.

వ్యాసకర్తల అకారాది సూచి

	సంచిక	పుట
...ము, గాడేపల్లి—హృదయపటము	౯	౭
...సరాజశర్మ, కె.—కాంగ్రెసుపద్ధతి	౭	౧౩౯
,, కర్మ	౯	౧౩
...ప్పారావు, గర్భాం—సురంగశాఖ్యము	౮	౧౩౪
...ప్పారావు, పాతిబండ—వియోగయాత్ర	౭	౩౫-౩౬
...నారాయణశాస్త్రి, పంచాగ్నుల—జైనులనీతికథలు, ౬	౭	౪౭-౫౨
,, ,, ౮	౯	౫౩-౫౭
...—కుసుమములు (బధిరగీతి)	౭	౭
భిక్షు	౯	౧౪౬
...త్తు, కుంమారి—విఘ్నేశ్వరుడుకూడా ఒక దేవుడేనా?... ...	౯	౬౭-౮౨
...ర్ ఆలీషా—ఉమర్ ఖయాం	౯	౧౧౨
...మామహేశ్వరావధాని, భమిడి—కవికుమారుడు	౭	౧౧౩
...కమ్మ, కంచవప్లి విద్వాన్, కవితిలక—సంగీతం	౧౧	౧౩౫
ల—పిట్టకథలు	౮	౪౦ తరువాయి
...శేం, మండ—ప్రణయగీతము	౭	౬౬
...రావు, భమిడిపాటి—బాగుబాగు	౮	౬౫-౬౮
,, ,, ,, ...	౭	౮౮-౭౬
,, ,, కనటకేపలు	౯	౫౯-౬౮
,, ,, ,, ...	౧౦	౮౭-౭౫
...చార్యులు వ్యాకరణం, శో. వేం.—ముద్రారాక్షసము ...	౭	౨౮-౩౫
,, ,, ప్రౌఢవ్యాకరణము—కొన్ని సూత్రములు	౧౨	౧౧-౧౪
...మూర్తి, సూరిగుచ్చి—పన్నయయతులలోని యసంవత్సరములు ...	౯	౯-౧౩
...రావు, నాళము—కేసరి ఝాంకె	౭	౯౪-౯౫
,, చిన్నిపువ్వు	౯	౪౨
,, సోలమన్ చక్రవర్తి	౧౧	౫౮
...చార్యులు, దూపాటి—ఆంధ్రనగరము	౯	౪౨
...స్య, కా.—వాతావరణము	౮	౧౧౦-౧౧౩
...శాస్త్రి, వారణాశి వైయాకరణశిరోమణి—కోకిల ...	౧౨	౫౬
...వు, హ.—నాచికేతికేబ్దవ్యుత్పత్తి	౭	౫౭
...స్య, ప్రసాదరావు—నవకవి	౮	౫౩-౫౪

	సంచిక	
జగ్గయ్యచౌదరి, కొత్త–పన్నా	౧౧	
,, ,, ...	౧౨	
జనార్దనరావు, కొంపెల్ల–వెలుగు	౯	౩
జయదేవారెడ్డి–లవంగలత	౧౦	
జాషువ, జి.–తుఖారాంసాధు	౧౦	
,, గిజిగాడు	౧౨	
జోగిరాజు, గోటేటి–కొన్ని పరికరములు	౧౨	౧౨
తమ్మిరాజు, ఏనుగు–శివపూజ	౧౦	
త్ర్యంబకరావు, శ్రీపతి–శ్రావణము	౯	
దక్షిణామూర్తిశాస్త్రి, భాగవతుల–మనోనాశనము	౧౧	౧౦౯
,, ,, ,, ...	౧౨	౯౯
దానయ్యచౌదరి, వెలగపూడి–రాఘవునితో–వాలి	౪	౨
,, అధిక్షేపము ౨	౧౨	౨
దుర్గాపదాశివేశ్వర ప్రసాద్ బహదూర్, వాసిరెడ్డి-రాజా–కుశద్వీపము ...	౧౧	౧౨
ధర్మారావు, తాపి–నేపాళ–నోలగశబ్దములు	౯	
నరసింగరావు, గాదె–ఆంధ్రు లెవరు?	౯	౧౧౩
,, ,, ...	౧౧	౮
నరసింహం, స. వి.–చిన్నచిన్న విద్యుదుత్పన్న తేజఃపరికరములు ...	౧౩	౯
నరసింహము, కొండముది–ఆంధ్రభారతారణ్యపర్వ శేషము ...	౪	౧
నరసింహశాస్త్రి, మొక్కపాటి–భిక్షువు	౧౨	౪
నరసింహాచార్యులు, ఆకవిల్లి–కలియుగము	౪	౩
నాగభూషణం, పండితారాధ్యుల–దారిద్ర్యము	౧౧	౪
నాగభూషణం, పెంపటి–కుక్కకాటుకు చెప్పుదెబ్బ	౧౧	౫
నాగభూషణరావు, కొవిరపోలు–ఆహ్వానము	౧౦	
నారాయణమూర్తి, కొప్పర్తి–మన్యప్రజలయాపన	౪	
నారాయణమూర్తి, గుళ్లపల్లి–రోహిణీసుధాకరము	౧౨	౬
నారాయణరావు, చిలుకూరి–సూర్యరాయాంధ్రనిఘంటువు... ...	౧౦	
నారాయణశాస్త్రి, దర్ల–సాహిత్యము–శాస్త్రము	౧౨	౧
నారాయణస్వామి, తి. వ.–ఉత్తరరామప్రగల్భములు	౮	౫
,, శిరస్త్రము	౧౧	౨
నారాయణాచార్యులు, కరి–వేసవి	౪	
నృసింహశర్మ, భాగవతుల–భరతుడు–ఆత్మోపదేశము	౧౧	౧౩౮
పట్టాభిరామయ్య, భమిడిపాటి–భావప్రదర్శన–భావసూచన ...	౧౩	౧౧౫
పల్లంరాజు, దుగ్గిరాల–చిరంజీవిరావు, పామగంటి–రాగాతిశయము ...	౧౧	
పార్వతీశ్వరశాస్త్రి, మండపాక–గులాబి	౧౦	
పిచ్చయ్యశాస్త్రి, దీపాల–నిశ్చింత	౧౧	
[illegible] ...	౧౨	

	సంచిక	పుట
వు, చెన్నాప్రగడ-బృహస్పతి నౌకప్రశ్న	౧౨	౧౨౦
రావు, దిట్టకవి-ఆంధ్రభాషాపాదుఃస్థితి	౮	౮౫-౮౬
రశాస్త్రి, వేటూరి-ప్రతిమానాటకము	౮	౨౯-౩౮
,, ,, ...	౭	౩౮-౪౫
,, ,, ...	౯	౪౩-౫౨
,, ,, ...	౧౦	౫౮-౬౫
,, ,, ...	౧౨	౨౯-౫౧
,, వినోదవిచర్యము	౧౧	౪౧-౪౫
ప్రసాదరావు, టి.—నాట్యసుందరి	౭	౧౩౬
నారయ్య, నంపూరి-ఆంధ్రవిశ్వవిద్యాలయము-ఆంధ్రసారస్వతాభివృద్ధి ...	౮	౯౯-౧౦౩
,, ,, ,, ...	౭	౧౦౫-౧౦౯
రాజు, అడివి-గీతము	౯	౧౨౨
య్యశాస్త్రి, కాశీభట్ల-కోకిలగీతములు	౧౦	౯౮
నమ్మ, ఆ.—అతిబాల్యవివాహములు	౧౨	౧౨౫-౧౨౭
రావు, మంత్రిప్రెగడ-రాజా—బంభరపరిదేవనము	౮	౨౭
,, ,, శుకము	౭	౮౬
ల్లయ్యశాస్త్రి, బంకుపల్లి-వివాహము	౧౨	౫౨-౫౬
స్వామి శ్రీకుమార ఆదివంశాచార్యులు, తిరుకోవలూరు-శ్రీమత్త్రయాచార్యులు	౧౧	౭౯-౯౨
కృష్ణమ్మ-సీతారక్ష	౯	౨౧
ఘునాథాచార్యులయ్యవార్లు, శ్రీరంగం కల్యాణ చక్రవర్తి-వేమనతారావళి	౧౧	౩౧-౩౪
ష్ణమ్మ, కార్లపూరి-పత్రజము	౮	౧౦౫-౧౦౭
మణయ్య, పి. వి.—జానకి	౮	౫౫-౬౩
రాఘవయ్యంగారు, యస్. వి.—సత్కవిస్మరణ	౧౨	౯౭
రాఘవరావు, పా. వి.—కజదొంగ	౧౧	౮౮-౭౩
రామకృష్ణకవి, మానవల్లి-పుష్పాంజలి-కొన్ని యాంధ్రగ్రంథములు ...	౮	౩-౯
,, ,, కవికంఠపాశము ...	౧౦	౩౪-౪౧
,, ,, సురేశ్వరాచార్యులెవ్వరు ...	౧౧	౩౫-౪౦
రామకృష్ణయ్య, కోరాడ-భారతాంధ్రీకరణము-ఎఱ్ఱాప్రెగ్గడ ...	౧౦	౨౦-౩౩
కృష్ణయ్య, పెరిచెర్ల-పాంచాలీమానసంరక్షణము	౧౧	౯౫-౯౬
కృష్ణశాస్త్రి, మాగంటి-కర్మజనితో-భీముడు	౧౨	౬౩-౬౪
రామకోటయ్య, ప్రతాప-దేవేంద్రుడు	౮	౯౮-౯౭
రామకోటేశ్వరరావు, కోలవెన్ను-భారతవర్ష చరిత్ర-జాతీయవాదులసిద్ధాంతములు	౯	౧౨౩-౧౨౯
రామచంద్రరావు, తేకుమళ్ల-పదునెనిమిది శతాబ్దములనాటి యాంధ్రులనాగరికత	౮	౧౧౪-౧౨౦
రామదాసు, గొ.—కళింగశిల్పము	౭	౧౧౯-౧౨౫
,, ,, ...	౯	౧౩౦-౧౩౮
రామమూర్తి, కొటాపులపల్లి-ఆదిమాంధ్రకన్య ...		

	సంచిక	
రామమూర్తి, యస్. వి.—దీపావళి	౧౧	
రామమూర్తి, వేలూరి—కర్ణాటకము	౧౦	౧౦౬–
రామలింగస్వామి, అనంతపంతుల—భావకవిత్వము	౧౨	
రామస్వామిచౌదరి, శరణు—బుద్ధభగవానుడు—శిష్యమండలి... ...	౧౧	౭౮–౧
రామిరెడ్డి, దువ్వూరి—నా దేశాటనండైరి	౯	౯౯–
లక్ష్మణరావు, కానూరి—విద్యుచ్ఛక్తిశాస్త్రము	౯	౭౬–౧
లక్ష్మణరావు, బుర్రా—అశోకుడు బౌద్ధుడా?	౭	౭౮–౧
లక్ష్మీనరసింహదాసు, ముత్తేవి—రామగోపాలరావు, నూరపునేని—ఆంధ్రుడా	౮	౯౬–
లక్ష్మీనరసింహము, సెట్టి—మే మేడుగురము	౮	౬౩–
లక్ష్మీనరసింహారావు, పానుగంటి—శివరామా!	౭	౩౮–
లక్ష్మీనారాయణ, ఉన్నవ—'సీతమ్మ పేరంటాలు'లోని పాటలు ...	౭	౩
లక్ష్మీనారాయణ, వారణాసి—కర్ణప్రత్యుక్తి	౭	౧౨౧–
లక్ష్మీబాయమ్మ, ప్రోలంరాజు, శ్రీమతి—శ్రీదేవి అన్నపూర్ణాస్మృతి ...	౧౧	౧౩౧
'వాసు'—మాయమ్మనలవ	౧౦	
వాసుదేవరావు—మాటీలు	౯	౫౮
వాసుదేవరావు, సోమంచి—దుర్యోధనుడు—గాంధారీనిర్వేదము ...	౮	౧౨౧
,, సుకవ్యభినందనము	౯	
వీరరాజుపంతులు, నడకుదుటి—సర్వలక్షణసారసంగ్రహము	౯	౭–
వెంకటరంగయ్య, వ.—సుబ్బశబ్దవిచారము	౮	౨౮–
వెంకటరత్నము, నరహరిసెట్టి—లక్ష్మీరామేశ్వరము	౧౧	౯౫–
వెంకటరత్నము, పెనుమర్తి—ఆతిథ్యము	౯	
,, శ్రావణాశ్రువులు	౧౧	
వెంకటరత్నశర్మ, చిన్నకోట—గోపికాగోపాలము	౮	
,, మురళి మ్రోయించు మోహనమూర్తి రెవరురా?...	౧౦	౧౯–
వెంకటరమణయ్య, పూడిపెద్ది—నేటితో దీరె భ్రమలు	౯	
,, ప్రకృతిపటము	౭	
,, శృంగారం	౧౧	౫౪–
,, వల్లకీపల్లవి	౧౨	
వెంకటరమణయ్య, మద్దిపట్ల—శబ్దభేదనము	౧౦	౫౫
,, రఘుకిశోరము	౧౧	
వెంకటరమణయ్య, యన్.—చాళుక్యులచరిత్రమును గురించి కొన్ని సంశయములు	౭	౧౦౩–౧
వెంకటరావు, నాదెళ్ల—చిలుకలకొవపై	౯	
వెంకటసుబ్బయ్యశాస్త్రి, ఓగేటి—శ్రీశారదామణీదేవి	౮	౧౨౮–౧
వెంకటసుబ్బారావు, కొ.—శివయోగానందరావు కా.—రావణునితో కుంభకర్ణుడు	౧౧	౯–
వెంకటేశ్వర్లు, పారి—పోరు—పోరు—పోరు	౧౦	౧౮